
తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




గురువారం నవంబర్ 06 2025 | సంపుటి :03 | సంచిక :126 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

# బీహార్‌లో ఎన్‌డిఎ కూటమిదే విజయం

## మరోమారు ప్రజలు పట్టం కట్టబోతున్నారు
## ప్రజల్లో మార్పు గమనించానన్న మోడీ

బిహార్‌లో గత ఇరవై ఏళ్లలో కనీవినీ ఎరగని విజయాన్ని ఎన్డీయే కూటమి ఈసారి సాధించబోతోందని, ఓటర్లు ఆ మేరకు ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారని ప్రధాని నరేంద్రమోదీ తెలిపారు. మరోమారు ఎన్‌డిఎదే బీహార్ అని అన్నారు. ప్రజల్లో కనిపిస్తున్న మార్పునకు ఇది సంకేతం అన్నారు. 'ఆటవిక రాజ్య' నేతలు చిత్తుచిత్తుగా ఓడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. బిహార్లో తాను ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నప్పుడు ప్రతిచోటా మునుపటి సభ కంటే భారీగా ప్రజలు వస్తున్నారని, ముఖ్యంగా మహిళలు పెద్దఎత్తున పాల్గొంటున్నారని చెప్పారు. బిహార్‌లో భాజపా-ఎన్డీయే మహిళా కార్యకర్తల్ని ఉద్దేశించి మంగళవారం ఆయన నమో యాప్ ద్వారా ప్రసంగించారు. 'మేరే బూత్.. సబ్‌సే మజ్‌బూత్' అనే సంకల్పంతో భాజపా మహిళా కార్యకర్తలు అమోఘమైన కృషి చేస్తున్నారని ప్రధాని ప్రశంసించారు. బిహార్ ఎన్నికలను నేనెంతో క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాను. అందువల్ల ఎన్డీయేదే గెలుపు అని ఖాయంగా చెప్పగలను. విజయంపై నాకెలాంటి సందేహం లేదు. పోలింగ్ మాత్రం ఇంకా పెరగాలని కోరుకుంటున్నాను. మహిళల సులభతర జీవనాన్ని మెరుగుపరడానికి, వారికి సాధికారత కల్పించడానికి ఎన్డీయే సర్కారు కట్టుబడి ఉంటుందని ఆయన చెప్పారు. ఎన్డీయే విజయం కోసం బిహార్ ప్రజలు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారని చెప్పిన ఓ మహిళతో మోదీ మాట్లాడుతూ- పేదలు, దళితులు, మహా దళితులు, బీసీలు, అత్యంత వెనుకబడిన వర్గాల్లోనూ ఇదే భావన ఉందని అన్నారు.




## కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మడం లేదు


ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కిషన్ రెడ్డి



మిగతాది 2లో

## దుబాయ్‌లో కొనసాగుతున్న నారాయణ పర్యటన

పెట్టుబడులు లక్ష్యంగా పలు సంస్థలతో భేటీ



మిగతాది 2లో



# కార్తిక పౌర్ణమి..

## శివనామస్మరణతో మారుమోగిన శైవక్షేత్రాలు

కార్తిక పౌర్ణమి సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లో శివనామస్మరణతో ఆలయాలు మారుమోగుతున్నాయి. తెల్లవారుజామునుంచే ఆలయాలకు భక్తులు పోటెత్తారు. పలువురు భద్రాచలం వద్ద పుణ్య స్నానాలు ఆచరించారు. ఆలయాల్లో కార్తిక దీపాలు వెలిగించారు. దీంతో ఎక్కడ చూసినా ఆధ్యాత్మిక శోభ నెలకొంది.





# బిజెపిలో త్వరలోనే బిఆర్ఎస్ విలీనం

**ఈ రెండు పార్టీలు ఒక్కటే అని రుజువయ్యింది**
**గత పార్లమెంట్ ఎన్నికల్లో వీరి బంధం బట్టబయలు**
**మైనార్టీలకు కాంగ్రెస్ అండగా ఉంటుందన్న సిఎం**
**రేవంత్‌తో భేటీ అయిన క్రైస్తవ సంఘాల నేతలు**

బీఆర్ఎస్ పార్టీని బీజేపీకి మాజీ సీఎం కేసీఆర్ తాకట్టు పెట్టారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులకు ఎనిమిది చోట్ల డిపాజిట్ కూడా రాకపోవడానికి కుమ్మక్కు రాజకీయాలే కారణమని విమర్శించారు. బిజెపిలో బిఆర్ఎస్ విలీనం ఎంతోదూరం లేదన్నారు. ఈ మేరకు ఈ రెండు పార్టీలు ఒక్కటే అంటూ బీఆర్ఎస్ బీజేపీ లపై రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధామంత్రి నరేంద్రమోదీకి మద్దతు ఇస్తున్న కేసీఆర్ తెలంగాణకి అత్యంత ప్రమాదకరమని ఆక్షేపించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కారు గుర్తుకు ఓటేస్తే కమలం గుర్తుకు వేసినట్లేనని ఆరోపించారు. జూబ్లీహిల్స్ క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, పాస్టర్స్ సీఎం రేవంత్‌రెడ్డిని బుధవారం కలిశారు. ఈ క్రమంలో సీఎంతో క్రైస్తవ సంఘాల ప్రతినిధులు సమావేశం అయ్యారు. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, పాస్టర్స్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం కోసం పనిచేస్తామని వారు హామీ ఇచ్చారు. అలాగే,

పేజి 2లో

## దమ్ముంటే అభివృద్ధిపై చర్చిద్దాం

**ఎవరి హయాంలో ఏం చేశామో వివరిద్దాం**
**సిఎం రేవంత్‌కు కెటిఆర్ సవాల్**



హైదరాబాద్ అభివృద్ధి పై తనతో చర్చకు రావాలని సిఎం రేవంత్ రెడ్డికి కెటిఆర్ సవాల్ విసిరారు. హైదరాబాద్ అభివృద్ధి ఎవరి హయాంలో ఏం జరిగిందో వివరిస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి,

పేజి 2లో

# అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలి

## తుఫాన్ నష్టం, పనుల పురోగతిపై పవన్ సమీక్ష



ఏపీలో జరుగనున్న అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. ఏపీ సచివాలయంలో మొంథా తుపాను నష్టం, అవనిగడ్డ నియోజకవర్గ అభివృద్ధిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకి డిప్యూటీ సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. కృష్ణా నదిపై హై లెవెల్ వంతెనతో దీవుల్లోని గ్రామాలు అనుసంధానం చేసేలా వంతెన నిర్మాణం చేపడుతున్నామని వెల్లడించారు. ఏపీ ప్రభుత్వ నిధులతోపాటు, సాస్కీ పథకం నిధులు మంజూరుకు నిర్ణయం తీసుకున్నామని వివరించారు. కేంద్ర ప్రభుత్వ సాయంతో అవనిగడ్డ పరిధిలో అవుట్ ఫాల్ స్లూయిజ్‌ల పునరుద్ధరణ చేసినట్లు తెలిపారు.

పేజి 2లో



### జగన్ పర్యటనలో నిబంధనల ఉల్లంఘన.. వైకాపా మాజీ ఎమ్మెల్యే, నేతలపై కేసు



2లో

### నారా భువనేశ్వరికి పురస్కారాలు.. తెలుగు ప్రజలందరికీ గర్వకారణం: నందమూరి బాలకృష్ణ



2లో

### తిరుమల లడ్డూ ప్రసాదంలో నాణ్యత పెంచాం: తితిదే ఛైర్మన్ బిఆర్ నాయుడు



2లో

# సంపాదకీయం

## జేపీ లోహియా ప్రభావం కోల్పోని బిహార్

ఒకరు తూర్పు ఉత్తరప్రదేశ్‌లోని అక్బర్ పూర్‌కు చెందిన బనియా. మరొకరు తూర్పు ఉత్తరప్రదేశ్, బిహార్‌ల మధ్య ఉండే సితాబ్దియారాకు చెందిన కాయస్తుడు. ఇద్దరూ 20వ శతాబ్ది ప్రథమార్థంలో విదేశాలకు వెళ్లి చదువుకున్నారు. తిరిగి వచ్చి కాంగ్రెస్ గొడుగు క్రింద స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు. జవహర్ లాల్ నెహ్రూ శిష్యులుగా కాంగ్రెస్‌లోని సోషలిస్టు శిబిరంలో కొనసాగారు. ఇరువురూ తర్వాత నెహ్రూకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు. ఒకరు రామ్ మనోహర్ లోహియా, మరొకరు జయప్రకాశ్ నారాయణ్.

లోహియా జర్మనీలో చదువుకున్నారు. అమెరికాలోనూ, యూరప్‌లోనూ జాతి వివక్షకు వ్యతిరేకంగా పోరాడారు. వెనుకబడిన వర్గాలకు రాజకీయ అధికారం, పాలనలో 60 శాతం వాటా కావాలని ఆయన అప్పుడే ప్రతిపాదించారు. పెట్టుబడిదారీ విధానాన్ని వ్యతిరేకించారు. మార్క్సిజమూ ఆయనకు నచ్చలేదు. దేశీయ సోషలిజాన్ని అన్వయించుకుని సామాజిక, ఆర్థిక సమానత్వం కోసం పోరాడారు. ప్రభుత్వాలు ప్రజలకు పాలకులుగా కాకుండా సేవకులుగా ఉండాలన్నారు. అధికార వికేంద్రీకరణ కోరుకున్నారు. ఇంగ్లీషును సామ్రాజ్యవాద భాషగా అభివర్ణించారు. గోవా విముక్తికై పోరాడి అరెస్టయ్యారు. సోషలిస్టు పార్టీ సభ్యుడిగా లోక్‌సభలో రైతుల సమస్యలపై గళమెత్తారు. కోట్లాది భారతీయులు కేవలం మూడణాల ఆదాయంపై జీవిస్తున్నారని ఎలుగెత్తారు. ఆయన కృషి వల్లే 1967లో ఏడు ఉత్తరాది రాష్ట్రాల్లో తొలి కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. జయప్రకాశ్ నారాయణ్ ఉన్నత విద్యాభ్యాసానికి అమెరికాలోని విస్కాన్సిన్ విశ్వవిద్యాలయానికి వెళ్లారు సామాజిక శాస్త్రాలను అధ్యయనం చేశారు. మార్క్స్, ఎంగెల్స్ సిద్ధాంతాలను అధ్యయనం చేసి కమ్యూనిస్టుగా మారారు. భార్య ప్రభావతి ప్రభావంతో గాంధేయవాదిగా మారి కాంగ్రెస్ కార్యకలాపాల్లో పాలు పంచుకున్నారు. 1970లలో పోటెత్తిన కాంగ్రెస్ వ్యతిరేక ప్రభంజనంలో ఆయన కాంగ్రెసేతర శక్తులన్నిటికీ నాయకుడుగా మారి సంపూర్ణ విప్లవానికి పిలుపునిచ్చారు. ఎమర్జెన్సీ అనంతరం తొలి కాంగ్రెసేతర ప్రభుత్వం అధికారంలోకి రావడం ఆయన ఉద్యమ స్ఫూర్తి వల్లే సాధ్యమయింది.

లోహియా, జయప్రకాశ్ ఇరువురూ అధికారానికి వెంపర్లాడలేదు. ఎన్నడూ ఏ మంత్రి పదవినీ ఆశించలేదు. సోషలిస్టు సమాజ స్వప్నం నెరవేరకుండానే లోహియా 1967లో మరణించారు. తాను కారకుడైన కాంగ్రెసేతర జనతా ప్రభుత్వం అధికార కుమ్ములాటల్లో కుప్పకూలిపోతుండే జయప్రకాశ్ విషాదగ్రస్తుడై మరణించారు. బిహార్‌లోనూ, ఉత్తరప్రదేశ్‌లోనూ ఇవాళ వెనుకబడిన వర్గాల ప్రాబల్యం విస్తరించటానికి స్థానంలో ఉండేందుకు లోహియా, జేపీ నిర్మించిన పునాదులే కారణం. లాలూప్రసాద్ యాదవ్, నితీశ్ కుమార్ ఆ మహానాయకుల ప్రభావంతో ఎదిగిన వారే. ఆ ఇరువురు లోహియా స్కూలులో చదువుకుని జేపీ ఆధ్వర్యంలో రాజకీయ శిక్షణ పొందారని సంకర్షణ్ ఠాకూర్ అనే సీనియర్ జర్నలిస్టు 'బ్రదర్స్ బిహారీ' అనే పుస్తకంలో రాశారు. దేశ రాజకీయాల్లో లాలూ, నితీశ్ నిర్వహించిన పాత్ర తక్కువేమీ కాదు. బిహార్‌లో కాంగ్రెస్‌ను విచ్ఛిన్నం చేసే క్రమంలో ఇరువురూ కీలకపాత్ర పోషించారు. జాతీయ స్థాయిలో సంకీర్ణ ప్రభుత్వాలు తమ మద్దతు లేకుండా ఏర్పడని పరిస్థితి కల్పించారు. లాలూతో విభేదాల వల్ల నితీశ్ వేరుపడి బీజేపీతో చేతులు కలిపినప్పటికీ ఇరువురూ బిహార్ రాజకీయాల్లో ఇప్పటికీ తమ ప్రాబల్యం కోల్పోలేదు. భారతీయ జనతా పార్టీ ఇవాళ కేంద్రంలో నితీశ్ మద్దతుపై ఆధారపడి కొనసాగుతుండడమే కాక బిహార్‌లో ఆయన లేకుండా పోటీ చేయలేని పరిస్థితి ఏర్పడింది. నితీశ్ తన మనుగడ కోసం బిహార్‌లో బీజేపీ ప్రవేశానికి చేయూతనిస్తే, లాలూప్రసాద్ యాదవ్ బిహార్‌లో ఆ పార్టీ ప్రవేశాన్ని, ప్రభావాన్ని అడ్డుకునేందుకు తీవ్ర యత్నం చేశారు. కేంద్రంలో పది సంవత్సరాల యూపీఏ ప్రభుత్వం కొనసాగేందుకు దోహదం చేశారు. ఇప్పుడు తన కుమారుడు తేజస్వి వెనుక ఒక కొండలా నిలుచున్న లాలూ ప్రభావాన్ని తక్కువ అంచనా వేసేందుకు వీలు లేదు. ఒక రకంగా చెప్పాలంటే లాలూ, నితీశ్ ఇద్దరూ బిహార్‌లో వెనుకబడిన వర్గాల రాజకీయ ప్రాభవం కోల్పోకుండా, జాతీయ పార్టీలు తమ మీద ఆధారపడి ఉండేందుకు కారణమవుతున్నారు. అంతే కాదు, ఎన్నికల అనంతరం ఆర్జేడీ, జేడీ(యు) చేతులు కలిపితే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగిన పరిస్థితి దాదాపు ప్రతి ఎన్నికల ఫలితాల అనంతరం కనపడుతుంది. ఆ రకంగా లోహియా, జేపీల వారసత్వాన్ని కొనసాగిస్తున్నట్లైనని అర్థమవుతోంది. నిజానికి వాజపేయి ప్రధానమంత్రిగా ఉన్నప్పుడే నితీశ్‌ను గుర్తించి ఆయనను ముఖ్యమంత్రిగా చేసేందుకు వీలు కల్పించారు. ఆ పరిస్థితి లాలూకు వీపీ సింగ్ హయాంలోనే లభించింది. 29వ ఏట లోక్‌సభ సభ్యుడైన ఆయన లాలూ 42 సంవత్సరాల వయస్సులో ముఖ్యమంత్రి అయ్యారు.

ఈ నేపథ్యంలో 2025 బిహార్ అసెంబ్లీ ఎన్నికలను అర్థం చేసుకోవల్సి ఉంటుంది. నితీశ్, లాలూ పార్టీలు తమ ప్రాధాన్యాన్ని అదే విధంగా కొనసాగిస్తారా లేదా అన్నదే ఈ ఎన్నికల ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. 74 సంవత్సరాల నితీశ్ సంపూర్ణ ఆరోగ్యంతో లేకపోవచ్చు గానీ, ఆయన ప్రాధాన్యం కోల్పోయిన నాయకుడు ఎంతమాత్రం కాదు. మెజారిటీ పరిశీలకులు ఆయన ప్రభుత్వం పట్ల ప్రజా వ్యతిరేకత లేదని విశ్లేషిస్తున్నారు. ముఖ్యంగా మహిళలు అత్యధిక సంఖ్యలో మద్దతునిస్తున్నారు. విద్యార్థినులకు సైకిల్ పంపిణీ పథకం ఆయనకు మంచి పేరు తెచ్చింది. నితీశ్ ఆరోగ్యం పట్ల ఏ వ్యతిరేక ప్రచారం జరిగినా, ఆయనను ఈ సారి బీజేపీ ముఖ్యమంత్రి చేయబోదన్న అభిప్రాయం వ్యాప్తి చెందినా అది ఆయన పట్ల సానుభూతికే దారితీస్తున్నదని ఒక అంచనా. ఏ విధంగానైనా తాను పోటీ చేసిన సీట్లలో కనీసం సగం సీట్లు, అంత కంటే ఎక్కువ సీట్లు గెలుచుకునే శక్తి నితీశ్‌కు ఉన్నదని చెప్పేందుకు ఆస్కారం ఉన్నది. ఇక ఆర్జేడీ పట్ల కూడా గడచిన రెండు ఎన్నికల్లో వ్యతిరేకత అంతగా కనపడలేదు. 2015లో 80, 2020లో 75 సీట్లు గెలుచుకున్న ఆర్జేడీ అన్ని పార్టీల కంటే ముందంజలోనే ఉన్నది. ఈ సారి కూడా దాదాపు అన్నే సీట్లు, లేదా అంతకంటే ఎక్కువ సీట్లు వచ్చే అవకాశాలు లేకపోలేదని చెబుతున్నారు. పైగా గతంలో కంటే ఇప్పుడు తేజస్వి ప్రాబల్యం, ఆదరణ పెరిగిందని పార్టీ వర్గాల భావిస్తున్నాయి. ఈ లెక్కా ఇప్పుడు కూడా అసెంబ్లీలో మెజారిటీ సీట్లు జేడీ(యు), ఆర్జేడీలే గెలుచుకునే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అంటే బిహార్‌లో ఈ ఎన్నికల్లో కూడా వెనుకబడిన వర్గాల ప్రాధాన్యత పెద్దగా తగ్గకపోవచ్చు. అయితే లాలూ, నితీశ్ పార్టీల్లో దేనికి ఎక్కువ సీట్లు లభిస్తాయన్నదే కోటి రూకల ప్రశ్న. ఈ ఎన్నికల్లో బిహార్‌లోని 243 సీట్లలో బీజేపీ 101 సీట్లకు, కాంగ్రెస్ 61 సీట్లకు మాత్రమే పోటీ చేస్తున్నాయి. దీన్నిబట్టి ఆ రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్‌ల ప్రాధాన్యత ఎంత మేరకు ఉన్నదో అర్థం చేసుకోవచ్చు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రధాన లక్ష్యం బిహార్‌లో బీజేపీ పోటీ చేసిన సీట్లలో మెజారిటీ సీట్లు సాధించడమే. జేడీ(యు), ఆర్జేడీలు సాధించిన వాటి కంటే ఎక్కువ సీట్లను సాధించి ప్రథమ స్థానం సాధించేందుకు బిహార్‌లో ఆయన విస్తృతంగా పర్యటిస్తున్నారు. గత ఎన్నికల్లో ఆయన బీజేపీని 74 సీట్లతో తన లక్ష్యానికి దాదాపు చేరువలోకి తీసుకువచ్చేందుకు కారకుడయ్యారు. ఇప్పుడు బిహార్ ప్రజలు బీజేపీని ఎంతవరకు ఆదరిస్తారో విషయమై విస్తృతంగా చర్చ జరుగుతోంది. అక్కడ బీజేపీని గెలిపించేందుకు పలుకుబడి గల స్థానిక నాయకుడు ఎవరూ లేరు. ప్రతి సీటులోనూ బీజేపీ గెలుపు మోదీపైనే ఆధారపడి ఉంటుంది. రాష్ట్ర అధికార యంత్రాంగం ఆయనకు అండగా ఉన్నది. 2020 ఎన్నికల్లో దాదాపు 52 సీట్లు కేవలం వేయి ఓట్ల తేడాతో నిర్ణయమయ్యాయి. వీటిలో అత్యధిక సీట్లు ఎన్డీఏ కూటమికే చెందినవే. అంతేకాక ఈ సారి దాదాపు 15 సీట్లలో స్వతంత్ర అభ్యర్థులు గెలిచే అవకాశాలున్నాయి. వీరిలో అన్ని పార్టీలకు చెందిన తిరుగుబాటు అభ్యర్థులు ఉన్నారు. ఎన్నికల అనంతరం ప్రభుత్వం ఏర్పాటులో వీరు కీలక పాత్ర పోషించవచ్చు.

కాంగ్రెస్ 61 సీట్లకు పోటీ చేస్తున్నప్పటికీ దాదాపు 9 సీట్లలో స్నేహపూర్వక పోటీ జరుగుతున్నందువల్ల 52 సీట్లలోనే పోటీ చేస్తున్నట్లు లెక్క. రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ సభలకు జనం హాజరవుతున్నప్పటికీ వాటిని ఓట్లుగా మార్చే యంత్రాంగం కాంగ్రెస్‌కు లేదనే చెప్పుకోవాలి. దళితుడిని బిహార్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిని చేయడం ద్వారా దళిత ఓట్లను ఆకర్షించే ప్రయత్నం చేసినా, ముస్లిం ఓట్లను తమ వైపు తిప్పుకునేందుకు బలమైన ప్రయత్నాలు చేశామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. అందువల్ల ఈ సారి సగం సీట్లయినా కాంగ్రెస్ గెలుచుకోగలిగితేనే ఆ పార్టీ తన ప్రభావం నిలుపుకోగలుగుతుంది. విచిత్రమేమంటే మొదటి దశ పోలింగ్‌కు ప్రచార ఘట్టం ముగిసినప్పటికీ మహాఘట్‌బంధన్, ఎన్డీఏల మధ్య గట్టి పోటీ కొనసాగుతోందని. ప్రజలు ఎటు వైపు మొగ్గుతున్నారో తేలని పరిస్థితి ఉన్నదని నివేదికలు చెబుతున్నాయి. మధుబనిలో మోదీ కందువా ఊపినా, బెగుసరాయ్ చెరువులో రాహుల్ దూకినా బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు రెండూ కలిసి వంద సీట్లు దాటుతాయో లేదో చెప్పలేని పరిస్థితి.

## బిజెపిలో త్వరలోనే బిఆర్ఎస్ విలీనం

**మొదటి పేజీ తరువాయి**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కౌంటర్ ఇచ్చారు. అసెంబ్లీ, సచివాలయం, గాంధీ భవన్ ఎక్కడైనా సరే.. రేవంత్‌తో చర్చకు రెడీ అని ఛాలెంజ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిరాశ, నిస్పృహతో ఉన్నారని విమర్శించారు. బుధవారం తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఓటమి ఖాయమని రేవంత్‌కు అర్థమైందని సెటైర్లు గుప్పించారు. అందుకే తనపై రేవంత్‌రెడ్డి వ్యక్తిగత దూషణలకు దిగారని ధ్వజమెత్తారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటమి తప్పదని భావించి.. రేవంత్‌రెడ్డి తనపై విమర్శలు చేస్తున్నారన్ని ÷ర్ అయ్యారు. ఆయన కంటే గట్టిగా తాను మాట్లాడగలనని... రేవంత్‌రెడ్డికి సమాధానం చెప్పే సత్తా తనకు ఉందని స్పష్టం చేశారు. కానీ తమ అధినేత కేసీఆర్ సూచనల తోనే రేవంత్‌రెడ్డిపై వ్యక్తిగత దూషణలకు తాను దిగటం లేదని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు చెప్పాలని కేసీఆర్ తనకు చెప్పారని పేర్కొన్నారు. తనను వ్యక్తిగతంగా విమర్శించిన.. ముఖ్యమంత్రి హోదాలో ఉన్నారు కాబట్టి రేవంత్‌రెడ్డిని తాను గౌరవిస్తున్నానని కేటీఆర్ పేర్కొన్నారు. హైదరాబాద్, జూబ్లీహిల్స్ అభివృద్ధిపై రేవంత్‌రెడ్డి చర్చకు రావాలని సవాల్ విసిరారు. హోంశాఖను పర్యవేక్షిస్తున్న రేవంత్‌రెడ్డి హయాంలో శాంతి భద్రతలు క్షీణించాయని ఫైర్ అయ్యారు. హైదరాబాద్‌లో గన్, డ్రగ్ కల్చర్ పెరిగిందని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో హైదరాబాద్.. చెత్త సిటీ, క్రైం సిటీగా మారిందని విమర్శించారు. అండర్ పాస్‌లు, ఫ్లైఓవర్లు కేసీఆర్ హయాంలోనే నిర్మించామని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఎన్ని ఫ్లై ఓవర్లు కట్టారో చెప్పాలని సవాల్ విసిరారు. కేసీఆర్ హయాంలోని పదేళ్లలో వంద లింకు రోడ్లు నిర్మించామని ఉద్ఘాటించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రోడ్లపై ఉన్న ఒక గుంత కూడా ఎందుకు పూడ్చలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. సీఎం అంటే కటింగ్ మాస్టర్ మాదిరిగా రేవంత్ వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. హైదరాబాద్ సిటీలో మళ్లీ తాగునీటి కష్టాలు తెచ్చింది కాంగ్రెస్ సర్కార్‌నేనని విమర్శించారు. చెత్త సమస్య పరిష్కారానికి స్వచ్ఛ హైదరాబాద్ కార్యక్రమానికి తాము శ్రీకారం చుట్టామని నొక్కిచెప్పారు. మెట్రో నిర్మించిన ఎల్అండ్ టీని సీఎం రేవంత్‌రెడ్డి బెదిరించారని మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో ఫ్లైల ఓవర్లు, అండర్‌పాసులు నిర్మించామన్నారు. రేవంత్ ప్రభుత్వం కనీసం రోడ్లపై పడిన గుంతలనైనా పూడ్చిందా? అంటూ ప్రశ్నించారు. హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చేదెవరో ప్రజలందరికీ తెలుసునని, కాంగ్రెస్ హయాంలో మంచినీటి కష్టాలు మొదలయ్యాయన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో హైదరాబాద్‌ను క్లీన్ సిటీగా మార్చిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌ను మురికికూపంగా మార్చిందని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో పవర్ హాలీడేలు విధించేవారని, కేసీఆర్ పాలనలో24గంటలు నాణ్యమైన కరెంట్ అందించామన్నారు. కేసీఆర్ హయాంలో విద్యుత్ వెలుగులు నిండాయని, గ్రీన్ సిటీ ఆఫ్ ది వరల్డ్‌గా హైదరాబాద్‌ను తీర్చిదిద్దామన్నారు. 16వేల నర్సరీలను రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేశామన్నారు. హెచ్‌సీయూలో జీవవైవిధ్యాన్ని నాశనం చేసిన ఘనత రేవంత్‌రెడ్డిదని అన్నారు. రేవంత్ బెదిరింపులకు ఎన్నో పరిశ్రమలు తరలిపోతున్నాయని, రాష్ట్రంలో శాంతిభద్రతలు అధ్వాన్నంగా మారాయని విమర్శించారు. మహారాష్ట్ర పోలీసులు వచ్చి ఇక్కడ డ్రగ్స్ దందాను పట్టుకున్నారని, రూ.12వేల డ్రగ్స్ దొరికితే పట్టింపులేదా?.. తెలంగాణ ముఖ్యమంత్రి, పోలీసులు ఏం చేస్తున్నారని నిలదీశారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి రిపోర్ట్‌ను ఇంటింటికీ పంపిస్తామన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధికి రూ.5,328 కోట్లు ఖర్చు చేశామని.. మెట్రోపై రూ.1,722 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. స్ఆర్‌డీపీ కింద రూ.333కోట్లతో షేక్‌పేట ఫ్లై ఓవర్‌ను నిర్మించామని గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో ప్రజారోగ్యానికి పెద్దపీట వేశామన్నారు. ఎర్రగడ్డలో రూ.900 కోట్లతో టిమ్స్ ఆసుపత్రిని నిర్మించామన్నారు. వెయ్యి పడకలతో టిమ్స్ ఆసుపత్రిని నిర్మించింది వాస్తవం కాదా? అంటూ ప్రశ్నించారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో లక్ష డబుల్ బెడ్‌రూంలు కట్టామని, రెహ్మత్‌నగర్‌లో కట్టిన 3600 డబుల్ బెడ్‌రూంలను పంపిణీ చేశామన్నారు. ప్రైవేట్ వాళ్లు కడితే ఒక్కో డబుల్ బెడ్‌రూంకు రూ.కోటి ఛార్జ్ చేసేవారన్నారు. ఆసరా పెన్షన్, కల్యాణలక్ష్మి కింద దాదాపు రూ.600 కోట్లు అందించామన్నారు. 106 మందికి దళితబంధు అందించామన్నారు. పండుగల కోసం 14కోట్లు అందించామని, అన్నపూర్ణ భోజనాల కోసం రూ.2కోట్లు చెల్లించినట్లు వివరించారు. మైనారిటీల కోసం 204 గురుకులాలను ఏర్పాటు చేశామని, రూ.51కోట్లతో గురుకులాలన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. బోరబండలో సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం రూ.87కోట్లు ఖర్చు చేశామని, రూ.17కోట్లతో ఫంక్షన్ హాలు నిర్మించినట్లు తెలిపారు. రూ.455 కోట్లతో పది సబ్‌స్టేషన్లను కట్టామని, జూబ్లీహిల్స్‌లో విద్యుత్ నిర్వహణ కోసం రూ.505కోట్లు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. ఇంటింటికీ తాగునీరు ఇచ్చేందుకు రూ.30కోట్లు ఖర్చు చేశామన్న కేటీఆర్.. రూ.180కోట్లు మంచినీటి కోసం ఖర్చు చేసినట్లు చెప్పుకొచ్చారు. పార్కుల నిర్వహణకు రూ.20కోట్లు, డీఆర్‌ఎఫ్ పెట్టి ప్రజలకు సహాయక చర్యలు అందించామన్నారు. బీఆర్ఎస్ హయాంలో రూ.5328 కోట్లు ఖర్చు చేస్తే.. రెండేళ్ల రేవంత్ పాలనలో ఎంత ఖర్చు చేశారో చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రెండేళ్లలో చేసిన అభివృద్ధిని చూపించి రేవంత్ ఓట్లు అడగాలని, గోపీనాథ్ వేసిన శిలాఫలకం జూబ్లీహిల్స్‌లో ఎక్కడికి పోయినా కనిపిస్తుందన్నారు. బీఆర్ఎస్ పాలనలో స్వచ్ఛ్ సర్వేక్షణ్‌లో 34 అవార్డులు వచ్చాయని.. రేవంత్ పాలనలో ఎన్ని వచ్చాయని ప్రశ్నించారు. ప్రజలే న్యాయనిర్ణేతలని.. జూబ్లీహిల్స్‌లో సరైన జవాబిస్తారన్నారు.

## జగన్ పర్యటనలో నిబంధనల ఉల్లంఘన.. వైకాపా మాజీ ఎమ్మెల్యే, నేతలపై కేసు

**మొదటి పేజీ తరువాయి**

పమిడిముక్కల: పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్, పలువురు వైకాపా నేతలపై కృష్ణా జిల్లా పమిడిముక్కల పోలీసులు కేసు నమోదు చేశారు. మంగళవారం జరిగిన వైకాపా అధ్యక్షుడు జగన్ పర్యటనలో వీరంతా పోలీసు నిబంధనలు అతిక్రమించారని, విధులకు ఆటంకం కలిగించారని అందులో పేర్కొన్నారు. పమిడిముక్కల మండలం గోపువానిపాలెం వద్ద హైవేపై ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించవద్దని సీఐ చిట్టిబాబు మంగళవారం వైకాపా నేతలను కోరారు. ఈక్రమంలో తమ ఇష్టమంటూ అనిల్, ఇతర వైకాపా నేతలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. దీంతో వారిపై బుధవారం కేసు నమోదు చేశారు. డ్రోన్ విజువల్స్ ద్వారా గుర్తించి మిగిలిన వారిపైనా కేసులు పెడతామని సీఐ చిట్టిబాబు తెలిపారు.

## తిరుమల లడ్డూ ప్రసాదంలో నాణ్యత పెంచాం: తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు

**మొదటి పేజీ తరువాయి**

హైదరాబాద్: తిరుమల దేవదేవుడి పవిత్రతను పెంచాలనేది బోర్డు నిర్ణయమని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు(%దీ= ఛ్రుఖఎంబ%) పేర్కొన్నారు. ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించి ఏడాది పూర్తయిన సందర్భంగా హైదరాబాద్‌లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు.

**ఏఐ ప్రాజెక్టును పట్టాలెక్కిస్తాం..**

“గతంతో పోలిస్తే తిరుమల అన్నప్రసాదాల్లో మార్పులు వచ్చాయి. భక్తులకు ఇబ్బంది లేకుండా నాణ్యమైన పదార్థాలతో రుచికరమైన భోజనం అందిస్తున్నాం. తిరుమలలో రోజూ 1.5లక్షల నుంచి 2లక్షల మంది భక్తులు అన్న ప్రసాదాలు స్వీకరిస్తున్నారు. లడ్డూ ప్రసాదంలో కూడా చాలా మార్పులు వచ్చాయి. ప్రసాదాలు పది రోజులైనా నిల్వ ఉంటున్నాయని భక్తులు చెబుతున్నారు. తిరుపతి స్థానికులకు నెలకోసారి తొలి మంగళవారం 3వేల మందికి దర్శనం కల్పిస్తున్నాం. తిరుమలలోని కాటేజ్‌లకు గతంలో సొంత పేర్లు పెట్టుకున్నారు. వాటిని తొలగించి దేవుడి పేర్లు పెట్టాలని నిర్ణయించాం. మొదటి బోర్డు మీటింగ్‌లోనే అన్యమతస్థులను తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నాం.. కొందరిని తొలగించాం. ఏఐ సాంకేతికత సాయంతో 2గంటల్లోనే భక్తులకు దర్శనం ఏర్పాటు చేయాలని అనుకున్నాం.. కానీ, ఒక వర్గం ఏఐపై వ్యతిరేకత వ్యక్తం చేసింది. నూతన ఈవో అనిల్ కుమార్ సింఘాల్ ఆధ్వర్యంలో మళ్లీ ఏఐ ప్రాజెక్టును పట్టాలెక్కిస్తున్నాం. తిరుమల కొండపై రాజకీయాలు మాట్లాడితే చర్యలు తీసుకోవాలని తీర్మానించాం. టూరిజం ప్యాకేజీలను రద్దు చేసి ఆ టికెట్‌లను సామాన్య భక్తులకు ఇస్తున్నాం.

**తితిదే పరిధిలోని ఆలయాల్లో నిత్యాన్నదానం...**

శ్రీనివాస సేతు పేరు బదులుగా తిరుపతి ఫ్లైఓవర్‌కు గరుడ వారధి అని పెట్టాం. కొండని ఆనుకొనివున్న స్థలంలో ముంతాజ్ హోటల్‌కి గత ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. సీఎం చంద్రబాబు సహకారంతో ఆ హోటల్‌ను అక్కడి నుంచి తీసేయించి వేరే చోటికి మార్చాం. తిరుమలలో దాదాపు 1500 దుకాణాలకు ఇష్టా రాజ్యంగా అనుమతులు ఇచ్చారు. వాటన్నింటినీ క్రమబద్ధీకరిస్తున్నాం.

## కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మడం లేదు

**మొదటి పేజీ తరువాయి**

జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి కాంగ్రెస్ ఏం చేస్తుందో చెప్పకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. రెండేళ్లలో ఏం చెప్పారో..ఏం జరిగిందో ప్రజలకు తెలిసిపోయిందని, కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్తితి లేదన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో భాగంగా యూసఫ్‌గూడ డివిజన్ వెంకటగిరిలో ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ భాజపా అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని గెలిపించాలని కోరారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమకు, భారత రాష్ట్ర సమితికి మధ్య ఎలాంటి అవగాహనా ఒప్పందం జరగలేదని తేల్చిచెప్పారు. కేసీఆర్ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగా పనిచేశారని.. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి మధ్యనే అవగాహన కుదిరిందని వ్యాఖ్యానించారు. రాష్ట్రంతో పాటు జూబ్లీహిల్స్‌లోనూ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని చెప్పారు.

## దుబాయ్‌లో కొనసాగుతున్న నారాయణ పర్యటన

**మొదటి పేజీ తరువాయి**

ఏపీకి పెద్దఎత్తున పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా ఇటీవల కాలంలో ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు విదేశాల్లో పర్యటిస్తున్నారు. ప్రముఖ సంస్థల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలను కలుస్తూ పెట్టుబడులకు ఏపీ అనువైన ప్రాంతమని చెబుతున్నారు. కొద్దిరోజుల క్రితం సీఎం చంద్రబాబు దుబాయ్‌లో, మంత్రి లోకేష్ ఆస్ట్రేలియాలో పర్యటించి ఇన్వెస్ట్‌మెంట్స్‌పై ఫోకస్ పెట్టారు. ఇప్పుడు తాజాగా మంత్రి నారాయణ బృందం దుబాయ్‌లో పర్యటిస్తోంది. రాష్ట్రానికి పెట్టుబడుల సాధన కోసం మూడు రోజులుగా దుబాయ్‌లో మంత్రి నారాయణ బృందం పర్యటన కొనసాగుతోంది.

ఈరోజు (బుధవారం) బీఆ ఫెసిలిటీ, టెక్టాన్ ఇంజనీరింగ్, అరబ్ – ఇండియా స్పైసెస్ కంపెనీల ప్రతినిధులతో మంత్రి సమావేశంకానున్నారు. వేస్ట్ మేనేజ్మెంట్, రికవరీ ఎ÷–లాంట్‌లు, వైద్య రంగంలో ఫెసిలిటీ సంస్థ ప్రపంచ ప్రసిద్ధి పొందింది. విద్యుత్, ఆయిల్, గ్యాస్, వాటర్ ప్రాజెక్ట్స్ నిర్మాణంలో టెక్టాన్ ఇంజినీరింగ్ అండ్ కన్స్ట్రక్షన్ కంపెనీ పేరుగాంచింది. ప్రపంచంలో ఆహార ధాన్యాల ఎగుమతిలో అరబ్ – ఇండియా స్పైసెస్ సంస్థ రెండో స్థానంలో ఉంది. ఈ క్రమంలో ఆయా సంస్థల ఛైర్మన్‌లతో మంత్రి నారాయణ సమావేశమై ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించనున్నారు. అనంతరం విదేశీ పర్యటనను ముగించుకుని రాత్రికి మంత్రి నారాయణ దుబాయ్ నుంచి బయలుదేరి హైదరాబాద్‌కు చేరుకోనున్నారు.

## బిజెపిలో త్వరలోనే బిఆర్ఎస్ విలీనం

**మొదటి పేజీ తరువాయి**

తమ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వారి సమస్యలపై సానుకూలంగా సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. వారి సమస్యలని వెంటనే పరిష్కారిస్తానని మాటిచ్చారు. భారత్ జోడో పాదయాత్ర ద్వారా ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ దేశంలోని మైనార్టీలకు ఒక భరోసా ఇచ్చారని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్‌లో మైనార్టీలను మభ్యపెట్టడానికి కుట్ర జరుగుతోందని ఆరోపించారు. జూబ్లీహిల్స్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేసీఆర్ ఒక వైపు ఉన్నారని.. రాహుల్ గాంధీ, తాను మరోవైపు నిలబడ్డామని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి కేసును సీబీఐకి అప్పగించి మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు కేందప్రభుత్వం ఎందుకు స్పందించలేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు. కార్ రేస్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు తెలంగాణ గవర్నర్ ఇప్పటి వరకు ఎందుకు అనుమతి ఇవ్వలేదని నిలదీశారు. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య రాజకీయ ఒప్పందం లేకపోతే ఎందుకు అనుమతి ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఈ కేసుల విషయంలో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులను ఎందుకు విచారణకు పిలవడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అయ్యే పరిస్థితి ఉందని ఆరోపించారు. గతంలో కవితనే ఈ విషయాన్ని స్పష్టం చేసిందని పేర్కొన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసేందుకు జూబ్లీహిల్స్‌ను ప్రయోగశాలగా చూస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ మంత్రివర్గంలో ఒక్క దళితుడే మంత్రిగా ఉన్నారని గుర్తుచేశారు. తమ మంత్రివర్గంలో నలుగురు దళితులకు అవకాశం కల్పించామని ఉద్ఘాటించారు. అసెంబ్లీ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్‌కి అవకాశం ఇచ్చామని అన్నారు. అత్యంత నిరుపేదలకు సంక్షేమ కార్యక్రమాలు అందించాలన్నదే తమ ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు. దేశం కోసం సర్వం త్యాగం చేసిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీలని ఈడీ ఆఫీసుకు పిలిచి విచారణ చేశారని సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. క్రైస్తవ సంఘాల ప్రతినిధులతో జరిగిన భేటీకి మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యేలు లక్ష్మీకాంతరావు, శ్రీ గణెళిష్, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్,
తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్, ఏఐసీసీ మైనార్టీ విభాగం ఉపాధ్యక్షుడు అనిల్ థామస్, తదితరులు పాల్గొన్నారు.

## నారా భువనేశ్వరికి పురస్కారాలు.. తెలుగు ప్రజలందరికీ గర్వకారణం: నందమూరి బాలకృష్ణ

**మొదటి పేజీ తరువాయి**

అమరావతి: ఏపీ సీఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి లండన్‌లో రెండు అంతర్జాతీయ పురస్కారాలను అందుకోవడంపై ఆమె సోదరుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. భువనేశ్వరికి అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.

“లండన్‌లోని మే ఫెయిర్ హోటల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రెండు విశిష్ట పురస్కారాలను నారా భువనేశ్వరి అందుకోవడం మా కుటుంబానికి, తెలుగు ప్రజలందరికీ గర్వకారణం. సమాజసేవలో చూపిన దృఢమైన నిబద్ధత, నైతిక విలువలతో కూడిన నాయకత్వానికి గుర్తింపుగా ఆమెకు 'డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్–2025', హెరిటేజ్ ఫుడ్స్‌కు గోల్డెన్ పీకాక్ అవార్డులు లభించాయి. భువనేశ్వరి దూరదృష్టి, కృషి, నిజాయతీ, ప్రజల పట్ల ఉన్న సేవాభావానికి అంతర్జాతీయ స్థాయిలో లభించిన గొప్ప గౌరవం ఈ పురస్కారాలు. ఆమె విలువలు, సేవా స్ఫూర్తి మనందరికీ ఆదర్శం” అని బాలకృష్ణ పేర్కొన్నారు.

## అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలి

**మొదటి పేజీ తరువాయి**

నిర్ణీత కాల వ్యవధిలో పనులు పూర్తి చేసే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పుకొచ్చారు. అటవీ శాఖ అనుమతుల కోసం నిలిచిన అభివృద్ధి పనులకూ మోక్షం లభించనుందని తెలిపారు. మొంథా తుఫానులో నష్టపోయిన కౌలు రైతుల వివరాలతో వెంటనే నివేదిక ఇవ్వాలని అధికారులకి పవన్ కల్యాణ్ ఆదేశాలు జారీ చేశారు. కూటమి ప్రభుత్వం కేంద్రం సహకారంతో వివిధ అభివృద్ధి పనులకు నిధులు సాధిస్తోంది. ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. నిధులు పొందడంలో, వాటిని వినియోగించే పక్రియలో సీఎం చంద్రబాబు తగిన సూచనలు అందిస్తున్నారు. ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందించాలన్న కృతనిశ్చయంతో కూటమి ప్రభుత్వం ఉంది. ఇందులో అధికార యంత్రాంగం కీలక భూమిక పోషించాలని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అన్నారు..

తెలుగు-వెలుగు
గురువారం నవంబర్ 06 2025

# ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో అత్యంత ఘనంగా నిర్వహించిన మహా కుంభమేళ

**- 144 వ సంవత్సరానికి ఒక్కసారి వచ్చే మహాకుంభమేళా**

**ఆర్మూర్ తెలుగు వెలుగు నవంబర్ (05)**



శ్రీ కేదారేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు పరమహంస పరివ్రాజక బాలయోగి రాములు మహారాజు ఆధ్వర్యంలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో అత్యంత ఘనంగా నిర్వహించిన 144 వ సంవత్సరాలకు ఒకసారి వచ్చే మహా కుంభమేళా కార్యక్రమంలో భాగంగా ప్రయాగ్ రాజ్, త్రివేణి సంగమం వద్ద, సెక్టార్ నెంబర్ 5 రోడ్ నెంబర్ 15 వద్ద శ్రీ కేదారేశ్వర ఆశ్రమం తరపున కుంభమేళాలో మహా పుణ్య స్నానాలకు విచ్చేసే వివిధ రాష్ట్రాలు, వివిధ దేశాల నుంచి లక్షలాదిమంది భక్తులకు శ్రీ కేదారేశ్వర ఆశ్రమం తరపున ఉచిత అల్పాహార సేవ ( ఇడ్లీ సాంబార్ చట్నీ ) జనవరి 6 నుండి ఫిబ్రవరి 14 వరకు 41 రోజుల పాటు ఉచితంగా అందజేయడం జరిగింది. అద్భుతమైన ఈ సేవలకు గాను వండర్ బుక్ ఆఫ్ ఇంటర్నేషనల్ సంస్థ వారు లండన్ కేంద్రంగా శ్రీశ్రీశ్రీ పరమహంస పరివ్రాజక బాలయోగి శ్రీరాములు మహారాజు కి గోల్డ్ మెడల్ మరియు అవార్డును ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్, తెలంగాణ కోఆర్డినేటర్ శ్రీ వాల్గొట్ రాజు కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ కేదారేశ్వర ఆశ్రమంలో అందజేశారని శ్రీ కేదారేశ్వర ఆశ్రమ కమిటీ సభ్యులు అడ్వకేట్ సాయి కృష్ణారెడ్డి తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వేలాదిగా లక్షలాదిగా తరలివచ్చిన సమస్త మానవాళికి ఉచిత అల్పాహార సేవ అందించడం ఎంతో గొప్ప విషయమని, ఎంతో సేవా దృక్పథంతో, ప్రేమ పూర్వకంగా ఎంతో రుచికరమైనటువంటి అల్పాహారాన్ని సమస్త భక్తుల సహాయ సహకారాలతో అందించి ఇంత గొప్ప ఆశ్రమాన్ని నిర్మించి అనేకమైన ఆధ్యాత్మిక సామాజిక సేవలు చేస్తున్న రాములు మహారాజు కి వండర్ బుక్ ఆఫ్ ఇంటర్నేషనల్ రికార్డ్స్ నేషనల్ కోఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్ ప్రత్యేకంగా అభినందించారు. శ్రీ రాముల మహారాజు కి వండర్ బుక్ ఆఫ్ ఇంటర్నేషనల్ అవార్డు గోల్డ్ మెడల్ అందజేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని , ఇంత గొప్ప ఆధ్యాత్మిక, సామాజిక సేవలు నిస్వార్థంగా నిర్వహిస్తున్న రాములు మహా రాజు కి ఈ అవార్డులు అందజేయడం మా యొక్క పూర్వజన్మ సుకృతమని ఈ సందర్భంగా బింగి నరేందర్ గౌడ్, వాల్గొట్ రాజు ఆనందాన్ని వ్యక్తపరిచారు.

## జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మంత్రి జూపల్లి కృష్ణారావు విస్తృత ప్రచారం.

**– ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే రామచంద్రనాయక్, రాందాస్ నాయక్ కార్పొరేషన్ చైర్మన్ ముప్ప విజయ్ బాబు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్...**





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

జూబ్లీహిల్స్ నియోజకవర్గం బోరబండ డివిజన్ పరిధిలోని సాయిబాబా కాలనీ, సైట్ త్రీ, పలు కాలనీలో మంత్రి జూపల్లి కృష్ణారావు పాదయాత్ర నిర్వహించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో నవీన్ యాదవ్ ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రామచంద్రనాయక్, రాందాస్ నాయక్ కార్పొరేషన్ చైర్మన్ ముప్ప విజయ్ బాబు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ , గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి దినేష్ కుమార్ తదితరులు ఉచితంగా ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ అభ్యర్థిని కి మద్దతు తేలపాలని కోరారు.

## కెపిహెచ్బి కాలనీలో జరిగే కమ్మ సంఘం వనభోజనోత్సవానికి ఆహ్వానం...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కెపిహెచ్బి కాలనీ కమ్మ సంఘం ఆహ్వాన కమిటీ వారి ఆధ్వర్యంలో వనభోజనాలకు హాజరు కావలసిందిగా పలువురు కమ్మ సంఘం నాయకులను ఆహ్వానించారు. కూకట్పల్లి ఇంచార్జ్ ,టిపిసిసి ఉపాధ్యక్షులు కమ్మ సంఘాలకు కన్వీనర్ అయినా బండి రమేష్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల్ నాగేశ్వరావు, బిక్కసారి నాగేశ్వర్, సంఘ సభ్యు లు ఏ.ఎం.సి డాక్టర్ మధు, పిన్నమనేని రాధాకృష్ణ,నిమ్మగడ్డ తిలక్, కిలారి శ్రీనివాస్ బాబు,గాదెల అనిల్ కుమార్, వేజెండ్ల కిషోర్, కందుల సందీప్ కలిసి డివిజన్లో జరగబోయే వనభోజనం మహోత్సవముకు ఆహ్వానించారు.

## ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా గారికి తెలంగాణ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ కృతజ్ఞతలు తెలిపింది.

**తెలుగు వెలుగు/నవంబర్ 4.**

అసోసియేషన్ ప్రెసిడెంట్ ఐజాక్, జనరల్ సెక్రటరీ అజయ్ నేతృత్వంలోని జూనియర్ డాక్టర్ల బృందం, మంగళవారం మంత్రిని ఆయన నివాసంలో కలిశారు మెడికల్ పీజీ మేనేజ్మెంట్ కోటాలో 85 శాతం సీట్లను తెలంగాణ విద్యార్థులకు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నదని




జూడాలు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. తమ దశాబ్దకాల ఆకాంక్షను నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు ధన్యవాదాలు తెలిపారు. ఈ నిర్ణయంతో స్థానిక డాక్టర్లకు పీజీ సీట్లు పొందే అవకాశాలు పెరుగుతాయని, తద్వారా రాష్ట్రంలో స్పెషలిస్ట్ డాక్టర్ల సంఖ్య పెరుగుతుందని జూడాలు తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల బలోపేతానికి, నాణ్యమైన మెడికల్ విద్యను అందించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను జూడాలు అభినందించారు. ఇటీవలే ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పీజీ సీట్లు పెంచడం, టీచింగ్ ఫాకల్టీ నియామకం, జూనియర్ డాక్టర్లు - సీనియర్ రెసిడెంట్లకు స్టైఫండ్ 15 శాతం పెంచిన విషయాలను జూడాలు గుర్తు చేశారు. ప్రభుత్వం తీసుకున్న చర్యలతో కాలేజీల్లో సౌకర్యాలు పెరిగాయని, దీంతో ఇటీవల జరిగిన అసెస్మెంట్లో ఒక్క సీటును కూడా నేషనల్ మెడికల్ కమిషన్ తగ్గించలేదని జూడాలు గుర్తు చేశారు.

## ఆల్విన్ కాలనీలో శేరిలింగంపల్లి పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశం...




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ లోని అపోస్టొలిక్ ఫైర్ వర్షిప్ మినిస్ట్రీస్ చర్చిలో క్రిస్టియన్ సోదరుల ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై సభలో ప్రసంగించారు. క్రిస్టియన్ ఫెలోషిప్ సమావేశంలో పాస్టర్స్ అందరిని ఒకే వేదికమీద కలవడం ఆనందంగా ఉందని అన్నారు. విచ్చేసిన పాస్టర్లకు, సమావేశాన్ని ఏర్పాటుచేసిన నిర్వాహికులకు శుభాకాంక్షలు తెలియచేశారు.
ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పోశెట్టిగౌడ్, రాందాస్ గౌడ్, యాదగిరి, సంగమేష్, రాజుగౌడ్,పాస్టర్స్ శామ్యూల్ కోకిల, ఆర్.డి ప్రసాద్, టి.ఆర్.రాజు, ఎమ్. సత్యరాజు, నాగభూషణం, దేవదాస్, శామ్యూల్, ముకేశ్, కమలాకర్, జెర్మయ్య, నూతనబాబు, జాన్ ఆంథోనీ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం నవీన్ యాదవ్‌కే ఓటు వేయాలి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**తెలుగు వెలుగు జగిత్యాల జిల్లా నవంబర్ 5**

హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని యూసుఫ్‌గూడ ఎల్.ఎన్.నగర్‌లో బుధవారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దళిత నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఇది దొరల సర్కారు కాదు, ప్రజల సంక్షేమానికి అంకితమైన ప్రజా ప్రభుత్వం” అని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి వర్గం, ప్రతి కుటుంబం అభివృద్ధి ఫలాలు పొందుతున్నాయని తెలిపారు. మూడు సార్లు బీజేపీని, రెండు సార్లు బీఆర్ఎస్‌ను గెలిపించిన జూబ్లీహిల్స్ ప్రజలు, ఒక్కసారి ఆలోచించాలన్నారు. “పది ఏళ్లపాటు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం, మున్సిపల్ శాఖామంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. స్లమ్ ప్రాంతాల పరిస్థితి ఎంత దారుణంగా మారిందో ప్రజలే సాక్ష్యం



అన్నారు. ఇప్పుడా పార్టీ తిరిగి వస్తే ఏమి చేస్తుంది? అని మీరే ప్రశ్నించాలనీ ప్రజలకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్, బీజేపీ రెండూ కలిసి కాంగ్రెస్‌ను అడ్డుకోవడానికి కుట్రలు పన్ని చూస్తున్నాయని, ఎన్నికలో వారికి ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. ప్రజలే వారికి తగిన బుద్ధి చెప్పాలని అన కోరారు. అభివృద్ధి కి కేరాఫ్ “జూబ్లీహిల్స్:జూబ్లీహిల్స్ లో ఇప్పటివరకు దాదాపు రూ. 400 కోట్లతో మౌలిక వసతుల అభివృద్ధి పనులు చేపట్టాం. పేదలస్వప్నం ‘ఇందిరమ్మ ఇల్లు’ పథకాన్ని వేగవంతం చేసాం. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు గృహనిర్మాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ నియోజకవర్గానికి అధికంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించారని” గుర్తుచేశారు.

## నవీన్ యాదవ్ గెలుపుకై జూబ్లీహిల్స్ లో అశ్వరావుపేట వాసుల ప్రచారం






అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సారధ్యంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు జూపల్లి రమేష్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ గెలుపే లక్ష్యంగా అశ్వరావుపేట కాంగ్రెస్ నాయకులు విస్తృతం గా ప్రచారాలు నిర్వహిస్తున్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో రహమత్ నగర్ ప్రాంతానికి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. డోర్ టు డోర్ ప్రచారాన్ని నిర్వహిస్తున్న వీరికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ గెలుపు ఖాయమని వీరు ఆశావాహం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తుమ్మ రాంబాబు బండి చెన్నారెడ్డి మిండా హరిబాబు ఆకుల శ్రీను నార్లపాటి దివాకర్ కరీం నాగు నాగ కిషోర్ ముర్తుజ రహమత్ అశ్వరావుపేట ప్రాంతం నుండితదితరులు పాల్గొన్నారు

## జూబ్లీహిల్స్ లో మాగంటి సునీత భారీ మెజార్టీతో గెలుస్తుంది మాచర్ల భద్రయ్య


**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్**



జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత భారీ మెజార్టీతో గెలవబోతున్నారని ఆ పార్టీకి చెందిన సీనియర్ నేత మాచర్ల భద్రయ్య జోష్యం చెప్పారు జూబ్లీహిల్స్ లో ఎక్కడ చూసినా బి ఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని ఆడపిల్లను గెలిపించుకొని అక్కున చేర్చుకుంటామని హామీలు ఇస్తున్నారని పేర్కొన్నారు ఏ కాలనీలో చూసిన ఎక్కడికి వెళ్లినా సునీతను ప్రజలు విపరీతంగా ఆదరిస్తున్నారని తెలియపరిచారు గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజలను నయవంచన చేసిన విషయము మరువలేదని ఇచ్చిన హామీలు ఎక్కడ నెరవేర్చలేదని ప్రజలు మండిపడుతున్నారు ఈ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం ప్రజలు చెప్పబోతున్నారని వెల్లడించారు సునీత దాదాపు గెలుపు ఖాయమని మెజార్టీ కోసం తపన పడుతున్నారని వివరించారు ఏ మురికివాడలకు వెళ్లిన కాంగ్రెస్ పార్టీని దుమ్మెత్తి పోస్తున్నారని మళ్లీ ఏ మొహం పెట్టుకొని ప్రజల వద్దకు వచ్చి తిరుగుతున్నారని బహిరంగంగానే విమర్శిస్తున్నారు ఏది ఏమైనా తెలంగాణలో ఈ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం కాబోతున్నాయని స్పష్టం చేశారు

## కందగిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారిని ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ సతీమణి డాక్టర్ ప్రమీల దర్శించుకున్నారు.

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి డోర్నకల్ నియోజకవర్గం**





కురవి మండలం కందికొండ కందగిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారిని ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ సతీమణి డాక్టర్ ప్రమీల దర్శించుకున్నారు. దైవదర్శనం అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజల సుఖశాంతులు మరియు సమాజ అభివృద్ధి కోసం ప్రార్థించారు. ఆలయ పరిసరాలను పరిశీలించిన ఆమె, ఆలయ అభివృద్ధి పనులు, భక్తుల సౌకర్యాల విస్తరణకు సంబంధించి పూజారులతో వివరాలు తెలుసుకున్నారు. తదుపరి భక్తులతో సత్సంబాషణ జరిపి, వారి అభిప్రాయాలు తెలుసుకుని భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందించేందుకు ముందుకు వస్తానని తెలిపారు. సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళా సంఘ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, డాక్టర్ ప్రమీల సాదరంగా ఆహ్వానించారు. పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలుకుతూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. కందగిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసి, భక్తి పర్వదినంగా మారాయి.

తెలుగు-వెలుగు
గురువారం నవంబర్ 06 2025

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 5**
ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ రావుల రజిత మృతి చెందగా.., బుధవారం మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వారి నివాసానికి చేరుకొని, రజిత పార్ధివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం అదే గ్రామానికి చెందిన నాగవెళ్ళి అనిల్, మాచర్ల లక్ష్మయ్యలు మృతి చెందగా.., వేరువేరుగా వారి నివాసాలకు చేరుకొని, వారి పార్థివా దేహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయం లో మహా రుద్రాభిషేకం



**తెలుగు వెలుగువరంగల్ నవంబర్ 5**
శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయం ఆకారపు వారి గుడి స్టేషన్లో వరంగల్ కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని, బుధవారం దేవాలయంలో ఉదయం ఐదు గంటల నుంచి స్వామివారికి రుద్రాభిషేకాలు జరిగాయి భక్తులు శంభో శంకర అంటూ నినాదాలు చేస్తూ అభిషేకాలు చేస్తూ స్వామిని చూసి మురిసిపోయారు సాయంత్రం దీపాలంకరణ జరిగింది.సాయంత్రం ఆరు గంటల 30 నిమిషములకు ఆకాశదీపం అద్భుతంగా నిర్వహించారు. తరువాత ఉత్సవ మూర్తులకు పూజలు చేసి అద్భుతంగా జ్వాలాతోరణాన్ని నిర్వహించారు జ్వాలాతోరణం గుండా వేలాదిమంది భక్తులు నమశ్శివాయ అంటూ నినాదాలు చేస్తూ వెళ్లారు తర్వాత భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఇట్టి కార్యక్రమంలో ఆలయ ఈవో కిషన్ రావు ఎటువంటి భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కలుగజేశారు, ఆలయ ప్రధాన అర్చకులు లంకా శివకుమార్ ఆధ్వర్యంలో ఇట్టి కార్యక్రమం వైభవంగా జరిగింది. ఆలయ ఫౌండర్ ట్రస్టీం ఆకారపు హరీష్ స్వాతిదంపతులు జ్వాలాతోరణాన్ని వెలిగించి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో 27వ డివిజన్ కార్పొరేటర్ చింతకుల అనిల్ అనేకమంది భక్తులు అధిక సంఖ్యలో భక్తజనాలు పాల్గొని స్వామివారికి నిరాజనాలు అందజేశారు.

## వరద ముంపు ప్రాంతాలలోని సంతోషి మాత కాలని 450 కుటుంబలకు నిత్యావసర సరుకులు పంపిణి

» ముఖ్య అతిథిగా వరంగల్ గ్రేటర్ మున్సిపాలిటి కమీషనర్





**తెలుగు వెలుగు వరంగల్ నవంబర్ 5**
ఈరోజు వరంగల్ తూర్పు 28వ డివిజన్ లోని వరద ముంపు ప్రాంతాల్లోని సంతోష్ మాత కాలనీ 2 లో సుమారుగా 450 కుటుంబాలకు నిత్యవసర సరుకులు 16 రకాలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ గ్రేటర్ మున్సిపాలిటీ కమిషనర్ చేతుల మీదిగా పంపిణీ చేయడం జరిగినది. ఇట్టి సందర్భంగా గందే కల్పన నవీన్ కమిషనర్ తో డివిజన్లోని ఉన్నటువంటి ప్రధాన సమస్యల గురించి చర్చించగా కమిషనర్ సానుకూలంగా స్పందించడం జరిగినది. వారికి డివిజన్ కార్పొరేటర్ ధన్యవాదాలు తెలుపడం జరిగినది.అలాగే మార్వాడి సమాజ్ వారు వరదలు వచ్చినప్పుడు కాలనీ వాసులందరిని ఆశ్రమం కల్పించినందుకు వారికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత డివిజన్లోని సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో కొత్తపెల్లి రాజేష్,శంకర్ సింగ్, చకిలం సతీష్, బగల్ కళ్యాణ్, నరసింహారెడ్డి కనకాచారి బోయిని రవి,పొకల రాము పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ప్రాంతాల్లోని బోరబండ, ఎస్ఆర్టి నగర్ ప్రాంతాల్లో డోర్ టు డోర్ ఎన్నికల చేసిన ఎంపీ డా. కడియం కావ్య









» కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించండి
» వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 5**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వల్లాల నవీన్ యాదవ్ కు మద్దతుగా.., బుధవారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు ఆవశ్యతను కరపత్రాల ద్వారా వివరిస్తూ.. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సంక్షేమ ఫలాలను ప్రతి ఒక్కరికి అందాలంటే.. కాంగ్రెస్ గెలుపు కీలకమని, నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ.. దుకాణ సముదాయలతో పాటు గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ కావ్య మాట్లాడుతూ.. ప్రజా పాలన ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమపథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికి అందుతుందన్నారు. ఇప్పటికే ప్రజా పాలన ప్రభుత్వం లో సంక్షేమం గడపగడపకు చేరిందన్నారు. ఇదే అభివృద్ధి కొనసాగాలంటే కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలవాలి అన్నారు.నవీన్ యాదవ్ విద్యావంతుడు, స్థానికుడు, నిత్యం ప్రజల్లో ఉంటాడు. జూబ్లీహిల్స్ అభివృద్ధికి కట్టుబడి ఉన్న యువ నాయకుడు అని అతడిని గెలిపించడం జూబ్లీహిల్స్ భవిష్యత్ పురోగతికి అవసరం అని వరంగల్ ఎంపీ పిలుపునిచ్చారు. మహిళలతో, వృద్ధులతో ఆప్యాయంగా మాట్లాడిన ఎంపి డాక్టర్ కావ్య ప్రజలను కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, శ్రీమన్, విజయ శ్రీ రజాలి, యూత్ కాంగ్రెస్ నాయకులు, నాయకులు, జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ, జిల్లా నాయకురాలు గుంటి స్వప్న, రాష్ట్ర, జిల్లా మహిళా నాయకురాళ్ళు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

» కోర్టు తీర్పుల సాకుతో కొర్రీలు పెట్టడం సరికాదు
» ప్రభుత్వానికి గ్రేటర్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ విజ్ఞప్తి




**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 5**
కోర్టు తీర్పులతో సంబంధం లేకుండా జర్నలిస్టులకు ప్రభుత్వం వెంటనే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ విజ్ఞప్తి చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల ఇవ్వకపోవడం విచారకరమని పలువురు సీనియర్ జర్నలిస్టులు అన్నారు. బుధవారం హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభలో సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన సొసైటీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జర్నలిస్టుల ఇళ్ళ స్థలాలు, సుప్రీం కోర్టు తీర్పు, ప్రభుత్వ వైఖరి తదితర అంశాలపై చర్చించి పలు తీర్మానాలు చేశారు. గ్రేటర్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీకి స్థలం కేటాయించాలని సమావేశం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతూ తీర్మానించింది. ఈ సమావేశంలో సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య, సీనియర్ జర్నలిస్టులు షోయబుల్లా ఖాన్, సారంగపాణి, పులిపలుపుల ఆనందం, వల్లాల జగన్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య చాలా ఏళ్లుగా పెండింగ్ లో ఉందని,గత ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించకుండా తీరని అన్యాయం చేసిందని ధ్వజమెత్తారు. గ్రేటర్ సొసైటీలో ఉన్న దాదాపు 1350 మంది జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కోసం చాలా ఏళ్ళుగా ఎదురుచూస్తున్నారని, ఇంటి స్థలం పొందకుండానే చాలా మంది చనిపోతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, పలువురు మంత్రులను కలిసి పలుమార్లు విన్నవించినప్పటికీ స్థలం కేటాయింపునకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పును సాకుగా చూపుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా ప్రభుత్వం చేతులెత్తేసిందని అన్నారు. ప్రత్యామ్నాయ జీవోల ద్వారా జర్నలిస్టు సొసైటీలకు స్థలాలు ఇవ్వాలని వారు ముఖ్యమంత్రిని కోరారు. అంతకుముందు సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ నివేదిక సమర్పించారు. ఈ సమావేశంలో సీనియర్ జర్నలిస్టులు తీగవరపు శాంతి, నాగవాణి, సొసైటీ కోశాధికారి తన్నీరు శ్రీనివాస్, డైరెక్టర్లు యర్రమిల్లి రామారావు, భాస్కర్ రెడ్డి, గజ్జల వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో ఎంపీ, ఎమ్మెల్యే తో కలిసి పాల్గొన్న 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ - రజాలి







**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 5**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వల్లాల నవీన్ యాదవ్ కు మద్దతుగా.., బుధవారం వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి హనుమకొండ జిడబ్ల్యుఎంసీ 63వ డివిజన్ కార్పొరేటర్ విజయ్ శ్రీ - రజాలి డోర్ టు డోర్ ఎన్నికల ప్రచారం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గెలుపు ఆవశ్యతను కరపత్రాల ద్వారా వివరిస్తూ.. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సంక్షేమ ఫలాలను ప్రతి ఒక్కరికి అందాలంటే.. కాంగ్రెస్ గెలుపు కీలకమని, నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ.. దుకాణ సముదాయలతో పాటు గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ విజయ్ శ్రీ రజాలి మాట్లాడుతూ.. ప్రజా పాలన ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమపథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికి అందుతుందన్నారు. ప్రజా పాలన ప్రభుత్వంతో సంక్షేమం గడపగడపకు చేరిందన్నారు. ఇదే అభివృద్ధి కొనసాగాలంటే కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలవాలి అన్నారు. నవీన్ యాదవ్ విద్యావంతుడు, స్థానికుడు, నిత్యం ప్రజల్లో ఉంటాడు. జూబ్లీహిల్స్ అభివృద్ధికి కట్టుబడి ఉన్న యువ నాయకుడు అని అతడిని గెలిపించడం జూబ్లీహిల్స్ భవిష్యత్ పురోగతికి అవసరం అని విజయ శ్రీ రజాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శ్రీమన్, యూత్ కాంగ్రెస్ నాయకులు, నాయకులు, జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ, జిల్లా నాయకురాలు గుంటి స్వప్న, రాష్ట్ర, జిల్లా మహిళా నాయకురాళ్ళు, నసీం జః రహమతులిసా మేరీ వరంగల్ ఫిషరీస్ చైర్మన్ ప్రణయ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలోనే నిజమైన సంతృప్తి

» తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు అగిరి వెంకటేష్



**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 4**
సామాజిక సేవలోనే నిజమైన సంతృప్తి ఉంటుందని తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు అగిరి వెంకటేష్ అన్నారు. ఆర్య వైశ్య సంఘం ఇసామియాబజార్ అధ్యక్షుడు కల్వకుంట్ల శ్రీనివాస్ గుప్తా అధ్యక్షతన బుధవారం 'చేయుత' కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలకు నెలవారి పెన్షన్ తో పాటు నెల రోజులకు ఇంటికి సరిపడ కిరాణా సామాగ్రిని అందజేశారు. సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బెజుగం శ్రీధర్ శీతాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని 22 మందికి దుప్పట్లను అందజేశారు. ఆనంతరం అగిరి వెంకటేష్ మాట్లాడుతూ.. ఎంత సంపాదించినా రాని ఆనందం పేదరికంలో మగ్గుతున్న వారికి చేయూత అందించడంలో ఉంటుందన్నారు. ఆర్యవైశ్య సంఘం ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహించిన శ్రీనివాస్ గుప్తా భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గాదే మహేష్, నిఖిలేశ్వర్ కొక్కనడ, కొమిరిశెట్టి అనిల్, విప్పల అనిల్ కుమార్, యెర్రం లక్ష్మణ్, మహిళా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.


తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
గురువారం నవంబర్ 06 2025

# భక్తులకు అందించే ప్రసాదంలో నాణ్యతా లోపం

**- పులిహోరలో రంగు, రుచి వాసన లేదంటూ భక్తుల మండిపాటు**
**-కళ్యాణం చేయించుకున్న భక్తులకు రంగు మారిన పులిహోరను ఇచ్చిన వైనం**

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధిలో భాగంగా బాలాలయంగా రూపుదిద్దుకున్న శ్రీ భీమేశ్వర ఆలయంలో కళ్యాణం చేయించుకున్న భక్తులకు అందించే పులిహోరలో ఆలయ అధికారులు నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని భక్తులు తీవ్రంగా మండిపడుతున్నారు. బుధవారం రాజన్న ఆలయ ఉచిత అన్నదాన సత్రం పైన ఏర్పాటుచేసిన కళ్యాణ వేదికలో స్వామి వారి కళ్యాణం చేయించుకున్న భక్తులకు దేవాలయం తరఫున పులిహోర, సిరా తదితర వస్తువులు అందించడం ఆనవాయితీగా వస్తోంది. అందులో భాగంగా 1500 రూపాయల టికెట్ తీసుకొని కళ్యాణం చేయించుకున్న భక్తులకు అందించిన పులిహోరలో రంగు, రుచి వాసన లేదంటూ, పూర్తిగా తెలుపు రంగులో ఉన్న పులిహోరను అందించారని






భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవాలయ అభివృద్ధి పేరిట స్వామి వారి ప్రసాదాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం ఏమేరకు సబబని పలు హిందూ సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. ఈ విషయమై ఆలయ గోదాం ఏఈఓ బ్రహ్మన్న గారి శ్రీనివాస్ ను వివరణ కోరగా పులిహోరను తయారు చేసే అర్చకులు పోపు, తదితర వస్తువులు వేసి పూర్తిగా కలపకపోవడంతో పులిహోర తెల్లగా ఉందని భక్తులకు జరిగిన అసౌకర్యానికి చింతిస్తున్నామని, మున్ముందు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకుంటామని తెలిపారు.

# కీ: శే : తన్నీరు సత్యనారాయణ రావు దశ దిన కర్మ లో పాల్గొన్న జమ్మికుంట బీఆర్ఎస్ నాయకులు



**తెలుగు వెలుగు ప్రతినిధి సిద్దిపేట నవంబర్ 5**
సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు తండ్రి కీ,శే తన్నీరు సత్యనారాయణరావు దశ దిన కర్మలో పాల్గొని నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర సహకార సంఘాల & జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు ..వీరితో పాటు కేడీసీసి బ్యాంకు వైస్ చైర్మన్ పింగిళి రమేష్ ,జమ్మికుంట సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్ ,మాజీ ఎంపీపి మమతా-ప్రసాద్ ,జమ్మికుంట మాజీ కౌన్సిలర్ పొనగంటి రాము ,బిజిగిరి మాజీ ఎం పి టీ సి& కో ఆప్షన్ మెంబర్ ఎం డీ రఫీ ,బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మనోహర్ రావు ,సామ్రాజ్యం నివాళులు అర్పించారు..

# కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలో పాల్గొన్న

**- దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు**



**తెలుగు వెలుగు ప్రతినిధి ఇల్లందకుంట నవంబర్ 5**
కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల కేంద్రంలో స్వయంభు శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో శివునికి విష్ణువు కు ప్రీతికరమైన ఈ రోజు కావున ఈ కార్తిక దీపాలను వెలిగించడం వల్ల తెలిసి తెలియక చేసిన తప్పులు హరిస్తాయని ఈ పండుగను శుభదినంగా జరుపుకుంటాం అలాంటి ఈ వెలుగు దివ్వెల కార్తీక పౌర్ణమి మీ ఇంటి లోగిళ్ళని కార్తీక దీపపు కాంతులతో వెలుగు నింపాలని ఆనంద కాంతులు ప్రతి కుటుంబం, ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపాలని ప్రజలందరికీ కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేసి ఆ దేవదేవుని ఆశీస్సులు ప్రజలపై ఉండాలని కోరుకున్న మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు ఈరోజు శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో అభిషేకాలు అర్చనలు చేసిన తదనంతరం దేవస్థానంలో వచ్చినటువంటి భక్తులకు, ప్రజలకు పులిహోర,లడ్డును ప్రసాదంగా ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఈవో సుధాకర్ ధర్మకర్త రామ్ రెడ్డి ఆలయ అర్చకులు వంశీదరాచార్యులు, నవీన్ ఆలయ అధికారులు మోహన్, మల్లారెడ్డి, గుణసాగర్,రమేష్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గురు గోవింద్ సింగ్ భారతీయ సంస్కృతి కోసం చేసిన సేవలు మరువలేనివి.

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 5**
సిక్కుల మొదటి గురువు గురునానక్ దేవ్ నుంచి పదవ గురువు గురు గోవింద్ సింగ్ వరకు ప్రతి ఒక్కరూ సమాజ హితం, ధర్మ స్థాపన రక్షణ కోసం పనిచేశారని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ తెలంగాణ ప్రాంత కార్యకారిణి సభ్యులు బూర్ల దక్షిణామూర్తి తెలిపారు. గురు గోవింద్ సింగ్ జయంతిని పురస్కరించుకొని బుధవారం రోజున ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ్ బాధ్యులు పట్టణంలోని గురుద్వారాను సందర్శించి , ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బూర్ల దక్షిణామూర్తి మాట్లాడుతూ సిక్కు గురువుల బోధనలన్నీ దేశ హితం కోసం కొనసాగాయన్నారు. సిక్కుల తొమ్మిదవ గురువు గురు తేగ్ బహదూర్ మత స్వేచ్ఛ కోసం అమరులయ్యారని తెలిపారు. ముఖ్యంగా



పదవ గురువు గురు గోవింద్ సింగ్ బోధనలు ధైర్యం , సమానత్వం , నిస్వార్థ సేవల కోసం కొనసాగాయని ఆయన కొనియాడారు. గురు ప్రతి గోవింద్ సింగ్ భారతీయ సంస్కృతి , వారసత్వానికి, ధర్మ రక్షణ కోసం చేసిన సేవలు మరువలేనివన్నారు. గురు గోవింద సింగ్ ను సిక్కు మత నాయకుడిగా మాత్రమే కాకుండా భారతదేశ గొప్ప యోధుడిగా కీర్తించబడ్డారన్నారు. ముఖ్యంగా గురు గోవింద్ ను భారతీయ ఆధ్యాత్మిక నాయకుడిగా , భారతీయ సంస్కృతిలో ఒక భాగంగా ఆయనను చూస్తారని తెలిపారు. గురు గోవింద సింగ్ జీవితం అనేక విషయాలలో ఎంతోమందికి స్ఫూర్తినిస్తుందని తెలిపారు. గురుద్వారా సందర్శించిన వారిలో ఆర్ఎస్ఎస్ బాధ్యులు రాజశేఖర్ జి , సుధాకర్ జి , బాల రాజ్ జి, భానుజీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్తీక పౌర్ణమి దేవ యజ్ఞం.

**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 5**
కరీనగరంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో కార్తీక పౌర్ణమి సందర్భంగా దేవ యజ్ఞం ఘనంగా జరిగింది.
తణుకు మహేష్ ,బూత్కూరి సతీష్-సౌజన్య దీపిక, కర్నాటి శంకర్- సారిక, కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డా . ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్ యజ్ఞం లో పాల్గొనగా శ్రీ శంకర్ ఆర్యన్ యజ్ఞం గావించారు.
యజ్ఞం అంతిమ లక్ష్యం దేవతలకు తృప్తి కలిగించడమే వారిని మెప్పించడమే సాధారణంగా యజ్ఞం అనేది అగ్నివద్ద వేదమంత్రాల సహితంగా జరుగుతుందని పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు.
ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, ఎలగందుల సత్యనారాయణ, మేచినేని దేవేందర్ రావు, గట్టు శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, గోలి పూర్ణచందర్, కొత్తూరి ముకుందం, గట్టు రాం ప్రసాద్, నడిపెల్లి దీన్ దయాల్ రావు, అప్పిడి వకుళాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి సెంటర్లను త్వరగా ప్రారంభించాలి గత వర్షానికి తడిసిన వరి ధాన్యం

**- ఐకెపి కొనుగోలు కేంద్రాల్లో మొలకలుతున్న వారి ధాన్యాన్ని**
**- రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలి**
**- మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్ దాస్ రాధా మల్లేష్ గౌడ్**

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట నవంబర్ 5**
మెదక్ జిల్లా నర్సాపూర్ అసెంబ్లీ బిజెపి కార్యాలయంలో బుధవారం నాడు మెదక్ బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .తెలంగాణలో మొన్నటి వరకు అకాల వర్షాలకు రైతుల వరిపంట నేలకొరకడం జరిగిందని






ఇప్పటికీ కూడా ఎక్కడా ఐకెపి సెంటర్లు సరిగ్గా ప్రారంభించ కాకపోవడం ఎండబెట్టుకున్న పంటను కొనుగోలు ఆలస్యం కావడంతో ధాన్యం మొలకెత్తడం వంటివి జరగకముందే ఐకెపి సెంటర్ల కొనుగోలు ప్రారంభం చెయ్యాలి.భారత ప్రధాని నరేంద్ర మోడీ రైతులకు అండగా నిలుస్తున్నారు వారికోసం ఎన్నో కార్యక్రమాలని ముందుకు తీసుకొచ్చారు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రైతుల గురించి ఆలోచించి వారు పండించిన పంటను కొనుగోలు ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని బిజెపి మెదక్ జిల్లా తరఫున తెలియజేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ ఓబీసీ ఉపాధ్యక్షుడు పాపగారి రమేష్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘసాని సురేష్,జిల్లా ఉపాధ్యక్షులు నారాయణరెడ్డి జిల్లా కార్యదర్శి బాదే బాలరాజు,బిజెపి నాయకులు రాజు,కృష్ణ,గుండం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రసరమ్య భరితంగా దీపోత్సవ వేడుకలు



**జహీరాబాద్, తెలుగు వెలుగు ప్రతినిధి,నవంబర్ 5:**
జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో బుధవారం నాడు పట్టణంలోని మహేశ్వరి భవన్ లో జరిగిన దేవ దీపావళి, దామోదర దీపోత్సవ ముగింపు వేడుకలు రసరమ్య భరితంగా జరిగాయి. గత నెల రోజులుగా దీపారాధన జరిగిన నేపథ్యంలో బుధవారం నాడు పెద్ద ఎత్తున భక్త బృందం పాల్గొని వైభవంగా వేడుక్షలు నిర్వహించారు. 1008 దీపాలతో దామోదర భగవానుని అలంకరించి తులసి పూజ, హారతి కార్యక్రమం జరిపారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా కంది హరేకృష్ణ టెంపుల్ బాధ్యులు విభిషణ్ ప్రభుజీ, సాక్షి గోపాల్ ప్రభుజీ, ప్రిన్స్ హుక్ ప్రభుజీ, చక్రధర్ ప్రభుజీ తదితరులు కీర్తనలు ఆలపించారు. కీర్తనలకు అనుగుణంగా భక్తులు ఆనంద భరితంగా నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా గత నెల రోజులుగా సేవలందించిన పలువురు భక్తులకు ప్రోత్సాహకాలు అందజేశారు.



# ప్రపంచ మధుమేహ అవగాహన ఉచిత యోగా తరగతులు .

**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్5**
లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320జి, పతాంజలి యోగా సమితి కరీంనగర్ , కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ మధుమేహ అవగాహన నెల సందర్భంగా ఉచిత డయాబెటిక్ యోగా తరగతులు నిర్వహిస్తున్నాయి.ఈ కార్యక్రమం నవంబర్ 2 నుండి 15 వరకు ప్రతి రోజు ఉదయం 6.00 నుండి 7.30 గంటల వరకు ఆస్ట్రా కన్వెన్షన్ హాల్, పోలీస్ హెడ్‌క్వార్టర్స్, కరీంనగర్ లో జరుగుతోంది.
కార్యక్రమం 5వ రోజు విజయవంతంగా సాగగా, పాల్గొన్నవారు మధుమేహ నియంత్రణకు ఉపయోగపడే ప్రత్యేక యోగా ఆసనాలను ముత్యాల రమేశ్ యోగ మాస్టారు సారథ్యంలో అభ్యసించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ వంశీ కృష్ణ మధుమేహ వ్యాధి సమస్యలు, జాగ్రత్తలు , ఆహార అలవాట్ల ప్రాముఖ్యతపై విలువైన సూచనలు చేస్తూ మాట్లాడుతూ
యోగానే మధుమేహానికి సహజమైన ఉత్తమ వైద్యమనీ ,ప్రతి కాలనీలో ప్రతిరోజూ యోగా చేయడం ఒక యజ్ఞంలా అలవాటు చేసుకోవాలనీ ,ప్రతి సంవత్సరం



గణేశ్ చతుర్థి ఎలా ప్రతి కాలనీ జరుపుకుంటుందో, అలాగే యోగాను కూడా ప్రతిరోజూ ఆచరించడం మన సమాజానికి, యువతకు ఎంతో మేలును చేకూరుస్తుంది అని పేర్కొన్నారు.
ఆహార అలవాట్లపై సూచనలు చేస్తూ
నాణ్యమైన ఆహారం తీసుకోవాలనీ,
ఉదయం భారీ బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్నం మోస్తరు లంచ్, రాత్రి తేలికపాటి డిన్నర్ తీసుకోనీ,
ఫ్రై ఫుడ్స్, ఆల్కహాల్, కూల్‌డ్రింక్స్, టీ, కాఫీ, స్వీట్స్ వంటివి మానుకోవాలనీ,
సీజనల్ పండ్లు కొద్దిగా మాత్రమే తీసుకోవాలనీ,
సమయానికి భోజనం చేయడం, రాత్రి ఆలస్యంగా తినకపోవడం ఎంతో అవసరం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పూర్వపు మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ హెచ్ రాజి రెడ్డి, కోర్డినేటర్స్ వుటుకూరి రాధా కృష్ణ రెడ్డి, ఇ రమేశ్, సింగమ రాజు జోన్ చైర్మన్ బద్దం మల్లా రెడ్డి, పోలీస్ సిబ్బంది, క్లబ్ సభ్యులు , ప్రజలు పాల్గొన్నారు.

తెలుగు-వెలుగు

గురువారం నవంబర్ 06 2025

# తెలంగాణ భవిష్యత్తును నిర్దేశించే ఎన్నికలు

### బైక్ ర్యాలీ సందర్భంగా బోరబండలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్/జూబ్లీహిల్స్ నవంబర్ 5 తెలుగు వెలుగు**

ఈ నెల 11వ తేదీన జరగబోయే ఎన్నికలు కేవలం సాధారణ ఎన్నికలు కావు. ఇవి మన జూబ్లీహిల్స్ భవిష్యత్తును, తెలంగాణ భవిష్యత్తును నిర్దేశించే ఎన్నికలు! మార్పు కోసం మనం వేయబోయే ఓటు ఇది!అని స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి తెలంగాణలో కానీ, ఈ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కానీ బీజేపీ గెలవలేదని ఇక్కడ పాలించిన కాంగ్రెస్ పార్టీ, ఆ తర్వాత వచ్చిన బీఆర్ఎస్ పార్టీ... ఈ రెండు పార్టీలు మన నియోజకవర్గాన్ని వెనుకబాటుకు గురి చేశారని చెప్పారు తెలంగాణ కోసం బీజేపీ పోరాడింది. కానీ, రాష్ట్రం వచ్చిన తర్వాత పదేళ్లపాటు కేసీఆర్ పాలించారు. ఆయన తెలంగాణ ప్రజలను బానిసలుగా చూశారు.తెలంగాణను బంగారం చేస్తానని చెప్పి, ఆయన తన కుటుంబాన్ని మాత్రమే బంగారం చేసుకున్నారు.ఉద్యోగాలు వస్తాయని ఎన్నో పోరాటాలు చేసి తెలంగాణ తెచ్చుకుంటే, కేసీఆర్ గారు మాత్రం తన ఇంట్లో మాత్రమే ఉద్యోగాలు ఇచ్చుకున్నారు. తెలంగాణ బిడ్డలకు ఉద్యోగాలు రాలేదని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తానని చెప్పి పదేళ్లపాటు ప్రజలను మోసం చేశారు, కానీ వారి కుటుంబం మాత్రం విలాసవంతమైన ఫామ్ హౌస్‌లను కట్టుకుంది.ఇన్ని దుర్మార్గాలు చేసిన బీఆర్ఎస్ పార్టీని ప్రజలు ఓడించారని కానీ, ఆ మార్పు ఫలితాన్ని ఇవ్వలేదు. బీఆర్ఎస్ జెండా పోయి కాంగ్రెస్ జెండా వచ్చింది. కేసీఆర్ పోయి రేవంత్ రెడ్డి వచ్చారు. కానీ, తెలంగాణ ప్రజల జీవితాల్లో మాత్రం ఏమాత్రం మార్పు రాలేదని అరొపించారు మరి ఏ ముఖం పెట్టుకొని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నేతలు జూబ్లీహిల్స్ ప్రజలను ఓట్లు అడుగుతున్నారు?కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా ఒక్క హామీనైనా నెరవేర్చిందా?మహిళలకు ఇస్తామన్న నెలకు ?2,500 ఎక్కడ పోయాయి?మహిళలకు పావులా వడ్డీ, తులం బంగారం ఏమైంది?విద్యార్థులకు ఉచిత స్కూటీలు ఏమయ్యాయి?నిరుద్యోగ యువతకు ప్రకటించిన నెలకు ?4,000 భృతి ఎక్కడ మాయమైంది?విద్యార్థులకు విద్యా భరోసా కార్డు, పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవన్నీ ఏమయ్యాయి?దళిత కుటుంబానికి ?12 లక్షలు ఇస్తామన్నారు, ఇచ్చారా?బీసీ సంక్షేమానికి కేటాయించిన లక్ష కోట్లు ఏమయ్యాయి?ఏ ఒక్క హామీని కూడా కాంగ్రెస్ పార్టీ నెరవేర్చలేదు. ఇన్ని హామీలు ఇవ్వకుండా, ఏ ముఖం పెట్టుకొని మళ్లీ ఓట్లు అడుగుతారు?కేటీఆర్ గారు మున్సిపల్ మంత్రిగా ఉండి ఏం చేశారు? ఈరోజు జూబ్లీహిల్స్ కాలనీలలో మురుగునీరు ఏరులై పారుతోంది! కాంగ్రెస్ హామీలన్నీ బూటకమే. ఎందుకు కొత్త పెన్షన్లు ఇవ్వట్లేదు? ముస్లింలు కాంగ్రెస్ పార్టీకి "ఈజ్జత్" అంటారు. మరి హిందువుల ఈజ్జత్ కాదా? హిందువులకు గౌరవం లేదా?ఈరోజు ఎర్రగడ్డలో కబ్రిస్తాన్ కోసం స్థలం ఇవ్వాలని చూశారు. కానీ బంజారాహిల్స్‌లో 50 గజాల్లో ఉన్న పెద్దమ్మ తల్లి గుడిని కూల్చేశారనిహిందువులపై దాడులు జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. మజ్లిస్ పార్టీని రేవంత్ రెడ్డి భుజాన వేసుకుని తిరుగుతున్నారు. మజ్లిస్ నేతలు కాంగ్రెస్ తరపున ప్రచారం చేస్తున్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి మజ్లిస్ పార్టీ కొమ్ము కాస్తుందని విమర్శించారు భారత ప్రధాని నరేంద్ర మోడీ గారికి దేశంలో భారతీయ బిడ్డలందరూ సమానమే. కానీ కాంగ్రెస్ పార్టీ నేతలు, రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ... వీరంతా భారత సైనికులకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. రేవంత్ రెడ్డి భారత సైనికులను అవమానిస్తూ పాకిస్తాన్‌కు అనుకూలంగా మాట్లాడారు. దేశ భద్రతను, సైనికుల గౌరవాన్ని పట్టించుకోని పార్టీలు మనకు అవసరమా?అభివృద్ధికి ఇచ్చి ఓట్లు వేయించుకోవాలని చూస్తున్నారు. కానీ, జూబ్లీహిల్స్ బిడ్డలు డబ్బులకు, ప్రలోభాలకు లొంగరు. మన ఆత్మ గౌరవాన్ని, మన భవిష్యత్తును డబ్బుతో కొనలేరు!జూబ్లీహిల్స్‌ను అభివృద్ధి చేయాలంటే, అది కేవలం బీజేపీతోనే సాధ్యం.మనం అభివృద్ధిని కోరుకుందాం. మనం నిజమైన మార్పును కోరుకుందాం.నరేంద్ర మోడీ గారి నాయకత్వాన్ని బలపరుస్తూ, బీజేపీకి ఓటు వేయాలని కోరుతున్నారని చెప్పారు

## ఓటు వేసేందుకు...

### 12 ప్రత్యామ్నాయ ఫోటో గుర్తింపు కార్డులు ఇవే!
### - జిహెచ్ఎంసి కమిషనర్ , జిల్లా ఎన్నికల అధికారి ఆర్ వి కర్ణన్

**జీహెచ్ఎంసీ 05, నవంబర్ తెలుగు వెలుగు**

నవంబర్ 11వ తేదీన జరగనున్న జూబ్లీ హిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక పోలింగ్ లో ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఓటరు జాబితలో పేరుండి ...
ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు) కాకుండా ఈ క్రింద చూపిన 12 ప్రత్యామ్నాయ ఫోటో ఐడి లలో దేనినైనా ఒకటి పోలింగ్ సిబ్బందికి చూపి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చునని జిహెచ్ఎంసి కమిషనర్ , జిల్లా ఎన్నికల అధికారి ఆర్ వి కర్ణన్ తెలిపారు.ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేసారు. ఆధార్, ఉపాధిహామీ జాబ్ కార్డు, బ్యాంకు, తపాల కార్యాలయం జారీ చేసినఫొటోతో కూడిన పాస్ బుక్, కేంద్ర కార్మికశాఖ జారీచేసిన ఆరోగ్యబీమా స్మార్ట్ కార్డు లేదా ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, నేషనల్ పాపులేషన్ రిజిస్టర్(ఎన్ఎఐ) కింద రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సెస్ కమిషనర్ ఇండియా(%=+×%) జారీ చేసిన స్మార్ట్ కార్డు, భారతీయ పాస్ పోర్ట్, ఫొటోతో కూడిన పెన్షన్ పత్రాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, పీఎస్ యూలు, పబ్లిక్ లిమిటెడ్‌కంపెనీలు జారీ చేసిన ఉద్యోగ గుర్తింపు కార్డులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు జారీ చేసిన అధికారిక గుర్తింపు కార్డులు, కేంద్ర సామాజిక న్యాయ సాధికారతమంత్రిత్వ శాఖ జారీ చేసిన యూనిక్ డిజేబుల్ గుర్తింపు కార్డు (యూడీఐడీ)లు కలిగి ఉండాలనీ జిల్లా ఎన్నికల అధికారి చెప్పారు.ఓటరు జాబితాలో పేరు ఉండి ఓటరు గుర్తింపు కార్డు లేకున్నా.... ఈ 12 ఫోటో కార్డులో ఏ గుర్తింపు కార్డు ఉన్న ఓటు వేయవచ్చునని జిహెచ్ఎంసి కమిషనర్ , జిల్లా ఎన్నికల అధికారి ఆర్ వి కర్ణన్ తెలిపారు.ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్ గుర్తింపు కార్డు కాదు పోలింగ్ కేంద్రం వివరాలు తెలియజేసేందుకు మాత్రమే ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్ లను ఓటర్లకు పంపిణీ చేశామని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్ గుర్తింపు కార్డు కాదు అని స్పష్టం చేశారు.ఓటు వేసే సమయంలో ఓటర్లు ఎపిక్ కార్డ్ కానీ, అది లేకుంటే ఈసీఐ సూచించిన 12 ప్రత్యామ్నాయ ఫోటో ఐడి కార్డులలో ఏదో ఒకటి తప్పనిసరిగా తీసుకుని వస్తేనే ఓటు హక్కు వినియోగించుకోవచ్చునని పేర్కొన్నారు.

## టీ-హబ్ స్థాపనతో హైదరాబాద్ స్టార్టప్ రాజధానిగా ఎదిగింది బి కేటీఆర్

**హైదరాబాద్ నవంబర్ 5 తెలుగు వెలుగు**

హైదరాబాద్ స్టార్టప్ క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా టీ-హబ్ మార్చింది.టీ-హబ్ ఏర్పాటు ఐటీ శాఖ మంత్రిగా తాను చేసిన ఇష్టమైన కార్యక్రమాల్లో ఒకటి అన్న కేటీఆర్.టీ-హబ్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా అభినందనలు తెలిపిన కేటీఆర్.నవంబర్ 5, 2015, టీ-హబ్ స్థాపన దినోత్సవాన్ని పురస్కరించుకొని కేటీఆర్ గారు టీ-హబ్ వలన ఇది భారతదేశంలోని స్టార్టప్ ఎకోసిస్టమ్‌లో అగ్రగామిగా తెలంగాణ ఎదగడానికి పునాది వేసిందన్నారు. కేసీఆర్ గారి దూరదృష్టి గల నాయకత్వంలో, మేము ఒక సమగ్రమైన ఆవిష్కరణల వ్యవస్థను (ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్‌ను) నిర్మించామని, ఇది హైదరాబాద్‌ను భారతదేశపు స్టార్టప్ రాజధానిగా మార్చిందని కేటీఆర్ అన్నారు.ఒక సమగ్రమైన ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్‌ను ఏర్పాటు చేసే లక్ష్యంతో తాము చేపట్టిన విజన్‌లో టీ-హబ్ కేవలం మొదటి అడుగు మాత్రమే అని, దాని తర్వాత వీ-హబ్ , తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్ , టీ-వర్క్స్ , తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ , ఎమర్జింగ్ టెక్నాలజీస్ వింగ్, మరియు రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ సర్కిల్ ఆఫ్ హైదరాబాద్ వంటి సంస్థలను ఏర్పాటు చేసినట్లు కేటీఆర్ తెలిపారు. ఇవన్నీ తెలంగాణ ఇన్నోవేషన్ వ్యవస్థను సాటిలేనిదిగా తయారుచేశాయన్నారు. టీ-హబ్ ఏర్పాటు రోజున రతన్ టాటా గారు 'టీ-హబ్ ఆధునిక భారతదేశ ముఖచిత్రంగా నిలుస్తుంది' అని చెప్పిన మాటలను కేటీఆర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఒక విశాలమైన, విస్తృతమైన విజన్ పునాదిగా... ఒక చిన్న ఇంక్యుబేటర్‌గా ప్రారంభమై, ప్రస్తుత స్థాయికి టీ-హబ్ ఎదగడం ఒక గొప్ప ప్రయాణం అన్నారు. గత దశాబ్దంలో టీ-హబ్ సాధించిన విజయం ఐటీ మంత్రిగా తనకు అత్యంత గర్వించదగిన క్షణాలలో ఒకటి అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. అనేక ఆవిష్కరణలను నడిపిస్తూ, వందలాది టెక్ స్టార్టప్‌లు వాటి పూర్తి సామర్థ్యాన్ని చేరుకోవడానికి స్ఫూర్తిని, బలాన్ని ఇస్తున్న టీ-హబ్‌ను, దాని ప్రస్థానాన్ని అభినందిస్తున్నట్లు కేటీఆర్ తెలిపారు.

## యూసుఫ్ గూడాలోఎన్నికల ప్రచారం

### మంత్రి పొన్నం ప్రభాకర్..

**హైదరాబాద్/ జూబ్లీహిల్స్ నవంబర్ 5 తెలుగు వెలుగు**



జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని యూసుఫ్ గూడా డివిజన్ శ్రీ కృష్ణ నగర్ లో బుధవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్..యూసఫ్ గూడా డివిజన్ లోని వెంకటగిరి వాటర్ , కృష్ణ నగర్ బి - బ్లాక్ , యూసుఫ్ గూడ చెక్ పోస్ట్ వరకు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, శివసేన రెడ్డి స్థానిక నాయకులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు..
ఒక్కో ఓటరు తో ఆప్యాయంగా మాట్లాడుతూ నవీన్ యాదవ్ కు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు..అనంతరం యూసుఫ్ గూడా డివిజన్ లోని శ్రీ కృష్ణ నగర్ లో స్థానిక నాయకులతో కలిసి పిల్లి పద్మ ఆంజనేయులు యాదవ్ నివాసంలో ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం లబ్ధిదారుల ఇంట్లో మంత్రి పొన్నం ప్రభాకర్ ,ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, శివసేన రెడ్డి భోజనం చేశారు..ప్రభుత్వం నుండి అందిస్తున్న సన్న బియ్యం వస్తున్నాయా అని లబ్ధిదారులతో మాట్లాడారు..గతంలో రేషన్ ద్వారా వచ్చే బియ్యం తినలేకుండా ఉండేవని.. ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం చాలా బాగున్నాయన్న ఇంటి యజమాని..తాము చాల సంవత్సరాలుగా రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్నామని ప్రభుత్వం రాగానే రేషన్ కార్డులు పంపిణీ చేసిందని సంతోషాన్ని వ్యక్తం చేసిన ఇంటి యజమాని పిల్లి పద్మ ..ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందని ,200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తుందని, ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తుందని,మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు మంజూరు చేస్తుందని వెల్లడించారు..సన్న బియ్యం వడ్డించి భోజనానికి ఆహ్వానించిన పిల్లి పద్మ కు ధన్యవాదాలు తెలిపారు..

## 18 కరాటే కాంపిటీషన్ లో పాల్గొన్న ఓల్డ్ సిటీ కిషన్ బాగ్ కు చెందిన12 యేండ్ల సబ మహీన్

**హైదరాబాద్ నవంబర్ 5 తెలుగు వెలుగు**




మహారాష్ట్ర, రాజస్థాన్ రాష్ట్రాల్లో కరాటే పోటీలో పాల్గొని గోల్డ్ మెడల్స్ సాధించిన సభ మహీన్ గోల్డ్ మెడల్ సాధించిన సభ మొహీం ను అభినందించిన కేటీఆర్.భవిష్యత్తు లో ఒలంపిక్స్ లో ఆడాలని ఆకాంక్షించిన అని భవిష్యత్తు లో సభ మహీన్ కు అన్ని విధాలుగా అండగా ఉంటాం అని భరోసా ఇచ్చిన కేటీఆర్ వచ్చే డిసెంబర్ నెలలో దుబాయ్ లో జరిగే అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలకు ఆర్థిక సహాయం అందజేస్తానని కేటీఆర్ హామీ.కేటీఆర్ తోపాటు మాజీ మంత్రి శ్రీనివాస్ యాదవ్,మాజీ స్పోర్ట్స్ చైర్మన్ అల్లిపురం వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారుసభ మొహీం కరాటే క్రీడాకారిణికేటీఆర్ కలవడం గర్వంగా ఉంది.తెలంగాణ తరుపున గోల్డ్ మెడల్ సాధించిన నాకు కేటీఆర్ అభినందించడం సంతోషంగా ఉందఅని అన్నారు

## జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం నవీన్ యాదవ్‌కే ఓటు వేయాలి -మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**హైదరాబాద్/ జూబ్లీహిల్స్ నవంబర్ 5 తెలుగు వెలుగు**

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని యూసుఫ్‌గూడ ఎల్.ఎన్.నగర్‌లో బుధవారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బుధవారం దళిత నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ"ఇది దొరల సర్కారు కాదు, ప్రజల సంక్షేమానికి అంకితమైన ప్రజా ప్రభుత్వం" అని స్పష్టం చేశారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి వర్గం, ప్రతి కుటుంబం అభివృద్ధి ఫలాలు పొందుతున్నాయని తెలిపారు.మూడు సార్లు బీజేపీని, రెండు సార్లు బీఆర్ఎస్‌ను గెలిపించిన జూబ్లీహిల్స్ ప్రజలు, ఒక్కసారి ఆలోచించాలన్నారు."పది ఏళ్లపాటు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం, మున్సిపల్ శాఖామంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. స్లమ్ ప్రాంతాల పరిస్థితి ఎంత దారుణంగా మారిందో ప్రజలే సాక్ష్యం అన్నారు.ఇప్పుడా పార్టీ తిరిగి వస్తే ఏమి చేస్తుంది? అని మీరే ప్రశ్నించాలనీ ప్రజలకు పిలుపునిచ్చారు.బీఆర్ఎస్, బీజేపీ రెండూ కలిసి కాంగ్రెస్‌ను అడ్డుకోవడానికి కుట్రలు పన్ని చూస్తున్నాయని, ఎన్నికలో వారికి ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు.ప్రజలే వారికి తగిన బుద్ధి చెప్పాలని అన కోరారు.అభివృద్ధి కి కేరాఫ్ "జూబ్లీహిల్స్ జూబ్లీహిల్స్ లో ఇప్పటివరకు దాదాపు రూ.400 కోట్లతో మౌలిక వసతుల అభివృద్ధి పనులు చేపట్టాం.పేదలస్వప్నం 'ఇందిరమ్మ ఇల్లు' పథకాన్ని వేగవంతం చేసాం.సీఎం రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు గృహనిర్మాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ నియోజకవర్గానికి అధికంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించారని" గుర్తుచేశారు.అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు అందించే దిశగా చర్యలు జరుగుతున్నాయని వివరించారు.మహిళల స్వయం సహాయక సంఘాల బలోపేతంతో ఆర్థిక స్వావలంబనను కల్పిస్తున్నామని తెలిపారు."బీఆర్ఎస్ పాలనలో ప్రజలు అనుభవించిన అవినీతి, అహంకారం ఇక మళ్లీ తిరిగి రావు.మా కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం, నిబద్ధత, అభివృద్ధి అనే మూడు స్తంభాలపై నిలుస్తుంది" అని అన్నారు."జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజలే న్యాయనిర్ణేతలు. అభివృద్ధికి ఓటేయండి - విధ్వంసానికి కాదు.నవీన్ యాదవ్ విజయం అంటే ప్రజల గెలుపు." అని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో

### సోమాజిగూడ డివిజన్‌లో పర్యటించిన మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**(హైదరాబాద్, నవంబర్ 5 తెలుగు వెలుగు**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమాజిగూడ డివిజన్‌లో రాష్ట్ర మంత్రులు దుద్దిల్ల శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, మైనంపల్లి హనుమంతరావు తదితరులు స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి మంగళవారం ఉదయం శ్రీనగర్ పార్క్, డి%-%పార్క్ పరిసరాల్లో పర్యటించారు.పార్కుల్లో వ్యాయామం చేస్తున్న ప్రజలను, వాకర్స్ అసోసియేషన్ సభ్యులను, కాలనీ వాసులను కలుసుకుని జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ నవీన్ యాదవ్ గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మంత్రులు కోరారు.వాకర్స్ అసోసియేషన్‌తో చర్చించిన ముఖ్యాంశాలుజూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రోడ్లు, పార్కులు, డ్రైనేజీ, పబ్లిక్ లైటింగ్ వంటి మౌలిక వసతుల అభివృద్ధిని వేగవంతం చేయడం.కాలనీల్లో పర్యావరణ పరిరక్షణ, గ్రీన్ జోన్ల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించేల చర్యలు సీనియర్ సిటిజన్ల కోసం హెల్త్ చెకప్ సెంటర్లు, వాకింగ్ ట్రాక్ మెరుగుదల వంటి సదుపాయాలు కల్పించడంపై భరోసా.యువత ఆరోగ్యవంతమైన జీవన శైలి కోసం స్పోర్ట్స్ గ్రౌండ్లు, ఫిట్‌నెస్ సెంటర్ల ఏర్పాటు మహిళల భద్రతకు సీసీ కెమెరాలు, వీధి దీపాల విస్తరణ, పోలీస్ బీట్ వ్యవస్థ బలోపేతం.మైనార్టీ, బీసీ, ఎస్సీ వర్గాలకు విద్య, ఉపాధి అవకాశాల కల్పించేలా కృషి చేస్తామని మంత్రులు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ, "జూబ్లీహిల్స్ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కేవలం కాంగ్రెస్ ప్రభుత్వ ద్వారానే సాధ్యమవుతుంది. నవీన్ యాదవ్ విజయం కీలకమైన మలుపు అవుతుంది" అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ నాయకులు, కార్పొరేటర్లు, పార్టీ సీనియర్ నేతలు పాల్గొన్నారు.

## శిక్షణలో రాటు తేలండి చట్టంపై పట్టు సాధించండి -మంత్రి జూపల్లి

### ఎక్సైజ్ అకాడమీలో ఏఈఎస్‌లు, ఎస్సైలకు శిక్షణ ప్రారంభం

**హైదరాబాద్, నవంబర్ 5 తెలుగు వెలుగు**

ఉన్నత చదువులు చదివి, కష్టపడి గ్రూప్-1, గ్రూప్-2 పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మీరు, ఇప్పుడు ఎక్సైజ్ శిక్షణలోనూ రాటుదేలాలి ఎక్సైజ్ చట్టంపై పట్టు సాధించాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు.మంగళవారం ఎక్సైజ్ అకాడమీలో జరిగిన కార్యక్రమంలో గ్రూప్-1 ద్వారా ఎంపికైన ఏఈఎస్‌లు, గ్రూప్-2 ద్వారా ఎంపికైన 84 మంది ఎస్సైలకు శిక్షణ ప్రారంభమైంది..ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, "డ్రగ్స్, గంజాయి, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్, ప్యూరియస్ లిక్కర్ వంటి వాటిని అరికట్టడంలో ఎక్సైజ్ సిబ్బంది కీలక పాత్ర పోషించాలి. గత బ్యాచ్‌లకు లభించని ప్రత్యేక అవకాశంగా, ఈసారి మీకు వెపన్ ట్రైనింగ్‌ను కూడా ఇవ్వనున్నట్లు " తెలిపారు . శిక్షణలో ప్రతిభ కనబరచిన వారిని గుర్తించి యాక్సలరీ ప్రమోషన్లు అందజేస్తామని వెల్లడించారు. "తల్లిదండ్రుల కలలను వమ్ము చేయకుండా నిజాయితీగా పనిచేయండి" అని పిలుపునిచ్చారు.ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్‌రావు మాట్లాడుతూ, "ఎక్సైజ్ శాఖను కేవలం ఆదాయాన్ని సమకూర్చే విభాగంగా కాకుండా, చట్ట అమలులో నైపుణ్యం(స్కిల్)పై దృష్టి పెట్టాలి" అన్నారు.కమిషనర్ హరికిరణ్ మాట్లాడుతూ, "ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా నడుచుకుంటూ డ్రగ్స్, ప్యూరియస్ లిక్కర్‌ను అరికట్టడంలో అందరూ బాధ్యతగా వ్యవహరించాలి. శిక్షణకు అవసరమైన అన్ని సౌకర్యాలు, స్పోర్ట్స్ సదుపాయాలు కూడా కల్పిస్తాం" అన్నారు.ఈ కార్యక్రమంలో అకాడమీ జాయింట్ డైరెక్టర్ శశిధర్‌రెడ్డి, రంగారెడ్డి డీసీ దశరథ్, ఏఈఎస్‌లు కృష్ణప్రియ, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రెండు కేసుల్లో గంజాయి స్వాధీనం.

**హైదరాబాద్ నవంబర్ 5 తెలుగు వెలుగు**



ఎస్ టి ఎఫ్ డి టీం సీఐ నాగరాజు బృందం లోయర్ ట్యాంక్ బండ్ కింద డిఎంఆర్ మీల్స్ సమీపంలో గంజాయి అమ్మకాలు జరుపుతున్నట్లు సమాచారం మేరకు సిబ్బంది దాడి చేసి 400 గ్రాముల గంజాయిని పట్టుకున్నారు. ఈ కేసులో ఆరోగ్య రాహుల్ నందకిషోర్లను అరెస్ట్ చేసి ముషీరాబాద్ స్టేషన్లో అప్పగించారు. ఇదే టీం కొండాపూర్ రోడ్ నెంబర్3 లో బొటానికల్ గార్డెన్ కొండాపూర్ సమీపంలో 25 గ్రాముల ఓజీ కుష్ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో మైలారిశెట్టి సాయి వర్మను అరెస్ట్ చేసి శేర్లింగంపల్లి ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించారు.

## ప్రతి హామీ నెరవేర్చుతాం... ఆందోళన వద్దు

### ఓర్వలేకే మాపై ప్రతిపక్షాల విమర్శలు
### జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్ నవంబర్ 5 తెలుగు వెలుగు**



ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కచ్చితంగా నెరవేర్చుతామని, ప్రతి పక్షాల మాటలు నమ్మి ఆందోళనకు గురి కావొద్దని ప్రజలకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి... అత్యధిక మెజార్టీతో నవీన్ యాదవ్ ను గెలిపించాలని కోరుతూ బుధవారం ఎల్లారెడ్డి గూడ, కమలాపురి కాలనీ, ఇమాంగూడ, జయప్రకాష్ నగర్, తవాక్కల్ నగర్, అలీ నగర్ తదితర ప్రాంతాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యమని, ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని ఇంటింటికి తిరిగి వివరించారు. తొమ్మిదేళ్ల పాలనలో నిరుద్యోగులను గాలికొదిలేసిన బీఆర్ఎస్ నేతలు ఈ ఉప ఎన్నికల్లో లబ్ది పొందేందుకు ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆరోపించారు. మా అభివృద్ధి, సంక్షేమ పథకాలు లక్షలాది మంది జీవితాల్లో వెలుగులు నింపుతుంటే, అది చూసి ఓర్వలేకే బీఆర్ఎస్, బీజేపీ నాయకులు మాపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. సంక్షేమం, అభివృద్ధి అజెండాగా ముందుకు సాగుతున్న ఈ ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలని జూబ్లీహిల్స్ ఓటర్లకు మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు.

# మెంథా తుఫాను వల్ల నష్టపోయిన పత్తి రైతులను ఆదుకోవాలి.

**– తెలంగాణ పత్తి రైతుల సంఘం రాష్ట్ర కో. కన్వీనర్ చెల్పూరి రాము,**

**తెలుగు వెలుగు ప్రతినిధి సైదాపూర్ నవంబర్ 5**

సైదాపూర్ మండలం గర్రెపల్లి, సోమరం, ఎక్లాస్పూర్, గ్రామాలలో తెలంగాణ పత్తి రైతుల సంఘం పర్యటన. ఈ సందర్భంగా తెలంగాణ పత్తి రైతుల సంఘం రాష్ట్ర కో. కన్వీనర్ చెల్పూరి రాము, మాట్లాడుతూ,

ఆరు కాలం కష్టపడిన రైతు చేతికి పంట వచ్చే సమయంలో గత రెండు నెలలుగా నేటివరకు రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలలో అధిక వర్షపాతంతో ప్రకృతి వైపరీత్యా ల వలన నిన్న మొన్న తుఫాన్ వల్ల కురిసిన భారీ వర్షాలకు పత్తి చేనులు తడిసిముద్ద అవుతున్న పత్తి (తెల్ల బంగారం) పంటలనుపరిశీలించడం జరిగినది. లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టడం జరిగినది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఓట్ల కోసం ఆరాటపడుతున్నాయి కానీ రైతులను రాజు చేస్తామని కాలమెల్లదీస్తున్నాయి తప్ప ప్రకృతి



వైపల్లాల వలన చేతికి వచ్చే పంట సర్వనాశనం అవుతున్న అవుతుంటే రైతు తీవ్రమైన మనోవేదనకు గురవుతున్నా దాని ఆత్మహత్య శరణం అని రీతిలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాబట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పంటల భీమా పథకం చట్టం చేసి అమలు చేయాలని ప్రతి ఎకరానికి రైతులకు పత్తి పంటకు 50 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని వ్యవసాయ శాఖ అధికారుల చేత సర్వే చేయించి నష్టపరిహారం రైతుల ఖాతాలో జమ చేయాలని తెలంగాణ పత్తి రైతుల సంఘం రాష్ట్ర కో కన్వీనర్ చెల్పూరీ రాము డిమాండ్ చేశారు.



కరీంనగర్ జిల్లాలో తడిసి ముద్దవుతున్న పత్తి పంటను పత్తి రైతుల సంఘం ఆధ్వర్యంలో సందర్శించడం జరిగినది. రాష్ట్రవ్యాప్తంగా 45 లక్షల ఎకరాలు పత్తి పంటను సాగు చేస్తారని. రైతు విత్తనం చేసిన నాటి నుండి నేటి వరకు అధిక వర్షం వలన పెట్టుబడి విత్తనాలు ధరలు కంపెనీలు పెంచాయని రైతుల రెండు, మూడు, దఫాలుగా విత్తనాలు కొనుగోలు చేసి పెట్టారని కానీ రైతు విత్తనాలు పూర్తిగా మురిగిపోయి తీవ్రంగా నష్టపోయారని పత్తి పంట దిగుబడి ఎకరానికి నల్ల రేగడి భూమిలో 15 క్వింటాల వరకు ఎర్ర భూముల్లో 10 క్వింటాలవరకు రావలసిన దిగుబడి పూర్తిగా తగ్గిపోయి మెంథా తుఫాన్ వచ్చి సేను మొత్తం కొట్టుకపోయాయని కనీసం ఒకటి, లేదా రెండు, క్వింటాలు కూడా చేతికి వచ్చే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పంట చేతికి వచ్చే సమయాన గత నెల రోజులుగా వర్షాల వలన నేడు మొంతా తుఫాను వలన పంట మొత్తం పత్తి నల్లగా, ఎర్రగా కలర్ మారుతుందని. పత్తి దూదిలో గింజలు మొలకెత్తుతున్నాయని తేమ శాతం ఎక్కువ ఉందని గిట్టుబాటు ధర ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెడుతున్నారు. రైతులు మనోవేదన గురై ఆత్మహత్యలకు చేసుకునే టు వంటి పరిస్థితులు ఉన్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కపాస్ కిసాన్ యాఫ్ తీసుకొచ్చి రైతులకు ఇబ్బందుల పాలు చేస్తుందని. లోకేషన్ మ్యాపింగ్ సరిగ్గా రావడంలేదని. పత్తి పంటను సిసిఐ ను ఎత్తివేయడం కోసం కేంద్ర ప్రభుత్వం కపాస్ కిసాన్ యాఫ్ పేరుతో స్మార్ట్ ఫోన్ లేక సిగ్నల్ రాక రైతులు ఇబ్బంది పడుతున్నారని అంతేకాకుండా ఫార్మా రిజిస్ట్రేషన్ ఉన్న రైతులకే కపాస్ కిసాన్ యాఫ్ స్పాట్ బుకింగ్ అవుతున్నాయని. కౌలు రైతులు వారిని రిజిస్ట్రేషన్ లేని రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దీని మూలాన రైతులు ప్రైవేటు వ్యక్తులకు ఆశ్రయించి కింటాకు 2500 నుండి 3000 వరకు నష్టపోతున్నారని కంపాస్ కిసాన్ యాప్ ను రద్దుచేసి లేదా అధికారులు దానిని పూర్తిస్థాయిలో అప్డేట్ చేసి అమలు చేయాలని పత్తి పంటలో తేమతో నిమిత్తం లేకుండా సిసిఐ ద్వారా కొనుగోలు చేయాలని స్వామినాథ కమిషన్ సిఫార్సు ప్రకారం క్వింటాకు 10.075రూపాయలు ధర నిర్ణయించాలని. రాష్ట్ర ప్రభుత్వం పత్తి పంటకు బోనస్ 475 రూపాయలు అమలు చేయాలని. రైతులు పండించిన పత్తి పంట ఎక్కడైనా స్వేచ్ఛగా విక్రయించే అవకాశం కల్పించాలని పత్తి దిగుమతి పై ఉన్న 11 శాతం సుంకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పత్తి రైతుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గుండేటి వాసుదేవ్, రైతులు ఎండి హుస్సేన్, తడ ఓదెలు, మల్లయ్య, సతీష్, భూమయ్య, పాల్గొన్నారు.

# ఐఎఫ్ డబ్ల్యూజే స్ఫూర్తితో జర్నలిస్టుల సమస్యలపై పోరాటం

**–ఘనంగా వజ్రోత్సవ వేడుకలు**

**తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్,నవంబర్ 05:** దేశవ్యాప్తంగా జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడిన ఘన చరిత్ర ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) సంఘానిదే అని పలువురు వక్తలు అన్నారు. ఈ సంఘం దేశంలోనే మొటమొదటి జర్నలిస్టు సంఘం అని వారన్నారు. ఐఎఫ్ డబ్ల్యూజే ఆవిర్భవించి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా బుధవారం హైదరాబాద్ లో చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజే ఎఫ్) ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వజ్రోత్సవ వేడుకలు జరిపారు. ఈ వేడుకల్లో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం,ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లాల జగన్, కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు చిర్రా శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పొట్లపల్లి అశోక్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొని ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్




జర్నలిస్ట్స్ సంఘం గత 75 సంవత్సరాలుగా జర్నలిస్టుల సమస్యలపై చేస్తున్న పోరాటాలను, సాధించిన విజయాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ... ఐఎఫ్ డబ్ల్యూజే దేశంలోనే తొలి జర్నలిస్టు యూనియన్ అని 1950 అక్టోబర్ 28న ట్రేడ్ యూనియన్ గా ఏర్పడిందని అన్నారు. దేశవ్యాపితంగా 30 వేలకు పైగా జర్నలిస్టులు సభ్యులుగా ఉన్నారని, దేశంలోనే 28 రాష్ట్రాలతో పాటు శ్రీలంక, నేపాల్, భూటాన్ తదితర పొరుగు దేశాల జర్నలిస్టు సంఘాలతో సంబంధాలు కలిగి జర్నలిస్టుల సమస్యలపై అంతర్జాతీయ స్థాయిలో కూడా పోరాటాలు చేస్తుందని తెలిపారు. జర్నలిస్టుల శ్రేయస్సు కోసం ఐఎఫ్ డబ్ల్యూజే కొన్ని ప్రధాన డిమాండ్లను అమలు చేయాలని ప్రభుత్వం పై ఒత్తిడి చేస్తున్నదని, ప్రధానంగా జర్నలిస్టుల రక్షణ చట్టం, జర్నలిస్టులకు అవసరమైన సంక్షేమ పథకాలు, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ పథకం వంటి డిమాండ్ల సాధనకు పోరాటం చేస్తుందని అన్నారు. అమలు చేయాలి. దేశవ్యాప్తంగా జర్నలిస్టుల ఐక్యతను కొనసాగిస్తూ కనీస వేతనం కోసం వేజ్ బోర్డు అమలు చేయాలని కూడా డిమాండ్ చేస్తుందని చెప్పారు. అదేవిధంగా రాష్ట్రంలో జర్నలిస్టులకు ప్రభుత్వం హెల్త్ కార్డులను అందించి అన్ని కార్పొరేట్ ప్రైవేట్ ఆసుపత్రులలో జర్నలిస్టులకు వైద్యం అందే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. రాష్ట్రంలో సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఐఎఫ్ డబ్ల్యూజే స్ఫూర్తితో డిమాండ్ల సాధనకు ఐక్యంగా ముందుకు సాగాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో ఫెడరేషన్ నాయకులు పాండురంగారావు, బొల్లం శ్రీనివాస్,నాగవాణి, శ్రీనివాస్ గౌడ్, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభు కు గౌరవ డాక్టరేట్ రావడం అభినందనీయం.

**– నిత్య జనగణమన రూపకర్త పింగళి ప్రశాంత్ రెడ్డి.**



**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 5**

ఇటీవల తమిళనాడు రాష్ట్రంలోని హెూసూర్ నగరంలో ఏసియా ఇంటర్నేషనల్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు జమ్మికుంట మండలం అంబాల ప్రభాకర్ (ప్రభు) కు సామాజిక సేవా రంగంలో గౌరవ డాక్టరేట్ ప్రధానం చేయడం అభినందనీయం ఈ సందర్భంగా వారిని శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నిత్య జనగణమన రూపకర్త, ఖాజీపేట అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ పింగళి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ఈయన సొంత లాభం కొంత మానుకొని, పొరుగు వారికి సహాయ పడవోయ్ అన్న విధానంగా ఎప్పుడూ నవ్వుతూ తనకు ఏ కష్టం వచ్చిన ఇబ్బందులు కనిపించకుండా ఉంటూ ఎప్పుడైన, ఎవరికైనా అవసరం, ఆపద వచ్చిందంటే తానున్నానంటూ ఉడతా భక్తిగా ఏదో రకమైన సహాయం చేస్తూ పోతూనే ఉంటాడు, సమాజంలో ప్రతి సమస్య తన దృష్టికి వస్తె తన వంతు ప్రయత్నం చేస్తూ, నాకు తెలిసి దశాబ్దా కాలంగా నిస్వార్థంగా సమాజ సేవ చేస్తూన్న ఆయన్ని గమనించాలని, హీ ఇస్ క్రైండ్ హార్టెడ్ పర్సన్.ఇస్ బ్రాడ్ మైండెడ్, ఐ పౌండ్ ఆఫ్ యు అంటూ అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ లు యం. డి నసీరుద్దీన్, అన్వర్, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మాసం ఎంతో పవిత్రమైనది

**– మున్సిపల్ మాజీ చైర్మన్ గందే రాధిక-శ్రీనివాస్**
**– హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు**

**తెలుగు వెలుగు–హుజురాబాద్:**
హిందూ సంప్రదాయంలో ప్రతి మాసానికీ ఒక ప్రత్యేక ప్రాముఖ్యత ఉంటుందని, కానీ కార్తీక మాసం అత్యంత పవిత్రమైనదని మున్సిపల్ మాజీ చైర్పర్సన్ గందె రాధిక శ్రీనివాస్ అన్నారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం స్థానిక పాటి మీద ఆంజనేయస్వామి సహిత సరస్వతీ మాత ఆలయంలో ప్రత్యేక పూజలు, సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఈ మాసంలో వచ్చే కార్తీక పౌర్ణమి తిథి అత్యంత శుభప్రదమైనదిగా శాస్త్రాలు చెబుతున్నాయన్నారు. ఈ రోజు శివుడు త్రిపురాసురులను సంహరించిన రోజు కావడంతో దీన్ని త్రిపురారి పౌర్ణమి అని కూడా పిలుస్తారని తెలిపారు. ఈ రోజు దీపారాధన, వ్రతాలు,



దానాలు చేస్తే పాపాలు నశించి, అనేక శుభాలు కలుగుతాయని విశ్వాసం ఉందన్నారు. కార్తీక మాసం శివుడి, విష్ణువు ఇద్దరికీ ప్రీతిపాత్రమైనదన్నారు. ఈ మాసం చివరి రోజైన పౌర్ణమి రోజు భక్తులు శివాలయాలకు, విష్ణుమందిరాలకు చేరి పూజలు, దీపారాధన చేస్తారన్నారు. ఈ రోజున చేసిన పూజలు, వ్రతాలు సంవత్సరం పొడవునా చేసిన పూజల ఫలాన్ని ఇస్తాయని పురాణాలు చెబుతున్నాయని గుర్తుచేశారు.



కార్తీక పౌర్ణమి రోజున ప్రత్యేకంగా 365 వత్తులతో దీపారాధన చేయాలన్నారు. ఈ వత్తులు సంవత్సరంలోనే 365 రోజులకు ప్రతీక అన్నారు. ఈ విధంగా దీపారాధన చేయడం వల్ల అపారమైన శుభాన్ని ఇస్తుందని తెలిపారు. కార్తీక పౌర్ణమి రోజున చేసే పూజలు దానధర్మాలు అంతులేని ఫలితాలని స్థాయి అన్నారు. ఈ కార్యక్రమంలో పూజారులు తిరుమల్, లలిత్, ప్రదీప్, ఆలయ చైర్మన్ గందె శ్రీనివాస్, పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షులు సుద్దాల హరిశంకర్ దంపతులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇద్దరిపై కేసు

**– కోనరావుపేట ఎస్సై ప్రశాంత్ రెడ్డి**




**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

ప్రభుత్వ అనుమతులు లేకుండా ట్రాక్టర్‌లో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న కమ్మరిపేట గ్రామానికి చెందిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ?కోనరావుపేట ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం బుధవారం తెల్లవారుజామున వట్టిమల్ల గ్రామ శివారు మూలవాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు కమ్మరిపేట గ్రామానికి చెందిన మాలోతు రామిరెడ్డి, మాలోతు శీల ట్రాక్టరులో ఇసుకను లోడ్ చేసి, గొల్లపల్లి (వట్టిమల్ల అనుబంధ గ్రామం) వైపు తరలిస్తుండగా, మార్గమధ్యంలో పోలీసులు పట్టుకోవడం జరిగిందని, ఏఎస్ఐ లక్ష్మణ్ ఫిర్యాదు మేరకు మాలోతు రామిరెడ్డి మాలోతు శీలపై కేసు నమోదు చేసి, ట్రాక్టరును సీజ్ చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి తెలిపారు. ?ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను రవాణా చేసినా లేదా అక్రమంగా తవ్వకాలు జరిపినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు, వాహనాలను సీజ్ చేస్తామని స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణకు, ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టేవారిని ఉపేక్షించేది లేదని ఆయన పునరుద్ఘాటించారు.

# వైభవంగా కార్తీక లక్ష దీపోత్సవం







**– ముఖ్య అతిథిగా హాజరైన ఇంచార్జి కలెక్టర్**

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని లక్ష దీపోత్సవాన్ని బుధవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ ఆధ్వర్యంలో ఆలయ అధికారులు భీమేశ్వర సదన్ లో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే, వేములవాడ అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి, రాజన్న ఆలయ ఈఓ రమాదేవి, ఆర్డీఓ రాధాబాయి, పట్టణ సీఐ వీరప్రసాద్ కార్తీకదీపాలను వెలిగించారు. భక్తులు పెద్ద ఎత్తున సామూహిక దీపోత్సవంలో పాల్గొని స్వస్తిక్, ఓం, లింగాకారం, వివిధ ఆకృతులలో దీపాలను వెలిగించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, ఆలయ అర్చకులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న నిత్యాన్నదాన ట్రస్టుకు లక్ష విరాళం



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి నిత్యాన్నదాన ట్రస్ట్ కు హైదరాబాద్ వాస్తవ్యులు తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ కోశాధికారి ముత్యాల సత్యనారాయణ గౌడ్– మాలతి దంపతులు కోటి రూపాయల విరాళం చెక్కును ఆలయ పర్యవేక్షకులు సంజీవ్ కుమార్ కు బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఎడ్ల శివ ఉన్నారు.

# జ్యువెలరీ షాప్ దొంగను పట్టుకొని మీడియా ముందు హాజరు పరిచిన ఎసిపి మాధవి సిఐ రామకృష్ణ గౌడ్

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 5**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణ పోలీస్ స్టేషన్లో తేదీ 05.11.2025 ఉదయం 08.00 గంటల సమయంలో, ఎస్ రామకృష్ణ, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, జమ్మికుంట తన సిబ్బందితో కలిసి మోతుకులగూడెం గ్రామ శివారు ప్రాంతంలో వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో, ఒక ఆటో నెంబర్: టీ జి 25 టీ 0229 అనుమానాస్పదంగా కనిపించగా, దాంతో ఆ ఆటోను ఆపి తనిఖీ చేయగా, ఆటో లోపల ఎరుపు రంగు గడ్డపార పై భాగంలో కట్టి వున్నది. దాని పై అనుమానం రావడంతో, డ్రైవర్ను అదుపులోకి తీసుకొని విదారించగా, అతను తన పేరు సోమ సారయ్య, తండ్రి రాజయ్య, వయసు: 58 సంవత్సరాలు, కులం: ముదిరాజ్ ఆటో డ్రైవర్, హౌసింగ్ బోర్డు కాలనీ, జమ్మికుంట నివాసి అని తెలిపాడు.





అతనిని వివరించగా తాను 2010 సంవత్సరంలో తన భార్య సోమ సత్యమ్మను హత్య చేసిన కేసులో జీవిత ఖైదు శిక్ష పడిందని, సుమారు 15 సంవత్సరాలు జైలులో శిక్ష అనుభవించినట్లు చెప్పాడు. జైల్లో ఉన్న సమయంలో కొంతమంది దొంగలతో పరిచయం ఏర్పడి, వారివద్ద నుండి దొంగతనాలు చేసి సులభంగా డబ్బు సంపాదించవచ్చని నేర్చుకున్నట్లు తెలిపాడు. జైలు నుండి విడుదలైన అనంతరం, జీవనోపాధి కోసం ఒక ప్యాసింజర్ ఆటో కొనుగోలు చేసి, దానిని నడుపుతూ రోజుకు సుమారు రూ.300 మాత్రమే వచ్చేది. ఆదాయం తక్కువగా ఉండటంతో, సులువైన మార్గంలో డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో దొంగతనాలకు పాల్పడినట్లు ఒప్పుకున్నాడు. తన ఆటోలో గడ్డపారను



ఎల్లప్పుడూ ఉంచుకొని, రాత్రి సమయాల్లో పాపులను లక్ష్యంగా తీసుకొని దొంగతనాలు చేసినట్లు తెలిపాడు.

అతడు చేసిన నేరాలు కింది విధంగా ఉన్నాయి.

1. మొదటి నేరం ధర్మారం గ్రామం, జమ్మికుంట తేది 16.05.2025 రోజున ఉదయం 11.00 గంటల సమయంలో నేను ధర్మారం గ్రామంలో ఉన్న ఒక ఇంటిలో తలుపు తాళం ఎరగగొట్టి అక్రమంగా ప్రవేశించి. ఇంటిలోపల ఉన్న ఇనుప అల్మెరా (సఫ్) తాళం కూడా ఎరగగొట్టి, దానిలో నుండి సుమారు% తులం బంగారం నగదు రూ.20,000/- దొంగతనం చేసినాను అనంతరం, ఆ తులం బంగారాన్ని హన్మకొండ బస్టాండ్వద్ద ఒక తెలియని వ్యక్తికి అమ్మి సొమ్ము చేసి కొన్నాను.

**2వ నేరం – కల్యాణ్ జువెల్లరీ, జమ్మికుంట,**

తేదీ 12.07.2025 రాత్రి, పాపు షట్టర్ తాళం విరగగొట్టి లోపలికి ప్రవేశించి, 2 కిలోల వెండి ఆభరణాలు 2 తులాల బంగారు ఆభరణాలు దొంగతనం చేసినట్లు తెలిపాడు. ఆ బంగారాన్ని జమ్మికుంట రైల్వే స్టేషన్ వద్ద గుర్తు తెలియని వ్యక్తికి అమ్మి సొమ్మును ఖర్చు చేసుకున్నాడు. వెండి వస్తువులలో కొంత భాగాన్ని హన్మకొండలో అమ్మి. మిగిలిన వాటిని తన వద్ద ఉంచుకున్నట్లు తెలిపాడు. 3వ నేరం– కొండూరు కాంప్లెక్స్, జమ్మికుంట అది రాత్రి (12.07.2025), కొండూరు కాంప్లెక్ లోని కిరాణా దుకాణం షట్టర్ తాళం విరగగొట్టి లోపలికి ప్రవేశించి రూ.20,000 నగదు దొంగతనం చేశాడు.4 వ నేరం – కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం రాచపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో తేదీ 27/28.10.2025 అర్ధరాత్రి, స్కూల్ తాళం విరగగొట్టి లోపలికి ప్రవేశించి ఒక ల్యాప్టాప్ బ్యాగ్ దొంగతనం చేశాడు. తర్వాత స్కూల్ పక్కన ఉన్న చిన్న పాపుల దేర్లు కూడా పగలగొట్టి దొంగతనానికి ప్రయత్నించాడు కానీ విలువైన వస్తువులు లేకపోవడంతో అక్కడినుండి తన ఆటోలో హన్మకొండకు పారిపోయాడు. తర్వాత బ్యాగ్ ఓపెన్ చేయగా అందులో ల్యాప్టాప్ లేకపోవడంతో ఖాళీ బ్యాగ్ను అవసరానికి ఉంచుకున్నాడు. అట్టి నల్ల రంగు ఖాళీ బ్యాగ్ను పోలీసులకు అప్పగించగా, వారు స్వాధీనంలోకి తీసుకున్నారు..

5వ నేరం – ఎస్.ఎల్. ఎస్. జువెల్లరీ అండ్ వర్క్స్, కొండూరు కాంప్లెక్స్, జమ్మికుంట (29.10.2025), రాత్రి సుమారు 2.00 గంటల సమయంలో, జమ్మికుంటలోని డిస్కౌంట్ స్టోర్ మొబైల్ షాప్ వద్దకు వెళ్లి, షట్టర్ తాళం విరగగొట్టి లోపలికి ప్రవేశించి దొంగతనానికి ప్రయత్నించాడు. అయితే ఆ సమయంలో ప్రజలు అక్కడ సంచరిస్తుండటంతో, రాత్రి సుమారు 3.00 గంటల సమయంలో అక్కడి నుండి ఎస్.ఎల్.ఎస్. జువెల్లరీ షాప్ వద్దకి వెళ్లి షట్టర్ లిస్ట్ చేసి అందులో నుండి 5 గ్రాముల ముక్కు పుడకలు దొంగ తనము చేసుకొని అక్కడి నుండి అదే రాత్రి హన్మకొండ కు పారపోయాడు పోలీస్ వారు నేరస్థుడి నుండి 1.535 కిలో గ్రాము లా వెండి వస్తువులు. 5 గ్రాముల బంగారు ముక్కు పుడకలు 38,500 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు.

## డా. చంటి ముదిరాజ్ కి “సేవారత్న అవార్డు - 2025” రావడం ఆనందనీయం

**తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్ నవంబర్ 5**

హైదరాబాద్కు చెందిన సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డా. చంటి ముదిరాజ్ కి ఢిల్లీ నుండి ప్రతిష్ఠాత్మక “సేవా రత్న అవార్డు %–% 2025” లభించడం గర్వకారణం.సామాజిక సేవా రంగంలో విశేష కృషి, ప్రజా హక్కుల సాధనలో నిరంతర పోరాటం, సమాచార హక్కు చట్టం మీద అవగాహన సదస్సులు మరియు సేవా స్ఫూర్తితో ముందుకు సాగుతూ సమాజానికి మార్గదర్శకుడిగా నిలిచినందుకు ఈ అవార్డు ప్రదానం చేయడం జరిగింది.






ఈ సందర్భంగా డా. చంటి ముదిరాజ్ కి వివిధ సంఘాలు, ప్రజా ప్రతినిధులు, సేవా సంస్థలు, అభిమానులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.“సేవా రత్న అవార్డు 2025” అందుకోవడం ద్వారా తెలంగాణకు గౌరవం తెచ్చిన డా. చంటి ముదిరాజ్ కి సమాచార హక్కు చట్టం సాధన కమిటీ హృదయపూర్వక అభినందనలు తెలియచేశారు.

## గవర్నర్ జస్టిస్ నజీర్కు లా డాక్టరేట్ అభినందనలు తెలిపిన సిఎం చంద్రబాబు

**తెలుగు వెలుగు అమరావతి,నవంబర్5**

కర్ణాటక రాష్ట్ర న్యాయ విశ్వవిద్యాలయం నుంచి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రతిష్టాత్మక డాక్టర్ ఆఫ్ లాస్ డిగ్రీని అందుకున్నారు. ఈ సందర్భంగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. ఈ గౌరవం.. చట్టం, న్యాయం, ప్రజాసేవలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ చేసిన కృషిని ప్రతిబింబిస్తోందన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ను సీఎం చంద్రబాబు అభినందనలతో ముంచెత్తారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు తన ఎక్స్ ఖాతా వేదికగా వెల్లడించారు. ఈ ఎక్స్ ఖాతాకు గవర్నర్ ఏపీ అంటూ ట్యాగ్ చేసి.. ఈ పోస్ట్ చేశారు. బుధవారం హుబ్లీలోని నవనగర్లో కర్ణాటక రాష్ట్ర న్యాయ విశ్వవిద్యాలయం.. ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్కు ఆ రాష్ట్ర గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ చేతుల మీదగా డాక్టర్ ఆఫ్ లాస్ డిగ్రీని ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ రాష్ట్రానికి చెందిన పలువురు మంత్రులు, ఉన్నతాధికారులతో పాటు యూనివర్శిటీ అధికారులు పాల్గొన్నారు. గతంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ అబ్దుల్ నజీర్ పని చేశారు. ఆ పదవి నుంచి రిటైర్ అయిన తర్వాత ఏపీ గవర్నర్గా జస్టిస్ అబ్దుల్ నజీర్ బాధ్యతలు చేపట్టారు.

## దుబాయ్లో కొనసాగుతున్న నారాయణ పర్యటన పెట్టుబడులు లక్ష్యంగా పలు సంస్థలతో భేటీ

**తెలుగు వెలుగు అమరావతి,నవంబర్5**

ఏపీకి పెద్దఎత్తున పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా ఇటీవల కాలంలో ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు విదేశాల్లో పర్యటిస్తున్నారు. ప్రముఖ సంస్థల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలను కలుస్తూ పెట్టుబడులకు ఏపీ అనువైన ప్రాంతమని చెబుతున్నారు. కొద్దిరోజుల క్రితం సీఎం చంద్రబాబు దుబాయ్లో, మంత్రి లోకేష్ ఆస్ట్రేలియాలో పర్యటించి ఇన్వెస్ట్మెంట్స్పై ఫోకస్ పెట్టారు. ఇప్పుడు తాజాగా మంత్రి నారాయణ బృందం దుబాయ్లో పర్యటిస్తోంది. రాష్ట్రానికి పెట్టుబడుల సాధన కోసం మూడు రోజులుగా దుబాయ్లో మంత్రి నారాయణ బృందం పర్యటన కొనసాగుతోంది.ఈరోజు (బుధవారం) బీఆ ఫెసిలిటీ, టెక్టాన్ ఇంజనీరింగ్, అరబ్ – ఇండియా స్పైసెస్ కంపెనీల ప్రతినిధులతో మంత్రి సమావేశంకానున్నారు. వేస్ట్ మేనేజ్మెంట్, రికవరీ ఎ÷–లాంట్లు, వైద్య రంగంలో ఫెసిలిటీ సంస్థ ప్రపంచ ప్రసిద్ధి పొందింది. విద్యుత్, ఆయిల్, గ్యాస్, వాటర్ ప్రాజెక్ట్స్ నిర్మాణంలో టెక్టాన్ ఇంజినీరింగ్ అండ్ కన్స్ట్రక్షన్ కంపెనీ పేరుగాంచింది. ప్రపంచంలో ఆహార ధాన్యాల ఎగుమతిలో అరబ్ – ఇండియా స్పైసెస్ సంస్థ రెండో స్థానంలో ఉంది. ఈ క్రమంలో ఆయా సంస్థల ఛైర్మన్లతో మంత్రి నారాయణ సమావేశమై ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించనున్నారు. అనంతరం విదేశీ పర్యటనను ముగించుకుని రాత్రికి మంత్రి నారాయణ దుబాయ్ నుంచి బయలుదేరి హైదరాబాద్కు చేరుకోనున్నారు.

# ప్రిన్సిపాల్ పై సస్పెన్షన్ వేటు వేయాలి

**– ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్**

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 5**

తెలంగాణ సాంఘిక సంక్షేమ జమ్మికుంట బాలుర గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ వ్యవహారం తీవ్ర దుమారం రేపుతోంది. గురుకులంలో నెలకొన్న విద్యార్థుల సమస్యలను పరిశీలించడానికి వెళ్లిన తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు దార మధును ప్రిన్సిపాల్ గేటు వద్ద అడ్డుకుని, దురుసుగా ప్రవర్తించడాన్ని ఎంఆర్పిఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్ తీవ్రంగా ఖండించారు. ప్రిన్సిపాల్ విద్యార్థుల ఇబ్బందులను ఉన్నతాధికారుల దృష్టికి రాకుండా కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారని అంబాల రాజేందర్ ఆరోపించారు. దీనికి ఉదాహరణగా, అక్టోబర్ 29 న గురుకులం లోని ఓ విద్యార్థికి కరెంట్ షాక్ తగిలిన



కీలక విషయాన్ని సైతం ప్రిన్సిపాల్ ఉన్నతాధికారులకు తెలియకుండా దాచిపెట్టారని ఆయన వెల్లడించారు. విద్యార్థుల చదువు, ఆరోగ్యం, భద్రతలను పర్యవేక్షించడానికి వచ్చే నాయకులను అడ్డుకోవడం అంటే, ఇది కేవలం మర్యాద లేని చర్య మాత్రమే కాదని, విద్యార్థుల సంక్షేమాన్ని అవమానించినట్లే అని అంబాల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. టి జి పి ఏ రాష్ట్ర నాయకులు దార మధు గత పదేళ్లుగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, జనరల్ గురుకులాల విద్యార్థుల కోసం నిస్వార్థంగా పని చేస్తున్నారని, అలాంటి మంచి నాయకుడిని అవమానించడం అంటే సామాజిక హితం కోరే వారిని అవమానించినట్లే’ అని ఆయన స్పష్టం చేశారు. పరిస్థితి తీవ్రత దృష్ట్యా, సంబంధిత ఉన్నతాధికారులు, మంత్రి వెంటనే స్పందించి, ఆ ప్రిన్సిపాల్పై తక్షణమే చర్య తీసుకొని సస్పెండ్ చేయాలని అంబాల రాజేందర్ డిమాండ్ చేశారు.

# కొండగట్టు 34వ గిరి ప్రదక్షిణలో పాల్గొన్న హుజురాబాద్ భక్తులు







**– గిరి ప్రదక్షిణ ఉదయం 7 గంటల ప్రాంతంలో ప్రారంభం**

**– చిలుకూరి బాలాజీ ఆలయ అర్చకులు సురేశ్ ఆత్మరామ్ ఆధ్వర్యంలో గిరి ప్రదక్షిణ ప్రారంభం**

**తెలుగు వెలుగు ప్రతినిధి హుజురాబాద్ నవంబర్ 05**

మల్యాల మండలం ముత్యంపేటలో ప్రముఖ పుణ్య క్షేత్రం కొండగట్టు 34 వ గిరి ప్రదక్షిణ బుధవారం రోజున చిలుకూరి బాలాజీ శివాలయం ప్రధాన అర్చకులు సురేష్ ఆత్మారామ్ మహారాజ్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ గిరి ప్రదక్షిణలో హుజురాబాద్ మండలానికి చెందిన భక్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చిలుకూరి బాలాజీ శివాలయం ప్రధాన అర్చకులు మాట్లాడుతూ ఈ గిరి ప్రదక్షిణ పవిత్రమైన ఆంజనేయ స్వామి సన్నిధిలో జరుగుతుంది, భక్తులకు లోతైన ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తుంది అని, పుణ్య క్షేత్రంలో ప్రదక్షిణ చేయడం వల్ల పాపాలు తొలగిపోతాయని అని,గిరి ప్రదక్షిణలో పాల్గొనడం ద్వారా కోరికలు నెరవేరుతాయని అని,అన్ని బాధలు,సర్వగ్రహ,శని పీడలు తొలగుతాయని.గిరిప్రదక్షిణ చేసినవారికి భూప్రదక్షణ చేసిన పుణ్యము లభిస్తుంది అని.సకల కార్యాలు సిద్ధిస్తాయి అని ఆయు, ఆరోగ్యాలు లభిస్తాయని అని అన్నారు

# జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ లో దూసుకుపోతున్న మాగంటి సునీత గోపీనాథ్

**– సొంత నిధుల నుండి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టిన మాగంటి గోపీనాథ్**

**– అల్వాల్ బీ ఆర్ఎస్ మహిళా నాయకురాలు శ్రీదేవి పిలుపు**

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట నవంబర్ 5**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయం దిశగా మాగంటి సునీత గోపీనాథ్, అకాల మరణంతో వచ్చిన ఉప ఎన్నికల్లో గోపీనాథ్ తన సొంత ఖర్చులతో ప్రజలకు చేసిన సేవా కార్యక్రమాలు, జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు, మాగంటి గోపీనాథ్ జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు తన సొంత ఖర్చుల నుండి మహిళలకుఉచిత చీరల పంపిణీ, అదేవిధంగా



బీ ఆర్ఎస్ పార్టీలో కేటీఆర్ కు అత్యంత సన్నిహితుడుగా ఉంటూ సేవలందించారు మాగంటి సునీత గారి గెలుపు ఖాయమని జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలు దిమ వ్యక్తం చేస్తున్నారు, రెండు సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ ఇచ్చిన ఉచిత హామీలు నెరవేర్చలేకపోవడం, అంతర్గత కుమ్ములాటలతో పార్టీ సతమతం అవుతుంది, బి ఆర్ ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కెసిఆర్ పేద ప్రజల కోసం కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్, కెసిఆర్ కిట్టు, రైతుబంధు, దళిత బంధు, బిసి బంధు, యాదవులకు, గొర్రెల పంపిణీ, గురుకుల పాఠశాలలో సన్న బియ్యం, లాంటి పథకాలతో కుల వృత్తులకు తోడ్పాటు అందించాడు, కెసిఆర్ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు సునీతకు శ్రీ రామ రక్షా గా గెలుస్తాయని జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలింశీలన

**– ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయండి ఎంపీ ఓ వెంకట్ రెడ్డి**

సంగారెడ్డి నవంబర్ 04
తెలుగు వెలుగు



:- పుల్కల్ మండల పరిధిలోని మిన్పూర్ గ్రామంలో ఇటీవల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించిన లబ్ధిదారులు అట్టి పనుల నిర్మాణాలు త్వరితగ దిన పూర్తి చేయాలని ఎంపీ ఓ వెంకట్ రెడ్డి అన్నారు, మంగళవారం నాడు ఇందిరమ్మఇళ్లను మిన్ పూర్ లో ఆయన పరిశీలించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేసి అట్టి పనులకు సంబంధించిన బిల్లులను వెంటనే పొందాలని ఆయన అన్నారు, అంతేకాకుండా నిర్మాణాల్లో పాటిస్తున్న పలు రకాల వస్తువులు నాణ్యతతో కూడిన వస్తువులుగా ఉండాలని ఆయన అన్నారు ఇకముందు రెండో విడత లో ఇందిరమ్మ ఇల్లు రాణి లబ్ధిదారులకు అవకాశం ఇవ్వడం జరుగుతుందన్నారు కావున గ్రామంలో ఎవరైనా నిరుపేదలు ఉంటే ఇల్లు కట్టుకునే స్తోమత ఉంటే వారు వెంటనే మండల కార్యాలయంలో దరఖాస్తు పెట్టుకోవాలన్నారు అట్టి దరఖాస్తులను పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు కావున ఈ అవకాశాన్ని నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు ఇప్పటికే మండలంలో సుమారు 80 శాతం పనులు పూర్తి అయ్యాయని వాడికి సంబంధించిన బిల్లులు కూడా అందజేయడం జరిగిందన్నారు కావున లబ్ధిదారులు ఎవరు కూడా బిల్లుల కోసం నిరాశలు చెందవద్దన్నారు పనులు పూర్తి అయిన వెంటనే సకాలంలో బిల్లులు చెల్లిస్తామన్నారు కావున ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని సొంతగృహాలను నిర్మించుకోవాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్రావణి కాంగ్రెస్ పార్టీ నాయకులు మన్నే సాయిలు, కట్లే సోమయ్య, ఇటిక్యాల నర్సింలు, ఇందూర్ విట్టల్, అజీజ్, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం: అదనపు కలెక్టర్

తెలుగు వెలుగు/నవంబర్ 4.



క్రీడలతోనే శారీరకంగా మానసికంగా ఉల్లాసం కలుగుతుందని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు.మంగళవారం సంగారెడ్డి జిల్లా యువజన క్రీడాల శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. విద్యతో పాటు క్రీడాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

## సంగారెడ్డి ప్రేమ పెళ్లి.. అబ్బాయి ఇంటికి నిప్పు

తెలుగు వెలుగు/నవంబర్ 4.



సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మం.లో ప్రేమ పెళ్లి చేసుకున్నారని యువతి కుటుంబీకులు దారుణానికి ఒడిగట్టారు. కొద్దీ రోజుల క్రితం విఠల్ కూతురు అదే గ్రామ వాసి రాధాకృష్ణను పెళ్లి చేసుకుంది. అదిఇష్టం లేని యువతి తండ్రి, కొడుకుతో కలిసి యువకుడిని, అతడి తండ్రిపై దాడి చేసి ఇంటికి నిప్పుపెట్టారు. స్థానికుల సమాచారం మేరకు ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను ఆర్పివేశారు. యువకుడి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## మంత్రి ఇంటి ముందు ఎస్ఎఫ్ఐ ఆందోళన

తెలుగు వెలుగు/నవంబర్ 4.



స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిల చెల్లింపును డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని మంత్రి దామోదర రాజనర్సింహ నివాసం ముందు మంగళవారం ఆందోళన చేపట్టారు. జిల్లా అధ్యక్షుడు మహేష్ మాట్లాడుతూ, ప్రభుత్వం రియంబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయకపోవడం సరికాదని, బకాయిలు విడుదలయ్యే వరకు ఆందోళన కొనసాగుతుందని తెలిపారు

## రోటరీ క్లబ్ ఆఫ్ మంజీరా సంగారెడ్డి, ఆధ్వర్యంలో విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ ల పంపిణీ

తెలుగు వెలుగు/నవంబర్ 4.



ఈరోజు సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం రాయికోడ్ మండలం సింగీతం గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ లో రోటరీ క్లబ్ ఆఫ్ మంజీరా సంగారెడ్డి దాత కమలాకర్ రాజు గారు స్కూల్ పిల్లలకు స్పోర్ట్స్ డ్రెస్ లను అందించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య గారు హాజరయ్యారు రాయికోడ్ మండల విద్యాధికారి మాణయ్య సార్ రాయికోడ్ మండల తాజా మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్ గారు,సింగీతం గ్రామ మాజీ సర్పంచ్ అంబన్న గారు, రోటరీ క్లబ్ అధ్యక్షులు కిషన్ గారు, సెక్రెటరీ అంజయ్య గారు,Retd Meo అంజయ్య గారు,ప్రతాప్ రెడ్డి గారు,శ్రీకాంత్ గారు,వేణుగోపాల్ గారు,రాజు కురుమ, రఫిక్ మియా,మూస, వీరేశం,మోహన్,అనిల్,జాఫర్, పాండు, పాఠశాల సిబ్బంది విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## పీఎంశ్రీ నిధుల వినియోగంపై అవగాహన

తెలుగు వెలుగు/నవంబర్ 4.



సంగారెడ్డి జిల్లాలో పీఎం శ్రీ పథకానికి ఎంపికైన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మంగళవారం హైదరాబాద్లోని కొమురం భీమ్ ఆదివాసీ భవనంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి సమావేశానికి హాజరయ్యారు. పాఠశాలల నిర్వహణపై, పీఎం శ్రీ పథకం ద్వారా వచ్చే నిధుల వినియోగంపై హెచ్ఎంలకు అవగాహన కల్పించినట్లు జిల్లా సెక్టోరియల్ అధికారులు బాలయ్య, వెంకటేశం తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓలు, హెచ్ఎంలు పాల్గొన్నారు.

## సులభమైన పద్ధతిలో బోధన చేయాలి: డీఈఓ

తెలుగు వెలుగు/నవంబర్ 4.



పటాన్ చెరులోని మండల పరిషత్ బాలికల ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదిలో విద్యార్థులు చదువుతున్న తీరును, ఉపాధ్యాయుల బోధనను పరిశీలించారు. విద్యార్థులతో పాఠ్యాంశాలను చదివించారు. డీఈఓ మాట్లాడుతూ.. విద్యార్థులకు సులభమైన పద్ధతిలో బోధన చేయాలని సూచించారు. డీఈఓ వెంట ఎంఈఓ నాగేశ్వర్ నాయక్, ఉపాధ్యాయులు ఉన్నారు.

## కానిస్టేబుల్ సూసైడ్.. సీపీ సజ్జనార్ స్పందన

తెలుగు వెలుగు/నవంబర్ 4.



ఆన్లైన్ బెట్టింగ్ వ్యసనానికి బానిసై అప్పుల బాధ తాళలేక కానిస్టేబుల్ సందీప్ ఆత్మహత్య చేసుకున్న ఘటనపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. బెట్టింగ్పై అవగాహన కల్పించాల్సిన వ్యక్తి దానికే బానిసై ప్రాణాలు తీసుకోవడం బాధాకరమన్నారు. జీవితంలో ఒడుదొడుకులు సహజమని, కానీ సమస్యకు చావు పరిష్కారం కాదని సూచించారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జహీరాబాద్ ఎంపీ,

ఝరాసంగం ప్రతినిధి తెలుగు వెలుగు నవంబర్ 5



ఝరాసంఘం మండల కేంద్రంలో శ్రీ కేతకి సంగమేశ్వర దేవస్థానం ముందర జహీరాబాద్ మన హాస్పిటల్ వారి సేవల ను ప్రతి ఒక్కరికి వైద్యం అందించడం లక్ష్యంతో మన హాస్పిటల్ యజమాన్యం వారు ఫ్రీ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. వైద్య శిబిరాన్ని ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ చేతుల మీదుగా ప్రారంభించారు కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హనుమంతరావు పాటిల్, ఆలయ చైర్మన్ చంద్రశేఖర్ పాటిల్, కోహిర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామ్ లింగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా వైద్యాధికారిగా వసంతరావు

తెలుగు వెలుగు/నవంబర్ 4.



సంగారెడ్డి జిల్లా వైద్యాధికారిగా డాక్టర్ వసంతరావును నియమిస్తూ వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ క్రిస్టియాన్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి ఆర్ఎంవోగా పనిచేస్తున్న వసంతరావు పదోన్నతిపై సంగారెడ్డి జిల్లాకు రానున్నారు. ఇక్కడ ఇన్ఛార్జ్ జిల్లా వైద్యాధికారిగా ఉన్న డాక్టర్ నాగ నిర్మల డిప్యూటీ వైద్యాధికారిగా బాధ్యతలు స్వీకరిస్తారు.

## ఘోర రోడ్డు ప్రమాదం.. నారాయణఖేడ్ వాసులు మృతి

తెలుగు వెలుగు/నవంబర్ 5.



కర్ణాటక రాష్ట్రం హెూళికేడ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో నారాయణఖేడ్ మండలం జగన్నాథ్పూర్ గ్రామానికి చెందిన ముగ్గురు బుధవారం మృతి చెందారు. కర్ణాటక రాష్ట్రంలోని గానుగాపూర్ దత్తాత్రేయ స్వామి క్షేత్రాన్ని దర్శించుకుని తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదం జరిగింది. మృతులకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కార్తీక పౌర్ణమి కాకడ హారతి .

తెలుగు వెలుగు/నవంబర్ 5.



కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లాలోని కంగ్టి రామాలయం భక్తులతో కిటకిటలాడింది. బుధవారం తెల్లవారుజామున ప్రాతఃకాలం కాకడ హారతి మహెూత్సవ పూజలు ఘనంగా నిర్వహించారు. గోపాల్ మహారాజ్ శాస్త్రి ఆధ్వర్యంలో ఈ వేడుకలు కనులపండువగా జరిగాయి. గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి శ్రీ సీతారామచంద్రస్వామి వారికి భక్తిశ్రద్ధలతో కాకడ హారతి సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ సీఎం రిలీఫ్ అండ్ చెక్కులు పంపిణీ

తెలుగు వెలుగు/నవంబర్ 4.



తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ గారి ఆదేశాల మేరకుపుల్కల్ మండల కేంద్రంలో ఎమ్మార్వో ఆఫీస్ నందు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుర్గారెడ్డి, సీనియర్ నాయకులు లక్ష్మారెడ్డి, రామచందర్ రెడ్డి, గోవర్ధన్, బోయిన్ శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ కుమార్, అంజయ్య, దుర్గయ్య, సాయిలు, లింగం ఆత్మ కమిటీ డైరెక్టర్,మండల అధ్యక్షుడు ఇమ్రాన్, నాయకులు, రామకృష్ణారెడ్డి, సింగూర్ శ్రీనివాస్, గణపతి, దామోదర్, జాయిద్, వీరేశం, మేతరి శ్రీనివాస్, పాల్గొన్నారు

## కేతకీ సంగమేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించుకున్న పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కర్,

ఝరాసంగం ప్రతినిధి తెలుగు వెలుగు నవంబర్ 5



కార్తీక మాసం పౌర్ణమి సందర్భంగా ఝరసంగం మండలం కేంద్రంలో గల శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకొని పార్వతి పరమేశ్వరుల కళ్యాణోత్సవం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అంతకు ముందు దేవస్థాన అర్చకులు రాజగోపురం వద్ద పూర్ణ కుంభం తో సురేష్ శెట్కర్ స్వాగతం పలికారు.అనంతరం గర్భ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి,స్వామి వారి కళ్యాణోత్సవం లో కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షులు హన్మంత్ రావు పాటిల్, శ్రీనివాస్ రెడ్డి భాస్కర్ రెడ్డి , నరేష్ గౌడ్,ఆత్మ కమిటీ చైర్మన్ రామ లింగ రెడ్డి ,హర్ష వర్ధన్ రెడ్డి ,దేవాలయ చైర్మన్ చంద్రశేఖర్,ధర్మ కర్తలు మల్లికార్జున్ పాటిల్,మల్లయ్య స్వామి, నవాజ్ రెడ్డి,నాయకులు సంగారెడ్డి,వేణుగోపాల్, రాజేందర్ సింగ్, మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ గెలుపుతో కాంగ్రెస్ పార్టీకి కనువిప్పు కలగాలి

తెలుగు వెలుగు అందోల్ కాంసెన్సీ ప్రతినిధి



మన బతుకులకు భరోసానిచ్చిన కారు గుర్తుకు ఓటు వేయాలి. బీఆర్ఎస్ గెలుపుతో కాంగ్రెస్ పార్టీకి కనువిప్పు కలగాలని జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సందర్భంగా ప్రచారం లో పుల్కల్ మండల బి ఆర్ స్ పార్టీ నాయకులు అన్నారు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలను పురస్కరించుకొని షేక్ పేట్ డివిజన్ మాగంటి సునీత గోపీనాథ్కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. అనంతరం ఎర్రగడ్డ ప్రజలతో సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా సింగూర్ బి ఆర్ స్ పార్టీ అధ్యక్షులు చిట్టెపు వీరారెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల బ్రతుకులకు భరోసానిచ్చిన పార్టీ బీఆర్ఎస్ అయితే, అబద్ధపు హామీలతో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక ప్రజలకు మొండి చెయ్యి చూపిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. కాబట్టి నవంబర్ 11న జరిగే ఎన్నికల్లో మన బతుకులకు భరోసానిచ్చిన బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతూ 3వ నెంబర్పై ఓటు వేసి మాగంటి సునీత గోపీనాథ్ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

## 'యువత ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి'

తెలుగు వెలుగు/నవంబర్ 4.




యువత ఉపాధితో పాటు ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు.సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆడిటోరియంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. యువకులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని చెప్పారు. యువత బెట్టింగ్, ఆన్ లైన్ మోసాలపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు

తెలుగు-వెలుగు

గురువారం నవంబర్ 06 2025

# బేసిక్ పోలీసింగ్‌ను మరవొద్దు

- పోలీసు వ్యవస్థ ప్రతిష్టతకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు
- విధి నిర్వహణలో నిర్లక్ష్యం ఏమాత్రం తగదు
- హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్
- సీనియర్ పోలీసు అధికారులు, ఎస్‌హెచ్‌వోలతో సమీక్షా సమావేశం

**తెలుగు వెలుగు/నవంబర్ 5.**
విధి నిర్వహణలో బేసిక్ పోలీసింగ్‌ను మరవొద్దని, కోర్ పోలీసింగ్‌ను సమర్థవంతంగా నిర్వర్తిస్తే నేరాలకు అడ్డుకట్ట వేయొచ్చని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్, అన్నారు. పోలీసు వ్యవస్థ ప్రతిష్టతకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని, విధి నిర్వహణలో నిర్లక్ష్యాన్ని ఏమాత్రం ఉపేక్షించబోమని ఆయన హెచ్చరించారు.

హైదరాబాద్ బంజారాహిల్స్ లోని ఐసీసీసీ ఆడిటోరియంలో సీనియర్ పోలీస్ అధికారులు, ఎస్‌హెచ్‌వోలతో సీపీ సజ్జనర్ బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. శాంతిభద్రతలు-నిర్వహణ, నేరాల నియంత్రణ-దర్యాప్తు, కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్-టెక్నాలజీ అడాప్షన్, మానవ వనరుల నిర్వహణ, తదితర అంశాల ప్రాధాన్యతను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అధికారులకు ఆయన వివరిస్తూ.. దిశా నిర్దేశం చేశారు. శాంతి భద్రతల పరిరక్షణతో



పాటు ప్రజల భద్రతే ధ్యేయంగా మెరుగైన పోలీసింగ్ చేయాలని సూచించారు. ప్రతి పోలీస్ అధికారి కూడా 100 శాతం తమ బాధ్యతను నిబద్ధత, క్రమశిక్షణతో నిర్వహించాలని సూచించారు. సిబ్బందిని కేవలం ఒకే పనికి పరిమితం చేయొద్దని, అన్ని విభాగాల్లోనూ ప్రావీణ్యం సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు వృత్తిని, ఉద్యోగాన్ని ప్రేమిస్తూ అంకితభావంతో విధులు నిర్వర్తించాలని వివరించారు. తమ పరిధిలో జరిగే విషయాలకు ఎస్‌హెచ్‌వోలే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. గతంలో కొన్ని కేసుల్లో నిర్లక్ష్యం వహించినట్లు దృష్టికి వచ్చిందని, ఆయా కేసులను మళ్లీ దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. "పోలీసింగ్ జాబ్ అనేది అనేక సవాళ్లతో కూడుకుని ఉంటుంది, వాటన్నింటిని అధిగమిస్తూ సమర్థవంతంగా విధులు నిర్వర్తిస్తూ ముందుకు వెళ్లాలి. అన్ని కేసులను రోటిన్ గా తీసుకోవద్దు. ప్రతి చిన్న నేరాన్ని కూడా సమగ్రంగా దర్యాప్తు చేయాలి. చిన్న చిన్న నేరాలకు చెక్ పెట్టకుంటే.. భవిష్యత్‌లో అది పెద్ద నేరానికి దారి తీసే ప్రమాదం ఉంటుంది. ప్రతి కేసును సాంకేతికంగా అన్ని కోణాల్లో విశ్లేషణ చేయాలి." వీసీ సజ్జనర్ అన్నారు.

## యస్ సి బాలుర వసతి గృహం విద్యార్థులకు స్వెటర్లు. బెడ్ షీట్లు పంపిణీ

### - పుల్కల్ తాసిల్దార్ వంశీకృష్ణ .ఎంపీడీవో ఆనంద్ మేరీ

**తెలుగు వెలుగు అందోల్ కాంసెన్సీ ప్రతినిధి**



ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో విద్యానభ్యాసిస్తున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పించడంతోపాటు వారికి కావలసిన దుస్తులను ఇతర వస్తువులను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుంది దీంతోపాటు చలికాలాన్ని దృష్టిలో పెట్టుకొని మండల కేంద్రంలో ఉన్న ఎస్సీ బాలుర వసతి గృహం విద్యార్థులకు పుల్కల్ తాసిల్దార్ కృష్ణ ఎంపీడీవో ఆనంద్ మేరీ అట్టి హాస్టల్ విద్యార్థులకు స్విట్టర్లు బెడ్ షీట్లు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు ఇక్కడ ఉన్న ప్రభుత్వ వసతి గృహంలో నాణ్యమైన విద్యతోపాటు నాణ్యమైన భోజనం అందించడం జరుగుతుందన్నారు అంతేకాకుండా వారి ఆరోగ్యాలను ఎప్పటికప్పుడు పరీక్షించి రోగాల బారిన పడకుండా అట్టి హాస్టల్ వార్డెన్ దత్తు ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు కావున గ్రామీణ ప్రాంతాల ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో చేర్పించి వారి పిల్లలను ఉన్నత శిఖరాలకు చేరేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు అంతేకాకుండా విద్యార్థులకు అనునిత్యం చదువుతోపాటు వివిధ రకాల క్రీడల్లో సైతం ఇట్టి హాస్టల్ విద్యార్థులు ముందంజలో ఉండడం ఎంతగానో హర్షించదగ్గ విషయమని వారు అన్నారు ఇట్టి హాస్టల్ లో పరిశుభ్రత పాటించడంలో హాస్టల్ వార్డెన్ దత్తు ఎంతగానో కృషి చేయడం గర్వించదగ్గ విషయం అన్నారు

## జిన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకి వెళ్తున్న చిన్నపిల్లలు

**తెలుగు వెలుగు/నవంబర్ 5.**



మధ్యాహ్నం రెండు గంటలకి వెళ్ళిపోతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మునిసిపల్ జిన్నారం సంగారెడ్డి జిల్లా వైనం ఎవరికైనా జిల్లా అధికారులు కలెక్టర్ వీరిపై చర్యలు రతీసుకోగలరని మా యొక్క విజ్ఞప్తి రాత్రి వేళలో డ్యూటీలో ఉన్న నర్సు ఇంట్లో పడుకుంటే వచ్చేవాళ్ళ కు ఎవరిని అడగాలో అర్థం కాని పరిస్థితి రాత్రి వేళలో డ్యూటీలో ఉన్న నర్స్ ఇంటికి వెళ్ళితే ఇది చిన్న దావకాన మేము ఏమి చేయలేము రోగిని ముట్టుకోరు రెఫర్ రాస్తారు అందుబాటులో108 కూడా ఉండదు మీరు మాట్లాడుకొని సంగారెడ్డి లేక పటాన్ చెరువు వెళ్లండని సమాధానం ఇస్తారు కనీసం రోగిని బిపి కూడా చూడరు ఇప్పటికైనా కలెక్టర్ వెంటనే స్పందించి జిన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒక్క నైట్ డ్యూటీ సీనియర్ డాక్టర్ను ఏర్పాటు చెయ్యాలని కోరుకుంటున్నాము అలాగే హాయ్ అమ్మ వెళ్లి పిలిస్తే కూడా పలకరు ఫోన్లు చేస్తే కూడా లేపరు ఎంత డోర్ కొట్టిన ఎవరు ఇద్దరు నర్సులు ఏమన్నా అంటే ఇంత రాత్రి వచ్చారు అని ఆయన బెదిరిస్తారు ఒక వాజ్పాయ్ లేదు ఒక చీపర్ కూడా లేదు అని పనులు ఆయమ్మ లే లేదంటే మెడికల్ ఆఫీసర్ స్టాఫ్ నర్స్ ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతారు,,, వాచ్మెను కూడా ఏర్పాటు చేయాలని జిన్నారం గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు

## బీఆర్ఎస్ గెలుపుతో కాంగ్రెస్ పార్టీకి కనువిప్పు కలగాలి

**తెలుగు వెలుగు/నవంబర్ 5.**



బతుకులకు భరోసానిచ్చిన కారు గుర్తుకు ఓటు వేయాలి. బీఆర్ఎస్ గెలుపుతో కాంగ్రెస్ పార్టీకి కనువిప్పు కలగాలని జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సందర్భంగా ప్రచారం లో పుల్కల్ మండల బి ఆర్ స్ పార్టీ నాయకులు అన్నారు.
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలను పురస్కరించుకొని షేక్ పేట్ డివిజన్ మాగంటి సునీత గోపీనాథ్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. అనంతరం ఎర్రగడ్డ ప్రజలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సింగూర్ బి ఆర్ స్ పార్టీ అధ్యక్షులు చిట్టెపు వీరారెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల బ్రతుకులకు భరోసానిచ్చిన పార్టీ బీఆర్ఎస్ అయితే, అబద్ధపు హామీలతో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక ప్రజలకు మొండి చెయ్యి చూపిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. కాబట్టి నవంబర్ 11న జరిగే ఎన్నికల్లో మన బతుకులకు భరోసానిచ్చిన బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతూ 3వ నెంబర్‌పై ఓటు వేసి మాగంటి సునీత గోపీనాథ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

## కరీంనగర్‌లో ఘనంగా కార్తీక పౌర్ణమి దేవ యజ్ఞం

**తెలుగు వెలుగు కరీంనగర్, నవంబర్ 5**



స్థానిక శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా దేవ యజ్ఞం ఘనంగా నిర్వహించారు. ఈ యజ్ఞంలో తణుకు మహేష్, బూత్కూరి సతీష్-సౌజన్య దీపిక, కర్నాటి శంకర్-సారిక, కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డా. ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు. శంకర్ ఆర్యన్ యజ్ఞాన్ని గావించారు. యజ్ఞం యొక్క అంతిమ లక్ష్యం దేవతలను ప్రసన్నం చేయడమేనని, అగ్నివద్ద వేద మంత్రాలతో నిర్వహించే ఈ యజ్ఞం ఆధ్యాత్మికంగా ఎంతో పావనమని పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, ఎలగందుల సత్యనారాయణ, మేచినేని దేవేందర్ రావు, గట్టు శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, గోలి పూర్ణచందర్, కొత్తూరి ముకుందం, గట్టు రాంప్రసాద్, నడిపెల్లి దీన్ దయాల్ రావు, అప్పిడి వకుళాదేవి తదితరులు పాల్గొన్నారు.

## డివైడర్ ఎక్కిన ఆర్టీసీ బస్సు.. తప్పిన ప్రమాదం

**తెలుగు వెలుగు/నవంబర్ 5.**



పటాన్చెరు మండలం ముత్తంగి జాతీయ రహదారిపై ఆర్టీసీ బస్సు గురువారం డివైడర్పైకి ప్రమాదవశాత్తు ఎక్కింది. మేడ్చల్ నుంచి ఇస్నాపూర్ ఆర్టీసీ బస్సు ఉండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. వెంటనే అప్రమత్తమైన ప్రయాణికులు కిందికి దిగారు. ఏలాంటి ప్రమాదం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## సంగమేశ్వర కళ్యాణం కమనీయం

**తెలుగు వెలుగు/నవంబర్ 5.**



ఝరాసంగం మండల కేంద్రంలోని శ్రీకేతకి ఆలయం ప్రాంగణంలోని మండపంలో బుధవారం సంగమేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం కమనీయంగా కొనసాగింది. కార్తీక మాసం పౌర్ణమి పురస్కరించుకొని అర్చక బృందం వేదమంత్రోచ్చారణల మధ్య పార్వతి, సంగమేశ్వర స్వామికి వైభవంగా కళ్యాణం తెలిపారు. ఆలయ ఛైర్మన్ చంద్రశేఖర్, కార్యనిర్వాహణ అధికారి శివ రుద్రప్ప నిర్వహణలో మహోత్సవం చేపట్టారు. భక్తజనులు ఈ మహోత్సవం వీక్షించారు.

## బీఆర్ఎస్ గెలుపుతో కాంగ్రెస్ పార్టీకి కనువిప్పు కలగాలి: ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**తెలుగు వెలుగు/నవంబర్ 5.**



మన బతుకులకు భరోసానిచ్చిన కారు గుర్తుకు ఓటు వేయాలి.. బీఆర్ఎస్ గెలుపుతో కాంగ్రెస్ పార్టీకి కనువిప్పు కలగాలని జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక షేక్ పేట్ డివిజన్ ఇంచార్జి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలను పురస్కరించుకొని షేక్ పేట్ డివిజన్ మాగంటి సునీత గోపీనాథ్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ..అనంతరం డివిజన్ నేతలతో సమావేశం అయ్యారు. ...ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద ప్రజల బ్రతుకులకు భరోసానిచ్చిన పార్టీ బీఆర్ఎస్ అయితే, అబద్ధపు హామీలతో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక ప్రజలకు మొండి చెయ్యి చూపిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.

## హుజురాబాద్‌లో ఘనంగా కార్తీక పౌర్ణమి వ్రతాలు

**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 05**



పాటిమీద ఉన్న ఆంజనేయ స్వామి సహిత సరస్వతి మాత ఆలయంలో బుధవారం పవిత్ర కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా భక్తిశ్రద్ధలతో సమూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. అర్చకులు తిరుమల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వ్రత మహోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదం పొందారు. ఆలయ ప్రాంగణం భక్తజనసందోహంతో కిక్కిరిసిపోయింది. భక్తులు దీపాలంకరణలు, పుష్పాలతో ఆలయాన్ని ఆకర్షణీయంగా ముస్తాబు చేశారు. మంత్రోచ్చారణల నడుమ సత్యనారాయణ వ్రతాలు, హారతులు నిర్వహించడంతో ఆ ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది. కార్యక్రమంలో అర్చకులు లలిత్, ప్రదీప్, ఆలయ చైర్మన్ గందె శ్రీనివాస్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సుద్దాల హరి శంకర్ తదితరులు పాల్గొని వ్రత మహోత్సవాన్ని విజయవంతం చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు

## ఎలుకుర్తి హవేలీలో వైభవంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

**తెలుగు వెలుగు: గీసుగొండ**



గీసుగొండ మండలం ఎలుకుర్తి హవేలీలోని పురాతన శ్రీ గంగాభవాని సమేత వైద్యనాథేశ్వరాలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు భక్తి శ్రద్ధల మధ్య వైభవంగా నిర్వహించారు. కార్తీక మాసం చివరి పౌర్ణమి సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తుల రాకతో కిటకిటలాడింది. తెల్లవారుజామున అర్చకులు భాగవతుల ఉమామహేశ్వర శర్మ పంచామృతాలతో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, పుష్పాలతో అలంకరించారు. అనంతరం ప్రత్యేక పూజలు, హారతులు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ, కార్తీక పౌర్ణమి హిందూ సంప్రదాయంలో అత్యంత పుణ్యదాయకమైన రోజు అని, ఈ రోజు ఉపవాస దీక్షలు ఉండి, దీపాలు వెలిగిస్తే పాప పరిహారం కలిగి సకల శుభఫలితాలు లభిస్తాయని తెలిపారు. సాయంత్రం ఆలయంలో దీపోత్సవం నిర్వహించగా, వందలాది దీపాలతో ఆలయం ప్రకాశమానమైంది. గ్రామస్తులు, భక్తులు కుటుంబ సమేతంగా హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు. అలాగే ఆలయ పరిసరాల్లో భక్తులు గంగాభవాని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తజనసందోహంతో ఎలుకుర్తి హవేలీ ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.

## ఇల్లంతకుంటలో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

**తెలుగు వెలుగు ఇల్లంతకుంట, నవంబర్ 5**



కార్తీక పౌర్ణమి సందర్భంగా ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో భక్తి శ్రద్ధలతో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు మాట్లాడుతూ, శివునికి, విష్ణువుకూ ప్రీతికరమైన ఈ పవిత్ర దినాన కార్తీక దీపాలను వెలిగించడం వల్ల తెలిసీ తెలియక చేసిన పాపాలు దూరమవుతాయి. ఈ వెలుగు దివ్వెల పండుగ ప్రతి ఇంటిలో ఆనందకాంతులు నింపాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ రామారావు స్వామివారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి, దేవస్థానానికి విచ్చేసిన భక్తులకు పులిహోర, లడ్డూలను ప్రసాదంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈవో సుధాకర్, ధర్మకర్త రామ్‌రెడ్డి, ఆలయ అర్చకులు వంశీధరాచార్యులు, అధికారులు మోహన్, మల్లారెడ్డి, గుణసాగర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై కార్తీక పౌర్ణమి మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.

## మాజీ మంత్రివర్యులు హరీష్ రావును కలిసిన కొండాపూర్ మాజీ జెడ్పిటిసి పాండురంగం.

**తెలుగు వెలుగు/నవంబర్ 4.**



కొండాపూర్ మండలం మాజీ జేపీటీసీ పాండురంగం ఆధ్వర్యంలో మల్లేపల్లి గ్రామ బీ.ఆర్.ఎస్ నాయకులు మాజీ మంత్రి హరీశ్ రావు ను కలిశారు కార్యక్రమంలో చింత సాయినాథ్, పట్నం మాణిక్యం, పాండురంగం (జేపీటీసీ కొండాపూర్), కొత్తగాడి నరేందర్ ( డైరెక్టర్), జగదీశ్వర్ ( సర్పంచ్ మల్లేపల్లి), రాందాస్ (ఎంపీటీసీ మల్లేపల్లి), లింగారెడ్డి (బీ ర్ ఎస్ నాయకులు) ఫల్గొన్నారు మీ కృష్ణ మూర్తి (బీ ఆర్ ఎస్ యువనాయకులు - సంగారెడ్డి నియోజకవర్గం) (బీ.సీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి)

తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
గురువారం నవంబర్ 06 2025

# నవంబర్ 9న జిఎంపిఎస్ 3వ జిల్లా మహాసభ జయప్రదం చేయండి.

- గొల్లకురుమ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం.
- జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్.


**తెలుగు వెలుగు నర్సంపేట ప్రతినిధి:**
నర్సంపేట పట్టనంలో నవంబర్ 9న పద్మశాలి ఫంక్షన్ హాల్లో జరుగు గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం వరంగల్ జిల్లా మూడో మహాసభ జయప్రదం చేయాలని,తెలంగాణ గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘంటజిఎంపిఎస్ఊ వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ గొల్లకురుమలకు పిలుపునిచ్చారు.చెన్నారావుపేట మండలం జల్లి గ్రామంలో జిఎంపిఎస్ వరంగల్ జిల్లా మూడవ మహాసభల కరపత్రాలను ఆవిష్కరణ చేశారు,అనంతరం నిర్వహించిన సమావేశంలో గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ మాట్లాడుతూ గొల్లకురుమల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని,గొల్లకురు మల సమస్యల పరిష్కరణకై ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలని ఆయన అన్నారు, ఎన్నికల్లో గొల్లకురుమలకు ఇచ్చిన



హామీలను వెంటనే అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,వృత్తి రీత్యా గొల్లకురుమలు మూగజీవాల మేపుటకు వెళ్ళినప్పుడు విష పురుగులవల్ల,వివిధ రూపాల్లో చనిపోతున్నారని,చనిపోయిన గొర్రెల కాపరుల కుటుంబానికి పదిలక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు,ఖాళీగా ఉన్న వెటర్నరీ పోస్టులను భర్తీ చేసి, మూగజీవాలకు ఎల్లవేళలా వైద్యం అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని కోరారు,గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని,ప్రతి గ్రామంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు,తదితర సమస్యల పరిష్కారానికి వరంగల్ జిల్లా మూడవ మహాసభలో చర్చించి భవిష్యత్తు పోరాటాలకు సిద్ధమవుతామని వారు వివరించారు,

# ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**సంగారెడ్డి జిల్లా/తెలుగు వెలుగు/నవంబర్ 5.**
నిరుద్యోగ గ్రామీణ యువతకు టూవీలర్ మెకానిక్ ఉచిత శిక్షణ ఇచ్చేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం డైరెక్టర్ రాజేష్ కుమార్ తెలిపారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన వారై ఉండి వయస్సు 19- 40 మధ్య ఉండాలి. సంగారెడ్డి, మెదక్ జిల్లాలకు చెందిన వారు అర్హులు. ఆసక్తిగల అభ్యర్థులు బైపాస్ రహదారిలోని కార్యాలయంలో సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.


టూ వీలర్ మెకానిక్ లో పురుషులకు ఉచిత శిక్షణ
12.11.2025 నుండి ప్రారంభం
గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న పురుషులకు స్వయం ఉపాధి కల్పనలో భాగంగా టూ వీలర్ మెకానిక్ లో ఉచిత శిక్షణకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు స్టేట్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి కల్పనా శిక్షణ కేంద్రం (SBIRSETI) డైరెక్టర్ M రాజేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు
94901 03390, 94901 29839

# జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఝరాసంఘం మండల కాంగ్రెస్ నాయకులు

**ఝరాసంగం ప్రతినిధి తెలుగు వెలుగు నవంబర్ 5**



జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉజ్వల్ రెడ్డి గారు ఇంచార్జిగా ఉన్న షేక్పేట్ బూత్ నంబర్ 67లో డి సి సి ఉపాధ్యక్షులు ముల్తాడి మాట్లాడుతూ గడిచిన పది సంవత్సరాలలో బి ఆర్ స్ ప్రభుత్వం జూబ్లిహిల్స్ నియోజకవర్గానికి చేసింది ఏమీలేదు ఈ రోజు ఉప ఎన్నికలు రావడంతో ప్రజలపైన కపట ప్రేమ చూపిస్తున్నారు అని వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఝూరసంగం కాంగ్రెస్ యువ నాయకులు అభిలాష్ రెడ్డి, సంగమేశ్వర్ యాదవ్,మరియు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి గడప గడప ప్రచారం లో పాల్గొనడం జరిగింది.

# కళ్యాణ లక్ష్మి .షాది ముబారక్ .సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

- నిరుపేదలకు ఈ పథకాలు ఎంతగానో ఉపయోగపడతాయి
- కాంగ్రెస్ పార్టీ పుల్కల్ మండల అధ్యక్షులు మల్లన్న గారి దుర్గారెడ్డి

**సంగారెడ్డి నవంబర్ 04 తెలుగు వెలుగు**



:- ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని పుల్కల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లన్న గారి దుర్గారెడ్డి అన్నారు మంగళవారం నాడు పుల్కల్ మండల కార్యాలయం లో షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి సీఎం సహాయ నిధి చెక్కులను ఆయా గ్రామాల లబ్ధిదారులకు వారి చేతుల మీదుగా అట్టి చెక్కులనుఅందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట ఇస్తే మడమతిప్పని తమ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని త్వరితగతిన అమలు చేసి తీరుతుంది అన్నారు. మండలంలోని 44మంది కి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ద్వారా రూ,44 లక్షల రూ.5 వేల రూ 104 రూపాయల చెక్కులను అందజేశారు. అలాగే సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ 16 లక్షల 56వేల 500 లా రూపాయల చెక్కులను అందజేయడం జరిగిందన్నారు.అంతే కాకుండా మండలంలో మొదటి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు 80 శాతం వరకు పూర్తి అయ్యాయని వాటికి సంబంధించిన బిల్లులు కూడా అందజేయడం జరిగిందన్నారు

# రాష్ట్ర మిల్లర్స్ అసోసియేషన్ పత్తి మిల్లులను నిలిపివేశారు

**తెలుగు వెలుగు/నవంబర్ 5.**



జిల్లా స్టాఫ్ రిపోర్టర్. మునిపల్లి మండలంలోని ఉన్న సీసీఐ పత్తి కొనుగోలు పై అవలంబిస్తున్న ధోరణిని నిర్వహిస్తూ రాష్ట్ర మిల్లర్స్ పత్తి మిల్లులను నిరవదిక బందుకు పిలుపునిచ్చారు మునిపల్లి రాయికోడ్ మండల రైతులు గమనించగలరు లేక సిసిఐ మరియు మిల్లర్స్ నుండి సమాచారం ఉన్న తెలియజేస్తామని ఏఎంసి రైకోడ్ చైర్మన్ సుధాకర్ రెడ్డి తెలియజేశారు

# మండల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి

**తెలుగు వెలుగు : ఇల్లంతకుంట ప్రతినిధి**



ఈ రోజు ఇల్లంతకుంట మండల కేంద్రంలో ని బస్టాండ్ ఆవరణలో దళిత బహుజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా సామాజిక ఉద్యమ కారుడు, %వీ¬ూ% రాజన్న సిరిసిల్ల జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప మండలం అభివృద్ధి చెందడం లేదన్నారు,కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా మానకొండూర్ ఎమ్మెల్యే డా"కవ్వంపల్లి సత్యనారాయణ గారు నేటికీ మండల ప్రజా సమస్యలు పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని అన్నారు,రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో అతి పెద్ద మండలం ఇల్లంతకుంట,కానీ అభివృద్ధి లో శూన్యం,స్వార్థ రాజకీయ నాయకులకు ప్రజల ఓట్ల మీద ఉన్న శ్రద్ధ సమస్యలపై లేకపోవడం సిగ్గు చేటు,ఇల్లంతకుంట నుండి రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి వెళ్లే రహదారులు గుంతలమయం కావడం తో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని బస్ లో ప్రయాణం చేయడానికి ప్రజలు భయందోళనకు గురవుతున్నారు,ఇల్లంతకుంట మండల ప్రజా సమస్యల పరిష్కారానికి కై ఈ నెల 9న మండల కేంద్రంలో రాజకీయ పార్టీలకు అతీతంగా రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుంది,మండల ప్రజా సమస్యలపై సామాజిక స్పృహ కలిగిన మేధావులు,మాజీ ప్రజా ప్రతినిధులు,ప్రజా సంఘాల నాయకులు,యువజన,విద్యార్థి సంఘాల నాయకులు,రౌండ్ టేబుల్ సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు..

# సీసీ రోడ్లనీ సద్వినియోగం చేసుకోవాలి..భూక్య గోపాల్ నాయక్.

**తెలుగు వెలుగు నర్సంపేట ప్రతినిధి:**
చెనరావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో సీసీ రోడ్లనీ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ అన్నారు. ఈరోజు ఉప్పర పెల్లి గ్రామంలో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సహకారంతో 20 లక్షల రూపాయలతో ఎస్సి సబ్ ప్లాన్ క్రింద మంజూరు అయిన సీసీ రోడ్ల



నిర్మాణాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుండి గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తోందని ఆయన అన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల సంక్షేమమే ద్యేయంగా ముందుకు వెల్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అద్యక్షుడు వట్టే తిరుపతి రెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్ బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నెబోయిన రమేష్ యాదవ్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు చెన్నారావుపేట గ్రామ కాంగ్రెస్ అద్యక్షుడు కంది నారాయణ రెడ్డి యువ నాయకులు వట్టే శ్రీనివాస్ రెడ్డి కాసాని బాబు రహిమోద్దీన్ ప్రభాకర్ సారయ్య మోహన్ రెడ్డి సారయ్య కొమ్మాలు కట్టయ్య ఎల్లయ్య స్వామి గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో మంత్రి వివేక్ తో పాటు, జువ్వాడి. నర్సింగరావు

**తెలుగు వెలుగు, జగిత్యాల్ జిల్లా నవంబర్ 5**



హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉపఎన్నికల నేపథ్యంలో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తో కలిసి ప్రచారంలో పాల్గొన్న జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రభుత్వం పేదల అభివృద్ధి రాష్ట్ర అభివృద్ధి సంక్షేమానికై నిరంతరం కృషి చేస్తుందని అందులో భాగంగా ఈ ప్రాంత అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై ఓటు వేసి నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సిక్కు గురువులు సమాజ హితం ధర్మ రక్షణ,స్థాపన కోసం పనిచేశారు

- గురు గోవింద్ సింగ్ భారతీయ సంస్కృతి కోసం చేసిన సేవలు మరువలేనివి
- ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత కార్యకారిణి సభ్యులు బూర్ల దక్షిణామూర్తి.

**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 05**
సిక్కుల మొదటి గురువు గురునానక్ దేవ్ నుంచి పదవ గురువు గురు గోవింద్ సింగ్ వరకు ప్రతి ఒక్కరూ సమాజ హితం, ధర్మ స్థాపన రక్షణ కోసం పనిచేశారని రాష్ట్రీయ స్వయంసేవక్



సంఘ్ తెలంగాణ ప్రాంత కార్యకారిణి సభ్యులు బూర్ల దక్షిణామూర్తి తెలిపారు. గురు గోవింద్ సింగ్ జయంతిని పురస్కరించుకొని బుధవారం రోజున ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ్ బాధ్యులు పట్టణంలోని గురుద్వారాను సందర్శించి , ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బూర్ల దక్షిణామూర్తి మాట్లాడుతూ సిక్కు గురువుల బోధనలన్నీ దేశ హితం కోసం కొనసాగాయన్నారు. సిక్కుల తొమ్మిదవ గురువు గురు తేగ్ బహదూర్ మత స్వేచ్ఛ కోసం అమరులయ్యారని తెలిపారు. ముఖ్యంగా పదవ గురువు గురు గోవింద్ సింగ్ బోధనలు ధైర్యం , సమానత్వం , నిస్వార్థ సేవల కోసం కొనసాగాయని ఆయన కొనియాడారు. గురు ప్రతి గోవింద్ సింగ్ భారతీయ సంస్కృతి , వారసత్వానికి, ధర్మ రక్షణ కోసం చేసిన సేవలు మరువలేనివన్నారు

# మృతురాలి కుటుంబానికి బియ్యం అందచేసిన కాంగ్రెస్ నాయకులు

**తెలుగు వెలుగు నర్సంపేట ప్రతినిధి:**
చెన్నారావుపేట మండల పరిధిలోని పాత ముగ్ధంపురం గ్రామానికి చెందిన మాదాసి గౌరమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం మృతురాలి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు



లర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యం అందజేశారు.నిరంతరం అండగా ఉంటామని ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలొ మండల కాంగ్రెస్ కార్యదర్శి పోలేపెల్లి బిక్షపతి,గ్రామ పార్టీ అధ్యక్షులు ననుమాస వీరాస్వామి,వర్కింగ్ ప్రెసిడెంట్ అలవాల శ్రీనివాస్,యూత్ అధ్యక్షులు గాండ్ల రాజేందర్, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రమేష్,శంకేషి రంజిత్, మాదాసి పాల్సన్, మాదాసి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# 14 టిప్పర్లు స్వాధీనం

**తెలుగు వెలుగు / నవంబర్ 4**
పటాన్ చెరు మండలం ముత్తంగి వద్ద మంగళవారం ఎంబీఏ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో తనిఖీలు జరిగాయి. నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న 14 టిప్పర్లను స్వాధీనం చేసుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా టిప్పర్లు తిరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని, నిబంధన ప్రకారమే నడపాలని ఆయన సూచించారు.



# మొక్కలు నాటి పర్యావరణం కాపాడదాం వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య



**తెలుగు వెలుగు నర్సంపేట ప్రతినిధి:**
నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామంలోని క్రాంతి హైస్కూల్ లో 9వ తరగతి విద్యార్థినీ శృతి పుట్టినరోజు సందర్భంగా వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య హై స్కూల్ ఆవరణంలో విద్యార్థిని శృతి తో భౌగుణపూల మొక్కను నాటించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ మనుగడకు చెట్లే మూలాధారం కాలుష్యం నివారించాలంటే పర్యావరణం పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి చెట్లను పెంచాలన్నారు.విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి విజయవంతులు కావాలని భగవంతుని వేడుకుని వన ప్రేమికుడు సమ్మయ్య శృతికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు టీచర్లు తదితరులు పాల్గొన్నారు. క్రాంతి హై స్కూల్ ప్రిన్సిపల్ శ్రీరాముల నాగేశ్వర్ మాట్లాడుతూ వన ప్రేమికుడు సమ్మయ్యను అభినందించారు. స్వచ్ఛందంగా ప్రకృతి పరిరక్షణకు కృషి చేస్తున్నందుకు గాను పాఠశాల గుడి,తదితర ప్రదేశాలలో మొక్కలు నాటడం పై సంతృప్తిని వ్యక్తపరిచారు. వన ప్రేమికుడు నలగొండ సమ్మయ్యను అభినందించడం జరిగింది.

# చెన్నారావుపేటలో ఘనంగా కార్తీక పౌర్ణమి దీపోత్సవం

## కిక్కిరిసిన శివాలయం పోటెత్తిన భక్త జనం

**తెలుగు వెలుగు నర్సంపేట ఆర్ సి ఇన్చార్జి**



చెన్నారావుపేట మండల కేంద్రంలోని స్థానిక శివాలయంలో బుధవారం కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా, (పాత్రికేయులు) కూస సుదర్శన్ సరిత దంపతులు, దీపాల కాంతుల శివనామస్మరణతో దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ ఏడాది కార్తిక పౌర్ణమి నవంబర్ 5వ తేదీ చాలా విచిష్టమైన రోజు కాబట్టి ప్రజలు భక్తిశ్రద్ధలతో ఆచారాలు పాటించి,365 వోత్తులతో దీపారాధన చేస్తే మంచిదని అన్నారు. ఆ బోళశంకరుడైన ఆ పరమ శివపార్వతుల ఆశీస్సులు ప్రజలందరికీ సకల సౌభాగ్యాలు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి శిశు మందిర్ స్కూల్లో కార్తీకమాసం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు

**తెలుగు వెలుగు సిద్దిపేట జిల్లా**



హుస్నాబాద్ శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో కార్తీక పౌర్ణమి సందర్భంగా సరస్వతీ మాత పూజతో మొదలై గీత యజ్ఞం తో పూర్తి అయినది ఈ యజ్ఞం లో ప్రధానాచార్యులు పాలరాం శ్రీలత దంపతులు , పోషకులు మెట్టపల్లి కరుణాకర్ దంపతులు చే జరుపడం జరిగినది ఈ కార్యక్రమానికి సిద్దిపేట్ ఉపాధ్యక్షులు కొత్తపల్లి అశోక్ పాఠశాల అధ్యక్షులు గౌరిశెట్టి ప్రకాష్ వారి సతీమణి కార్యదర్శి బబ్బుల రవీందర్ వారి సతీమణి ప్రబంధకారిణీ సభ్యులు మాడిశెట్టి హేమలత ఆచార్యులు మాతాజీలు, పోషకులు హితైషులు మాతలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేసారని తెలుపుటకు సంతోషితున్నాము

# మొక్కజొన్న పంట ఎకరాకు 25 క్వింటాళ్లు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది : రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

**తెలుగు వెలుగు జగిత్యాల జిల్లా కోరుట్ల నవంబర్ 05**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల పక్షపాతి అని రైతులు తమ పంటని తేమ లేకుండా ఆరబెట్టి ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి కొనుగోలు సెంటర్లో విక్రయించినట్లయితే ప్రభుత్వం చివరి గింజ వరకు కొంటుందని అదేవిధంగా మొక్కజొన్న పంట ఎకరాకి 25 క్వింటల్లా చొప్పున ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు సోదరులు జువ్వాడి కృష్ణారావు పేర్కొన్నారు బుధవారం మల్లాపూర్ మండలంలోని వివిధ గ్రామాలలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ అంతడుపుల పుష్పలతతో కలిసి ఐకెపి ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు అనంతరం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ గతంలో పాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతిగా ధాన్యం కొనుగోలు జరిపినప్పుడు తూకాలు లో కోతలు లేకుండా చూడడమే కాకుండా రైతుల ఖాతల్లోకి డబ్బులు సకాలంలో చేరవేస్తుందని అదేవిధంగా మొక్కజొన్న కొనుగోలు విషయంలో గత ప్రభుత్వం ఎకరాకి 18 క్వింటాళ్లు కొనుగోలు చేస్తే మన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతిగా 25 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేస్తుందని తెలియజేశారు

# జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు బొల్లి స్వామి



**తెలుగు వెలుగు నవంబర్ 05**

జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా యూసఫ్ గూడ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా ప్రచారం నిర్వహించిన ధర్మారం మండల వాస్తవ్యులు పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బొల్లి స్వామి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఈ. రాజు పాపయ్య ఉమ్మడి వెలగటూర్ మండలం ఎమ్మార్పీఎస్ నాయకులు చెన్న కుమారస్వామి గొల్లపల్లి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ముల్కల శ్రీనివాస్ ధర్మపురి లక్ష్మి నరసింహా స్వామి దేవస్థాన ధర్మకర్త బాల పోచయ్య మాజీ ధర్మకర్త పురుషోత్తం కడారి ధర్మరాజు ఇస్రాజ్ పల్లి సర్పంచ్ చిర్ర గంగయ్య ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా బొల్లి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమంలో ముందు ఉందని అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన నవీన్ యాదవ్ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు

# తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులకు ఎకరానా 40 వేల రూపాయలు అందించాలని డిమాండ్ చేశారు

- ఈ రోజున హుస్నాబాద్ మండలం కూచనపల్లి గ్రామం లో తుపాన్ ప్రభావం తో నష్టపోయిన వరి పంట ను పరిశీలించడం జరిగింది.
- పంట నష్ట సర్వేను వేగవంతం చేయాలి మరియు నష్టపరిహారం ఎ కరానికి 40 వేలు చెల్లించాలని కోరుతూ రైతుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది..
- పంట నష్టం సర్వేను వేగవంతం చేయాలి..
- పంట నష్ట సర్వేను రోజులు గడిపితే వరి పంట నీటి లో మరింత చెడిపోతుంది
- పంట నష్ట పరిహారం రైతులకు అందించి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలపెట్టుకోవాలి..
- తుపాన్ ప్రభావం తో నష్టపోయిన పంటకు ఎకరానికి 40 వేలు చెల్లించాలి
- బి ఆర్ యస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి

**తెలుగు వెలుగు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నవంబర్ 5**

మొథ తుపాన్ ప్రభావం తో గత వారం రోజుల క్రితం భారీ వర్షం కురిసి హుస్నాబాద్ ప్రాంతం లో చేతికి వచ్చిన పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయి మరో పక్క వరి పంట కోత కోసిన అమ్ముకుందాం అని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల దగ్గర వెళ్ళితే కొనుగోలు కేంద్రా ల్లో అరపోసుకున్న దాన్య అంత అకాల వర్షం తో తడిసి ముద్దలు అయినాది దీనితో రైతులు పెట్టిన బడులుతో ఆర్థికంగా నష్టపోయినా రు రైతులను ఆదుకుంటాం అని ప్రభుత్వం ప్రకటించినాది నష్టపోయిన పంట ను సర్వే నిర్వహించి పరిహారం చెల్లిస్తాము చెప్పినారు దీనితో పంట నష్ట పోయిన రైతులు అంత ఎంతో ఆశతో ఏదిరి చూస్తున్నారు కానీ ఇప్పటి వరకు పంట నష్ట సర్వే ను పూర్తి చేయ లేదు ఇప్పటి కే వరి మరియు పత్తి అంత నీళ్ల లో మునిగి పోయినాది పంట నష్ట సర్వే వేగవంతం లేకపోవడం తో నష్ట పోయిన పంటను అధికారులు చూపించాలిని రైతులు వరి పంటను







కోతకోయలేక పోతున్నారు దీనితో వరి అంత నీళ్ల లోనే ఉండి మురిగి పోయే పరిస్థితి కీ వచ్చింది అందు కోసమే ప్రభుత్వం వెంటనే పంట సర్వే వేగవంతం నిర్వహించి ఎకరానికి 40 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని బి ఆర్ యస్ పార్టీ ప్రభుత్వన్ని కోరుతుంది

# సామాజిక సేవలో ప్రతిభ చాటిన అంబాల ప్రభాకర్ కు గౌరవ డాక్టరేట్

## - నిత్య జనగణమన రూపకర్త పింగళి ప్రశాంత్ రెడ్డి అభినందనలు

**తెలుగు వెలుగు జమ్మికుంట నవంబర్ 05**



జమ్మికుంట మండలం అంబాల ప్రభాకర్ (ప్రభు) కు తమిళనాడు రాష్ట్రం హెూసూర్ నగరంలోని ఏసియా ఇంటర్నేషనల్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు సామాజిక సేవా రంగంలో గౌరవ డాక్టరేట్ అందజేయడం అభినందనీయం అని నిత్య జనగణమన రూపకర్త,
ఖాజిపేట అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ పింగళి ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ప్రభు కు శాలువాతో ఘన సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభు తన సొంత లాభం కంటే సమాజానికి ఉపయోగపడే పనులను ఎంచుకొని నిస్వార్థంగా సేవలందిస్తున్నారు. అవసరంలో ఉన్నవారికి ఎల్లప్పుడూ తోడుగా ఉంటారు.

# చంద్రాపూర్ గ్రామ రహదారి దయనీయ స్థితి హెవీ వాహనాల రాకపోకతో ప్రజలకు ఇబ్బందులు

**తెలుగు వెలుగు/ నవంబర్ 04.**




సదాశివపేట మండలం: పెన్నార్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ పరిసర ప్రాంతం, చంద్రాపూర్ గ్రామం వైపు వెళ్లే రహదారి ప్రస్తుతం దారుణ స్థితిలో ఉంది. ఈ రహదారిని ప్రతిరోజూ వందల సంఖ్యలో హెవీ వాహనాలు, లారీలు, ట్రక్కులు ఉపయోగిస్తున్నారు. పెన్నార్ కంపెనీ నుండి స్టీల్ మరియు మెటల్ స్ట్రక్చర్స్ తరలించే ట్రక్కులు తరచుగా ఈ మార్గంలో సంచరిస్తున్నాయి. రహదారి ఇప్పటికే దెబ్బతిన్న కారణంగా ఈ భారీ వాహనాల రాకపోకతో గుంతలు మరింత లోతుగా మారాయి. వర్షకాలంలో బురద, నీటి నిల్వల వల్ల ప్రజలు మరియు కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోజూ పెద్ద లారీలు వెళ్లడం వల్ల రోడ్ పూర్తిగా పాడైపోయింది. బైక్ మీద వెళ్లడం కూడా చాలా ప్రమాదకరం.

ప్రజలు సంబంధిత శాఖలను అభ్యర్థిస్తూ, చంద్రాపూర్ రోడ్ను పునరుద్ధరించి సీసీ రోడ్ లేదా బ్లాక్టాప్ రోడ్గా అభివృద్ధి చేయాలని, అలాగే హెవీ వాహనాల క్రమపద్ధతిలో రాకపోకకు ప్రత్యేక మార్గం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# కార్తీక పౌర్ణమికి ప్రగతి నగర్ శివాలయంలో భక్తుల రద్దీ:

**తెలుగు వెలుగు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 5**



కొత్తగూడెం సంస్కృతికం:: కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రగతినగర్ శివాలయంలో బుధవారం కొత్తగూడెం స్పెషల్ జ్యూడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెందు రాజమల్లు, కొత్తగూడెం 3 టౌన్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్, ఏ.ఎస్.ఐ. బి.వి.ఆర్.రఘు ,పిసి భూక్యా జయాత్ర%శీ%, మద్దినేని వెంకటేశ్వర్లు,చౌరంగి శ్రీనివాస్, జడల కోటేశ్వరరావు లకు ఆలయ పూజారి కొండవీటి దత్తాత్రేయ శర్మ ఆశీర్వచనములు అందజేశారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కు లు తీర్చుకున్నారు

# జూబ్లీహిల్స్ బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గెలుపు తథ్యం

## - రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర

**తెలుగు వెలుగు/హైదరాబాద్**



రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర
మాట్లాడుతూ రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం దివాలా తీసిందని, చేసిన పనులు చెప్పుకోలేని దౌర్భాగ్య పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నదని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాలతో కాంగ్రెస్ పతనం ఖాయమని జూబ్లీహిల్స్ లో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాగంటి గోపీనాథ్ చేసిన అభివృద్ధి పనులే భారీ మెజార్టీతో ఘనవిజయం సాధిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో ప్రజల నుండి అపూర్వ స్పందన లభిస్తోందని, ప్రజలంతా ఇప్పుడు అసలైన మార్పు కోసం ఎదురు చూస్తున్నారని, బిఆర్ఎస్ పార్టీ విజయ దంకా జూబ్లీహిల్స్ నుంచే మొదలవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకులు సిలివేరి సత్యనారాయణ, లకావత్ దేవి లాలు నాయక్, యూసుఫ్ గూడె ఇంచార్జ్ యూసుఫ్, ఇల్లందు నియోజకవర్గ సోషల్ మీడియా మరియు యువజన నాయకులుబి గిన్నారపు రాజేష్, కొంటూ రవికాంత్, గుడిబండ్ల శ్యామ్, వార రమేష్, భుఖ్య సురేష్, ఇంతియాజ్, షేక్ చాంద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**తెలుగు వెలుగు హైదరాబాద్ నవంబర్ 5**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పెద్దపల్లి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధు , పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, షేక్ పేట్ డివిజన్ లోని టోలిచౌక్ , సూర్య నగర్ లో ప్రాంతంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత తో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా బిఆర్ఎస్ అభ్యర్థినికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలవాలని ప్రజలను అభ్యర్థించారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనికత తో తెలంగాణ అభివృద్ధి సాధించిందని గుర్తుచేస్తూ, ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ఇస్తున్నారని చెప్పారు.

ఆయన మాగంటి గోపీనాథ్ చేసిన అభివృద్ధిని ప్రజలు గుర్తుంచారని మరియు ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల ఆగ్రహం ఉన్నారని అందుకే బీఆర్ఎస్ ను ఉపఎన్నికలో గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

అధికారం కాంగ్రెస్ ప్రభుత్వం నుండి డివిజన్ కు ముగ్గురు మంత్రులు ఇంచార్జీ, ప్రజల దగ్గరకు వెళ్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై ప్రజలు అడుగుతున్న ప్రశ్నలకు వారి దగ్గర సమాధానం లేదు ఏ ఒక్క విషయంలో కూడా సమాధానం చెప్పే పరిస్థితి లేదని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు

కాంగ్రెస్ మంత్రులు ప్రచారాని కి కూడా వెల్లడం లేదు, వారికీ ఇంక ఒకే ఒక ఆప్షన్ ఉంది, ఓటర్లను ఏదో రకంగా



ఆర్థికంగా మభ్యపెట్టి ఓట్లు వేయించుకునే పరిస్థితిలో ఉన్నారని ఆరోపించారు.

కాంగ్రెస్ నాయకులకు ఓడిపోతామని తెలిసిపోయింది, వాళ్ళ సీనియర్ నాయకులు తులం బంగారం మీద హనుమంత రావు మాట్లాడుతూ బంగారం ధరలు పెరిగాయి తులం బంగారం ఇవ్వమని అన్నారు, అదేవిధంగా బాధ్యత గల మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా ఇదే విధంగా మాట్లాడారని గుర్తు చేశారు

కాబట్టి వాళ్ళు ఇచ్చిన వాగ్దానాలు ఏ ఒక్కటి నిలబెట్టుకునే పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం లేదన్నారు

‹ Editor Gunnala Anil Reddy Adress: Sharelingampally Madalam, Ranga Reddy (Dist) Telengana Cell: 9705043131, 9642844456